


# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 303 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శుక్రవారం 8 ఆగస్టు 2025 | పేజీలు : 12 | వెల : 2/-

# చేనేతల సంక్షేమానికి యాక్షన్ ప్లాన్




## నేతన్న భరోసా ఏడాదికి 25 వేలు
## చేనేత కార్మికులకు 546 కోట్లతో పింఛన్లు

- నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- పవర్ మగ్గాలకు 500 యూనిట్లు ఉచితం
- 5శాతం జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ చేస్తాం
- ఓఎన్‌డీసీ ద్వారా ఉత్పత్తుల మార్కెటింగ్
- 93 వేల కుటుంబాలకు ప్రయోజనం
- అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం
- అధికారికంగా ప్రగడ కోటయ్య జయంతి
- ఆదరణ-3 కింద ఆధునిక మగ్గాలు
- చేనేత దినోత్సవ సభలో సీఎం హామీలు

**విశ్వం వాయిస్ న్యూస్**

మొదటి నుంచీ చేనేత సంక్షేమానికి పాటుపడిన పార్టీ తెలుగుదేశం మాత్రమే. నా 40 ఏళ్ల రాజకీయ జీవితంలో చేనేతల సంక్షేమం కోసమే ఎక్కువగా పోరాడాను. ఎన్ని ఇబ్బందులు వచ్చినా చేనేత కార్మికులకు ఏ లోటూ రానివ్వను. గత ప్రభుత్వం చేనేత రంగాన్ని నిర్వీర్యం చేసింది. ఆప్కో ద్వారా కొనుగోళ్లను నిలిపివేశారు. నూలుపై సబ్సిడీ ఎత్తివేశారు. ఐదేళ్ల పాటు ఈ రంగం తీవ్ర సంక్షోభానికి గురైంది. వీవర్ శాల పేరుతో ఓ వినూత్నమైన కార్యక్రమానికి లోకేశ్ శ్రీకారం చుట్టడం అభినందనీయం. ఈ మోడల్ విజయవంతమైతే రాష్ట్రంలోని అన్నీ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తాం. 'చేనేత కార్మికులకు చేయూత అందించడానికి 'నేతన్న భరోసా' కింద ప్రతి ఏటా రూ.25వేలు ఇచ్చే బాధ్యత నాది' అని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మంగళగిరి ఆటోనగర్‌లోని వీవర్ శాల వద్ద గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. "ఇంట్లో మగ్గం - మిగతా2లో





## ప్రధాని మోదీ, జేపీ నడ్డాలదే బాధ్యత

- ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఎన్నుకునే అధికారం వాళ్లిద్దరిదే
- ఉపరాష్ట్రపతి ఎన్నికకు రంగం సిద్ధమైంది
- నోటిఫికేషన్‌ను జారీ.. సెప్టెంబర్ 9న ఈ ఎన్నిక
- నామినేషన్లు దాఖలు చేయడానికి ఆగస్టు 21 చివరి తేదీ



## భారత్‌కు అమూల్యమైన రత్నం ఎంఎస్ స్వామినాథన్

- ఎంఎస్ స్వామినాథన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ
- 'కొంతమంది వ్యక్తుల సహకారాలు ఒక యుగానికి లేదా ప్రాంతానికి మాత్రమే పరిమితం కావు
- ప్రొఫెసర్ ఎంఎస్ స్వామినాథన్ కూడా అలాంటి గొప్ప శాస్త్రవేత్త.

6

## ఓట్ల చోరీపై పోరాడేందుకు పిలుపు

రాహుల్ గాంధీ నివాసంలో ఇండియా కూటమి నేతల సమావేశం

## నేతన్నలను చంద్రబాబు సర్కార్ ఏ రకంగా ఆదుకున్నట్లు?

- "నేతన్నల జీవితాలు బాగుపడాలన్న ఉద్దేశంతో మా ప్రభుత్వ హయాంలో వారికి ప్రతి అడుగులోనూ అండగా నిలిచాం
- మేనిఫెస్టోలో చెప్పినట్టుగా 'వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం' ద్వారా ప్రతి ఏటా రూ.24,000 నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో క్రమం తప్పకుండా జమ చేశాం.
- "నేతన్నలకు ఉచిత విద్యుత్, పవర్ లూమ్స్ కు రాయితీపై విద్యుత్ అందించాం
- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్



**విశ్వం వాయిస్ న్యూస్**

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా సంత్ కబీర్ అవార్డు అందుకుంటున్న లక్క శ్రీనివాసులు (తిరుపతి), నేషనల్ హ్యాండ్‌లూమ్ అవార్డులు అందుకుంటున్న కర్నాటి మురళి (చీరాల), జుజరె నాగరాజు (పొందూరు)లకు ఆయన అభినందనలు తెలిపారు. "నేతన్నల జీవితాలు బాగుపడాలన్న ఉద్దేశంతో మా ప్రభుత్వ హయాంలో వారికి ప్రతి అడుగులోనూ - మిగతా2లో






# ఏసీబీ చరిత్రలోనే అవినీతి రికార్డు

-మొదటిపేజీ తరువాయి

దక్కించుకున్నారు. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో ఏకలవ్య పాఠశాల భవనాలను నిర్మించారు. ఒక్కో భవనం అంచనా వ్యయం రూ.12 కోట్లు కాగా, నిర్మాణం పూర్తయ్యేసరికి రూ.15 కోట్లకు చేరింది. ఈ భవనాలకు సంబంధించి కృష్ణంరాజుకు రూ.35.50 కోట్ల బిల్లులు రావాల్సి ఉన్నాయి. ఈ బిల్లుల చెల్లింపునకు ప్రభుత్వం నిధులు విడుదల చేసినా శ్రీనివాస్ ఏదో ఒకవిధంగా కొర్రీలు పెడుతున్నారు. చివరకు కొద్దిరోజుల క్రితం ఆయన తన మనసులోని మాటను బయటపెట్టారు. రూ.35.50 కోట్ల బిల్లులు చేయాలంటే రూ.5 కోట్లు లంచం ఇవ్వాలని పట్టుబట్టారు. ముందుగా రూ.25లక్షలు ఇవ్వాలని షరతు విధించారు. ఇప్పటికే ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కృష్ణంరాజు విశాఖపట్నం ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీంతో అటు విశాఖపట్నం, ఇటు విజయవాడ ఏసీబీ అధికారులు సంయుక్తంగా దాడి చేయాలని నిర్ణయించారు. ఏసీబీ డీజీ అతుల్ సింగ్ వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నేరుగా ఆఫీసులోకి తీసుకొచ్చి లంచం ఇవ్వమని శ్రీనివాస్ ఫోన్‌లో బాధిత కాంట్రాక్టరుకు చెప్పారు. కృష్ణంరాజు తన స్నేహితుల వద్ద నుంచి రూ.25 లక్షలు తీసుకుని బ్యాగ్‌లో పెట్టి శ్రీనివాసకు అందజేశారు. ఆయన ఈఎన్‌సీ చాంబర్‌లోకి వెళ్లిన కొద్ది నిమిషాలకు విజయవాడ ఏసీబీ డీఎస్పీ సుబ్బారావు, శ్రీకాకుళం డీఎస్పీ రమణమూర్తి, ఇన్‌స్పెక్టర్లు భాస్కరరావు, నాగరాజు శ్రీనివాస్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. శ్రీనివాసను ఏసీబీ కోర్టులో ప్రవేశ పెట్టి జైలుకు తరలించారు. మరో మూడు వారాల్లో పదవీ విరమణ చేయాల్సి ఉంది.

**ఆత్మహత్యే శరణ్యమన్నా..**

కృష్ణంరాజును ఈఎన్‌సీ శ్రీనివాస్ వైసీపీ హయాం నుంచి లంచాల కోసం వేధిస్తున్నారు. డీవియేషన్ (అదనపు పని)కి అనుమతులు ఇవ్వడం కోసమే భారీగా డబ్బు డిమాండ్ చేశారు. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని పనులు చేపట్టిన కృష్ణంరాజు.. అప్పులు



చెల్లించకపోవడంతో బ్యాంకులు ఆస్తుల వేలానికి నోటీసులిచ్చాయి. తన పరిస్థితిని కృష్ణంరాజు ఈఎన్‌సీకి వివరించారు. బిల్లులు మంజూరు చేయకపోతే తనకు ఆత్మహత్యే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి శ్రీనివాస్ స్పందిస్తూ.. 'చస్తే చావు' అని సమాధానం ఇచ్చారు. ఈఎన్‌సీ శ్రీనివాస్ ఏసీబీ అధికారులకు పట్టుబడటం ఇది మూడోసారి. 2001లో విశాఖపట్నం ఎస్ఈ కార్యాలయంలో ఏఈగా మొదటిసారి, శ్రీకాకుళం జిల్లా సీతంపేటలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తూ 2014లో రెండో దఫా ఏసీబీకి పట్టుబడ్డారు. సబ్బవరపు శ్రీనివాస్ చీఫ్ ఇంజనీర్ పోస్టుకు అనర్హుడని గత ప్రభుత్వంలో విజిలెన్స్ కమిషన్ నివేదిక ఇచ్చింది. అయితే అప్పట్లో ఉత్తరాంధ్రకు చెందిన మంత్రుల ద్వారా వ్యవహారాలను చక్కబెట్టి ఆయన ఆ కుర్చీలో కూర్చున్నారు. ఈ నెలాఖరుకు ఉద్యోగ విరమణ చేస్తుండటంతో ఇంకా ఈ సీటులో కొనసాగడానికి ప్రయత్నాలు చేశారు.

**మరో కోటి డిమాండ్**

కేంద్ర ప్రభుత్వం లంబసింగిలో రూ.35 కోట్లతో గిరిజన మ్యూజియం నిర్మించాలని నిర్ణయించింది. టెండర్ ప్రక్రియలో కృష్ణంరాజుకు కాంట్రాక్టు దక్కింది. మ్యూజియం సెంట్రింగ్ స్థాయికి వచ్చేసరికి ఇసుక కొరత కారణంగా పనులు నిలిచిపోయాయి. దీన్ని అవకాశంగా మార్చుకున్న ఈఎన్‌సీ శ్రీనివాస్ కృష్ణంరాజును తప్పించి, మరో కాంట్రాక్టరుకు పనులు అప్పగించారు. దీనిపై కృష్ణంరాజు హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆయనకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును అమలు చేయడానికి కృష్ణంరాజు నుంచి శ్రీనివాస్ రూ.కోటి లంచం డిమాండ్ చేశారు. ఈ పరిణామాలను కాంట్రాక్టరు మంత్రి లోకేశ్‌కు మెయిల్ ద్వారా తెలియజేశారు. ఆ మర్నాడే లోకేశ్ కార్యాలయం నుంచి కృష్ణంరాజుకు ఫోన్ వెళ్లింది. మొత్తం ఆధారాలను పరిశీలించిన తర్వాత న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు

# చేనేతల సంక్షేమానికి యాక్షన్ ప్లాన్

-మొదటిపేజీ తరువాయి

ఉన్న ప్రతి చేనేత కుటుంబానికీ నెలకు 200 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇస్తాం. తద్వారా ప్రతి కుటుంబానికీ ఏడాదికి రూ.15వేల భారం తగ్గుతుంది. అది కూడా తక్షణం అమలు చేయడం ప్రారంభిస్తున్నాం. పవర్‌లూమ్ మగ్గాలు ఉన్నవారికి నెలకు 500 యూనిట్లు ఉచితంగా ఇస్తాం. అందుకోసం ఏటా రూ.190 కోట్ల ఖర్చవుతుంది. త్రిఫ్ట్ ఫండ్‌ను పునరుద్ధరించి 5,386 మందికి రూ.5కోట్లు విడుదల చేస్తున్నాం. 5శాతం జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ చేస్తామన్న హామీకి కట్టుబడి ఉన్నాం. ఇందుకయ్యే రూ.15కోట్లను ప్రభుత్వమే భరిస్తుంది" అంటూ సీఎం వరాల జల్లు కురిపించారు. 92,724మంది చేనేత కార్మికులకు రూ.546 కోట్లతో పింఛన్లను అందిస్తున్నామని తెలిపారు. చేనేతల సంక్షేమం కోసం త్వరలోనే యాక్షన్ ప్లాన్‌ను రూపొందించి, 93వేల చేనేత కుటుంబాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు. చేనేత బాంధవుడు.. స్వర్గీయ ప్రగడ కోటయ్య జయంతిని అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

"భారతీయ శక్తి, సంస్కృతి, సంప్రదాయాలకు శతాబ్దాల క్రితమే ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి తెచ్చింది మన చేనేత. నైపుణ్యం, సృజనాత్మక శక్తి కలబోత మన చేనేతలు. మన తెలుగు నేల చేనేత వైభవానికి పుట్టినిల్లు. మంగళగిరి, ధర్మవరం, వెంకటగిరి, ఉప్పాడ, పెడన, చీరాల, పొందూరు, మనదపల్లి, నందవరం, కొడుమూరు, ఎమ్మిగనూరు... ఇలా ఒక్కో ప్రాంతానికి ఒక్కో ప్రత్యేకత ఉంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఆంధ్ర రాష్ట్రానికి చేనేత ఒక సంపద. పొందూరు ఖద్దరును మహాత్మగాంధీ మెచ్చారు. 1905 ఆగస్టు 7న స్వదేశీ ఉద్యమంలో భాగంగా విదేశీ వస్త్రాలను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఈ రోజు జాతీయ చేనేత దినోత్సవం నిర్వహించుకోవడానికి ఆ చరిత్రే కారణం."

**టీడీపీకి, నేతన్నకు అవినాభావ సంబంధం**

"తెలుగుదేశం పార్టీకి, నేతన్నకు అవినాభావ సంబంధం ఉంది. ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే సగం ధరకే చీర, ధోవతి ఇచ్చి నేతన్నలకు ఉపాధి కల్పించారు. వ్యవసాయం తర్వాత ఎక్కువమంది ఆధారపడింది చేనేత పరిశ్రమపైనే. సుమారు 1,22,644 కుటుంబాలు దీనిపై ఆధారపడి జీవిస్తున్నాయి. 2014-19 మధ్య అధికారంలో ఉన్నపుడు చేనేతలకు అండగా నిలబడి వారి సంక్షేమానికి కృషి చేశాం. రూ.110 కోట్ల చేనేత రుణాలు మాఫీ చేశాం. దీనికోసం ప్రతిపక్షాలతో పోరాడాం. చీరాలలో చేనేత రుణాల మాఫీ కోసం ధర్నా చేసిన చరిత్ర నాకుంది. 55,500 మంది చేనేత కార్మికులకు రూ.2లక్షల చొప్పున రూ.27 కోట్ల రుణాలు ఇచ్చాం. 90,765 కుటుంబాలకు 100 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇచ్చాం. చేనేత కార్మికులకు తొలిసారిగా 50ఏళ్లకే పింఛన్‌ను ఇవ్వాలని నిర్ణయించిన పార్టీ టీడీపీ."

**గత ఐదేళ్లలో కుదేలు..**

"ఈ ఏడాది చేనేత పరిశ్రమ రూ.1,375 కోట్ల టర్నోవర్ సాధించింది. చేనేతల ఆదాయం 30 శాతం పెరిగింది. అయితే అది సరిపోదు. ఆధునిక మార్కెట్‌ను సొంతం చేసుకునేలా నూతన నైపుణ్యాలు అందిపుచ్చుకోవాలి. నూలుపోగు వడికే కార్మికుడి నుంచి వినియోగదారుడి



వరకూ అనుసంధానించే ఎకో సిస్టమ్ రూపొందించాలి. ఓపెన్ నెట్‌వర్క్ డిజిటల్ కామర్స్ (ఓఎన్‌డీసీ) కింద చేనేత ఉత్పత్తులను విస్తరించే ప్రణాళికకు శ్రీకారం చుడుతున్నాం. ఇప్పటికే 2వేల చేనేత ఉత్పత్తులు ఇందులో రిజిస్టర్ అయ్యాయి."

**రూ.74 కోట్లతో క్లస్టర్లు ఏర్పాటు**

"వెంకటగిరి, మంగళగిరి, ఉప్పాడ, శ్రీకాళహస్తి, రాజాంలలో రూ.74కోట్లతో క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నాం. ఇందులో 1,374 మంది పనిచేసే అవకాశం ఉంటుంది. అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు చేస్తాం. గతంలో ఆదరణ పథకం కింద సుమారు రూ.964 కోట్లు ఖర్చుచేసి వివిధ వృత్తిదారులకు అండగా ఉన్నాం. మళ్లీ ఆదరణ-3 కింద ఆధునిక మరమగ్గాలు ఇస్తాం. చేనేత రంగంలో ఆధునికతను తీసుకొచ్చే బాధ్యతను స్వీకరిస్తున్నాం. నేత కార్మికులకు ఆధునిక ఉపకరణాలకు తోడు ముడిసరుకులు ఇప్పించి సొంతగా నేసేవిధంగా తోడ్పాటును అందిస్తాం. దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణుల జీతాలను రూ.15వేల నుంచి రూ.25వేలకు పెంచాం. సెలూన్లకు 150 యూనిట్ల నుంచి 200 యూనిట్ల ఉచిత కరెంటును ఇస్తున్నాం. గీత కార్మికులకు పదిశాతం మద్యం షాపులు 50 శాతం సబ్సిడీపై ఇచ్చాం. బార్లలో కూడా వారికి పది శాతం రిజర్వేషన్లు కల్పించాం. 259 మత్స్య కార్మికులకు కుటుంబాలకు రూ.21వేల వంతున ఆర్థిక సాయం అందించాం. జీవో 217 రద్దుచేశాం. సముద్రం పక్కన నాచు పెంచేందుకు మత్స్యకార మహిళలను భాగస్వాములను చేస్తున్నాం. వడ్డెరలకు పది శాతం క్వారీలను రిజర్వు చేస్తాం. యాదవులు, కురబలకు సంక్షేమ ప?థకాలను పెద్దఎత్తున అమలుచేస్తాం."

**బీసీలను గుండెల్లో పెట్టుకుంటాం**

"తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్ని ఆటుపోట్లు వచ్చినా పార్టీని వీడకుండా అంటిపెట్టుకుంది బీసీలే. ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్య, పల్నాడులో చంద్రయ్యలాంటి వారి త్యాగాలను మరువబోం. బీసీలను టీడీపీ గుండెల్లో పెట్టుకుని చూసుకుంటుంది. చట్ట సభల్లో కూడా బీసీలకు 33శాతం రిజర్వేషన్లు రావాలి. అది సాకారమయ్యే వరకూ పోరాడతాం. బీసీలపై ఏటా రూ.40వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో 2లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నాం. నామినేటెడ్ పదవుల్లో 30శాతం బీసీలకు ఇచ్చాం. చరిత్రలో ఎన్నడూ చూడనంత సంక్షేమాన్ని ఈ ఏడాదిలోనే చేసి చూపించాం. చేనేత సూర్యుడు ప్రగడ కోటయ్య గుంటూరు జిల్లా నిడుబ్రోలులో జన్మించడం మనందరి అదృష్టం. మీ మంత్రి లోకేశ్ సూచన మేరకు ఆయన జయంతిని అధికారికంగా జరిపిస్తాం."

**ఒక అడుగు ముందున్న లోకేశ్..**

"2019లో లోకేశ్ ఇక్కడి నుంచి 5వేల ఓట్లతో ఓడిపోయారు. తాను ఓడిన చోటే మంచి మెజారిటీతో గెలవాలని పట్టుదలతో ముందుకొచ్చారు. ఈ నియోజకవర్గం నుంచి లోకేశ్ 91 వేల మెజారిటీతో గెలవడం ఓ చరిత్ర. 20 మగ్గాలతో ఇక్కడో వీవర్ శాల పెట్టారు. అదో ప్రయోగం. 3 వేల కుటుంబాలకు దుస్తులు పెట్టి, పట్టాలు అందించారు. ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి ఉండాలన్నది లోకేశ్ సంకల్పం. ఎమ్మెల్యేలందరూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలి. చేసిన పనులను గురించి ప్రజలకు ఎప్పకప్పుడు వివరించి చెప్పాలి. చాలామంది చేస్తున్నారు. వాళ్లందరికన్నా లోకేశ్ ఒకడుగు ముందే ఉన్నారు. ఏమాత్రం అవకాశం కుదిరినా నియోజకవర్గ ప్రజల మధ్యనే గడుపుతున్నారు. ఇదొక మంచి సంప్రదాయం."

**మంగళగిరి చేనేతకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటా: లోకేశ్**

'వివాహలు, ఇతర ఏ శుభకార్యాలకు వెళ్లినా వారికి మంగళగిరి చేనేత వస్త్రాలను బహుమతిగా ఇవ్వడాన్ని అలవాటుగా మార్చుకున్నా. మంగళగిరి చేనేతకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటా" అని మంత్రి లోకేశ్ తెలిపారు. మంగళగిరిలో జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహించుకోవడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. చేనేత వృత్తిదారులను కార్మికులు అని సంబోధించడం కన్నా వారిని కళాకారులని చెప్పడమే సమంజసమని అన్నారు. మంగళగిరి చేనేతలంటే తనకెంతో ఇష్టమని తెలిపారు. చేనేతల ఆదాయాన్ని వందశాతం రెట్టింపు చేయాలన్నదే తన లక్ష్యంగా ప్రకటించారు. తన సతీమణి బ్రాహ్మిణి ధరించిన మంగళగిరి చేనేత చీర బాగా వైరల్ కావడంతో ఓ షాపులో అదే రకం చీరలు 98 వరకు విక్రయించారని తెలిసి చాలా ఆనందించానని పేర్కొన్నారు. మంగళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కారు నడుస్తోందని, నియోజకవర్గంలో 200 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని లోకేశ్ వివరించారు.

**నేత కార్మికులతో సీఎం ముఖాముఖి**

శ్రీలక్ష్మి: సార్! చేనేత వృత్తిలో 20ఏళ్లుగా ఉన్నాం. నేను, మావారు రోజంతా పనిచేసినా నెలకు రూ.12, 13వేలు రావడం లేదు. మాకు ఆధునిక డిజైన్లలో శిక్షణ ఇప్పిస్తారా?

సీఎం: మీకు కొత్తగా ఓ పథకాన్ని పెట్టించి ఆధునిక డిజైన్లలో శిక్షణను ఇప్పించడంతో పాటు మీరు తయారుచేసిన వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయాన్ని కూడ కల్పించేలా చర్యలు తీసుకోవాలని చేనేత, జౌళి శాఖ కమిషనర్‌ను ఆదేశిస్తున్నాం.

గుంటి కమల: సార్! నేను 25 ఏళ్లుగా ఇదే వృత్తిలో ఉన్నాను. ఉచిత కరెంటు ఇస్తామంటున్నారు. దానికి మేము దరఖాస్తు చేసుకోవాలా? దీనిపై మాకు అవగాహన కల్పించండి.

సీఎం: ఈ రోజు 11వ జాతీయ చేనేత దినోత్సవం. చేనేతలకు ఉచిత కరెంటు ప?థకం ఈ రోజు నుంచే మీకు వర్తిస్తుంది. రాబోయే నెలలో మీరు బిల్లు కట్టే పనుండదు. చేనేత కార్మికులకైతే 200 యూనిట్లు, అదే మరమగ్గం ఇంట్లో ఉంటే 500 యూనిట్ల వరకు ఉచితంగా ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. డిపార్టుమెంట్ వాళ్లు మీ ఇళ్లకు వచ్చి ఎన్యూమరేట్ చేసి ప?థకాన్ని మీకు ఈ రోజు నుంచే అమలుచేస్తారు.

## సంపాదనతో కాదు.. సాయంతోనే తృప్తి

అమరావతి

ఎంత సంపాదించినా ఇక్కడే వదిలిపెట్టి వెళ్లాలి. అందుకే గివ్ బ్యాక్ పాలసీని అమలు చేయగలిగితే.. సమాజానికి మరింత మంచి చేసినవాళ్లవుతారు. పేదరికంలో ఉన్న వారికి చేయూతనివ్వాలి. వాళ్లకు కెరీర్ గైడెన్స్ ఇవ్వాలి. ప్రభుత్వపరంగా చేయాల్సినదంతా చేస్తున్నాం. ఉన్నత స్థాయిలో ఉన్న వారు కూడా బాధ్యత తీసుకుంటే.. దత్తత కుటుంబాల్లో స్కిల్స్ పెంపొదించడం ద్వారా వారి ఆదాయాన్ని రెట్టింపు చేయవచ్చు. సంపాదనతో కలుగని సంతృప్తి.. సాయం చేస్తే కలుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గురువారం విజయవాడలోని ఓ ప్రైవేట్ హెూటల్‌లో పీ-4పై జరిగిన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో మార్గదర్శులుగా ఉండాలని వారిని కోరారు. 'పీ-4 గురించి తలచుకున్న ప్రతిసారీ కొత్త ఉత్సాహం వస్తోంది. ప్రజల భాగస్వామ్యంతోనే ఏ కార్యక్రమాన్నైనా విజయవంతం చేయగలం. నాది సుదీర్ఘ రాజకీయ జీవితం. ఉమ్మడి రాష్ట్రంలో, విభజిత ఆంధ్రలో, జాతీయ స్థాయి రాజకీయాల్లో చాలా క్రియాశీలంగా పనిచేశాను. ఎన్నో సంస్కరణలు తెచ్చాను. కానీ ఎప్పుడూ కలుగని తృప్తి పీ-4 ద్వారా కలుగుతోంది. సంస్కరణల వల్ల సమాజంలో చాలామార్పు వచ్చింది. ఒకప్పుడు వందల కోట్ల పెట్టుబడులు పెడితే.. అవే అతి పెద్ద ప్రాజెక్టులుగా ఉండేవి. కానీ ఇప్పుడు రూ.లక్షల కోట్ల ప్రాజెక్టులు వస్తున్నాయి. ఆర్థిక సంస్కరణల వల్లే ఇది సాధ్యమైంది. నాతో సహా ఈ సమావేశంలో ఉన్న చాలా మంది సాధారణ. మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చినవారమే. నాడు సమాజం నుంచి ఎంతో సహకారాన్ని తీసుకుని ఉన్నత స్థితికి చేరాం. ఇప్పుడు అసమానతలు లేని సమాజం కోసం భాగస్వాములు కావలసిన అవసరముంది. ఉన్నత స్థానంలో ఉన్న వారు చేసేది చిన్న సాయమే కావొచ్చు.. పేదరికంలో ఉన్న వారికి అదే అతిపెద్ద ఆలంబన' అని చంద్రబాబు చెప్పారు. మాటల్లో చెప్పడం కాదు.. చేతల్లో చేసి చూపించాలనే ఉద్దేశంతో తాను కూడా 250 కుటుంబాలను దత్తత తీసుకుని మార్గదర్శిగా నిలిచానని తెలిపారు. 'బంగారు కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు సహచర మార్గదర్శులతో పోటీపడతా. పేదరిక నిర్మూలన చేపట్టాలనే ఆలోచన నుంచి పీ4 పుట్టింది. సరైన సమయంలో గైడ్ చేయగలిగితే పేదరికంలో ఉన్న వాళ్లు కూడా మంచి స్థాయికి వెళ్లడానికి అవకాశం కల్పించినవారవుతారు. ప్రాధాన్య క్రమంలో బంగారు కుటుంబాలకున్న అవసరాలపై సర్వే చేయించాం. వారిని కూడా మీ కుటుంబాలుగా భావించి సాయం చేయండి' అని పారిశ్రామికవేత్తలను కోరారు.

**లక్ష్యంతో పనిచేస్తే ఏదైనా సాధ్యమే..**

అవనిగడ్డలో ఓ పారిశుధ్య కార్మికురాలు మార్గదర్శిగా ఉండేందుకు ముందుకొచ్చిందని.. ఓ పేద వృద్ధురాలిని ఆదుకునేందుకు సిద్ధమైందని సీఎం చెప్పారు. ఇటీవల కొందరు టీచర్లు ముందుకొచ్చారని, చదువు చెప్పడం ద్వారా పేదల ఎదుగుదలకు తోడ్పడతామని చెబుతున్నారని తెలిపారు. 'ఇలాంటి వారిని దృష్టిలో పెట్టుకుని కో-స్పాన్సర్ విధానం తెస్తున్నాం. ఆర్థిక సాయం చేసే వారు చేస్తారు. విజ్ఞానాన్ని అందించే వారు కూడా ఆ దిశగా కృషి చేస్తారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు విజన్-2020 రూపకల్పన చేస్తే అప్పట్లో నన్ను విమర్శించారు. ఇప్పుడా విజన్ నిజమైంది. లక్ష్యంతో పనిచేస్తే ఏదైనా సాధ్యమే. అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలనే ఉద్దేశంతో సంస్కరణలు అమలు చేస్తున్నాం' అని సీఎం వివరించారు.

**కుటుంబాల దత్తతకు పారిశ్రామికవేత్తలు సై**

కార్యక్రమంలో పాల్గొన్న వివిధ పారిశ్రామికవేత్తలు, అలాగే స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు.. చంద్రబాబు పిలుపుతో పీ4లో భాగస్వాములయ్యేందుకు ముందుకొచ్చారు. ఆన్‌లైన్ సమావేశంలో పాల్గొన్న కొందరు ఎన్నారైలు కూడా మార్గదర్శులుగా ఉంటామని ఆయనకు హామీ ఇచ్చారు. ప్రకాశం జిల్లాకు చెందిన మోహన్‌రెడ్డి అనే పారిశ్రామికవేత్త ఓ మండలంలో 729 కుటుంబాలను దత్తత తీసుకుంటానన్నారు. సౌదీ అరేబియా నుంచి వచ్చిన రాధాకృష్ణ, మహ్మద్ అరిఫ్, సుచరిత వంటి వారు 10 కుటుంబాలను దత్తత తీసుకుంటామని చెప్పారు. వరప్రసాద్ అనే పారిశ్రామికవేత్త తనతో పాటు ఇంకొందరు గ్రూపుగా ఏర్పడి బొమ్మనహాళ్ మండలాన్ని దత్తత తీసుకున్నామని, దీనికి సంబంధించి ఓ రిపోర్టు తయారుచేసి ఇస్తామని చెప్పారు. కూరపాటి అనే ఎన్నారై 160 స్కూళ్లను దత్తత తీసుకుంటామని, గొర్రెపాటి చందు అనే వ్యక్తి 10 కుటుంబాలు దత్తత తీసుకోవడంతో పాటు తన మిత్రులతో కలిసి మరో 100 కుటుంబాలను తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంగళూరి భాను అనే ఎన్నారై 20 కుటుంబాల్లోని పిల్లలకు చదువు చెప్పించే బాధ్యత తీసుకుంటానని చెప్పారు. అమెరికాకు చెందిన విశ్వప్రసాద్ 10 కుటుంబాలు, సింగపూర్‌కు చెందిన రాంబాబు అనే వ్యక్తి 2 కుటుంబాలను దత్తత తీసుకునేందుకు సంసిద్ధత తెలిపారు. కార్యక్రమంలో సీఎస్ విజయానంద్, పీ-4 ఫౌండేషన్ వైస్ చైర్మన్ కుటుంబరావు, ఏపీఎన్ఆర్‌టీ చైర్మన్ వేమూరి రవి, ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నేతన్నలను చంద్రబాబు సర్కార్ ఏ రకంగా ఆదుకున్నట్లు?



-మొదటిపేజీ తరువాయి

అండగా నిలిచాం. మేనిఫెస్టోలో చెప్పినట్టుగా 'వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం' ద్వారా ప్రతి ఏటా రూ.24,000 నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో క్రమం తప్పకుండా జమ చేశాం. వైఎస్సార్ నేతన్న నేస్తం కింద రూ.969.77 కోట్లు, నేతన్నల పింఛన్ కోసం రూ.1,396.45 కోట్లు, ఆప్కోకు పాత బకాయిలు రూ.468.84 కోట్లు చెల్లించాం. అంతేకాదు వివిధ పథకాల ద్వారా నేతన్నలకు రూ.3,706.16 కోట్లు సాయం చేశాం. ఇది ఒక రికార్డు" అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

"నేతన్నలకు ఉచిత విద్యుత్, పవర్ లూమ్స్ కు రాయితీపై విద్యుత్ అందించాం. చేనేత వస్త్రాలకు ఆన్‌లైన్ ద్వారా అంతర్జాతీయ మార్కెటింగ్ సౌకర్యం కల్పించి నేతన్నల ఆదాయం పెంచేందుకు ప్రముఖ ఈ-కామర్స్ సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నాం. ఇలా ప్రతి అడుగులోనూ చేనేతలకు అండగా నిలిచాం. ఈ ప్రభుత్వం చేనేతలకు నడుస్తున్న పథకాలను ఆపేసి ఇచ్చిన హామీలను పూర్తిగా గాలికి వదిలేసింది. జీఎస్టీ రీయింబర్స్ చేస్తామని చెప్పారు. ఇప్పటి వరకు అమలు చేయలేదు. దీన్ని అమలు చేయాలంటే దాదాపు రూ.250 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని నేతన్నలు చెబుతున్నారు. రెండు బడ్జెట్‌లలో పెట్టింది సున్నా.

..పవర్‌లూమ్‌లకు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్‌లకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అన్నారు. 14 నెలలు గడిచినా అమలు చేయలేదు. కరెంటు సబ్సిడీ ఇవ్వలేదు, కానీ కరెంటు ఛార్జీలు అమాంతంగా పెంచారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు రూ.19వేల కోట్ల మేర కరెంటు షాక్ ఇచ్చారు. మరి ఈ ప్రభుత్వం చేనేతలను ఏ రకంగా ఆదుకున్నట్లు?. పత్రికల్లో ప్రకటనలు తప్ప ఏమీ కనిపించడం లేదు. అన్ని వర్గాల మాదిరిగానే చంద్రబాబు చేనేతలను వంచించారు, మోసం చేశారు" అంటూ వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా నిలదీశారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం 8 ఆగస్టు 2025




www.viswamvoice.com

## ఆడమ్స్ ఫ్యామిలీ సెలూన్ ఘనంగా 3వ బ్రాంచ్ ప్రారంభోత్సవం

**యువతి,యువకులకు ఫ్యాషన్స్ ప్రపంచంలో నూతన వరవడి సృష్టిస్తున్న ఆడమ్స్ ఫ్యామిలీ సెలూన్**

**పేద మధ్యతరగతి యువతి యువకులు నూతన స్టైల్స్ లో రాణించే అవకాశం**





**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** గత 30 సంవత్సరాలుగా రాజమండ్రి సిటీలో యువతి , యువకులకు ఫ్యాషన్స్ ప్రపంచంలో నూతన స్టైల్ స్ ను పరిచయం చేసి,అంతర్జాతీయ ప్రమాణాలతో ఆడమ్స్ ఫ్యామిలీ సెలూన్ 3వ బ్రాంచ్ ను బుధవారం ప్రారంభించారు.రాజమహేంద్రవరం తిలక్ రోడ్ లో ఆడమ్స్ ఫ్యామిలీ సెలూన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా బీజేపీ నాయకులు , ఆర్యాపురం అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ యెనుముల రంగబాబు హాజరై రిబ్బన్ కట్ చేసి సెలూన్ ను ప్రారంభించారు.సందర్భంగా సెలూన్ ప్రోపరేటర్ పి.బంగారం, పి వీరబాబు,చక్రిలు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు కాలంగా నగరంలోని యువతీ,యువకులకు అంతర్జాతీయ ప్రమాణాలతో సెలూన్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు విచ్చే విధంగా ప్రపంచ మోడలింగులతో పోటీపడే విధంగా సేవలు అందిస్తున్నట్లు వివరించారు. మెట్రో నగరాలలో సెలూన్ షాపులు అందించే సౌకర్యాలు తమ ఆడమ్స్ ఫ్యామిలీ సెలూన్ షాప్ లో అందిస్తున్నామని అన్నారు. ఫేషియల్, హైడ్రో ఫేషియల్, బాడీ ఫేషియల్, హెయిర్ ఫేషియల్, పెడిక్యూర్, మేరీ క్యూర్ తదితర అన్ని రకాలైన స్టైల్స్ అందుబాటు ధరలకే అందిస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే నగరంలో ఏవి అప్పారావు రోడ్డు జెఎన్ రోడ్డు లలో ఆడమ్స్ ఫ్యామిలీ సెలూన్ షాపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇది నగరంలో తాము అందించే మూడో బ్రాంచ్ అని పేర్కొన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటు రేట్లలో సేవలు అందిస్తున్న ఆడమ్స్ ఫ్యామిలీ సెలూన్ ను యువతి యువకులు ఈ సదా అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కంటిపూడి రాజేంద్ర,కిలపర్తి శ్రీను,ప్రముఖులు డాక్టర్ సుమంత్ , తంటికొండ అనంతబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై దాడికి బిసీ నేతల నిరసన

**ఎమ్మెల్సీకే రక్షణ లేకుంటే.. సామాన్యుల పరిస్థితేంటి?**

**కూటమి ప్రభుత్వంలో బీసిలకు రక్షణ లేదు**

**బిసి సెల్ అధ్యక్షులు కొండపల్లి దుర్గారావు**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కూటమి పాలనలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కాకుండా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బిసి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కడపజిల్లా పులివెందుల నియోజకవర్గం జమ్మలమడుగు జెడ్‌పిహెచ్ ఉప ఎన్నికల్లో ప్రచారానికి వెళ్ళి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బిసి విభాగం అధ్యక్షులు, ఎమ్మెల్సీ రాచపల్లి రమేష్ యాదవ్‌పై టిడిపి మూకల దాడిని వైసిపి బిసి సంఘాలు తీవ్రంగా ఖండిరచాయి. స్థానిక గోదావరి గట్టు రాష్ట్రపతి జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద తూర్పుగోదావరి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు కొండపల్లి దుర్గారావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక ఎమ్మెల్సీకే రక్షణ లేకుండా.. ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రమేష్ యాదవ్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారికి ఎన్నికల్లో ప్రచారం చేసుకునే హక్కులేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రతిపక్షపార్టీని బయపెట్టే రాజకీయాలనుమానుకోవాలన్నారు.రమేష్‌యాదవ్‌పై దాడిచేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేసి శిక్షించుకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాన్ని ఉధృతం చేసామన్నారు.కొల్లేటి ఇజ్రయేల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటువంటి ఆటవిక పాలనను ఎన్నడూ చూడలేదన్నారు. రాజ్యాంగపరంగా వచ్చే అన్ని పదవులను దౌర్జంగా లాక్కొనే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ఈ ప్రభుత్వం ప్రజలు ఓట్లతో అధికారంలోకి రాలేదని ఇవిఎంలను మేనేజ్‌చేసి అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. బిసిలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వారికి చేసింది ఏమీలేదని, బిసిలను ఎప్పటికీ చేతి వృత్తులకే పరిమితి చేయాలన్నది టిడిపి ఉద్దేశమన్నారు.గత జగన్ పాలనలో బిసిలను అన్ని విధాల పైకి తీసుకువచ్చే కృషి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాబు,బిసి నాయకులు బూడిద శరత్‌కుమార్,కొమ్మెజు దుర్గారావు, మార్తి లక్ష్మి, అర్థభట్టు అనంతలక్ష్మి, మార్గాని సుశీల, కొండేటి భీమేష్, గుబ్బల రమణ, కుడిపూడి శ్రీనివాస్, ఎం ముత్తయ్య,మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

## హెూటల్ ఆనంద్ రీజన్సీ సీజ్ చేసే ప్రయత్నం అడ్డుకున్న కార్మికులు

**గేటు వద్ద బైఠాయింపు, ఉద్రిక్తత**

**కార్మికులకు పరిష్కారం చూపించాలి**

**రూ. 150 కోట్ల ఆస్తిని రూ.25 కోట్లకు ఎలా అమ్ముతారు..?**

**మీడియాతో హెూటల్ సీఈవో మూర్తి**






**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రిలోని ఆనంద్ రీజన్సీహెూటల్ ను సీజ్ చేసే ప్రయత్నాలను కార్మికులు అడ్డుకున్నారు.దీంతో హెూటల్ వద్ద గురువారం ఉదయం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు రంగప్రవేశం చేసి సర్ది చెప్పడానికి ప్రయత్నించారు. ఈ సందర్భంగా హెూటల్ సీఈవో పి.వి.ఆర్. మూర్తి మాట్లాడుతూ కోర్టు ఆర్డర్ ప్రకారం హెూటల్ అని స్వాధీనం చేసుకోమని ఉంది తప్ప సీజ్ చేయాలని లేదని, పోలీసులను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. రూ.150 కోట్ల ఆస్తిని రూ.25 కోట్లకు విక్రయించాలని చూస్తే ఊరుకునేదిలేదని, శుక్రవారం కోర్టు తీర్పు వెల్లడించనున్నందున అంతవరకు ఆగాలని హెూటల్ సీఈవో పి.వి.ఆర్.మూర్తి డిమాండ్ చేశారు. చెన్నైలోని తమ యాజమాన్యం ఆనందరావు డెవలపర్స్ పేరున ముంబై లోని ఎ.ఆర్.సి.ఐ.ఎల్.బ్యాంకు నుంచి గతంలో రూ.42 కోట్లు రుణం తీసుకున్నారని తీర్చలేకపోవడంతో రూ.700 కోట్ల ఆస్తిని వారికి హ్యాండవర్ చేశారని ఆయన తెలిపారు. అలాగే దానికి ఆనంద్ రీజన్సీ హెూటల్ ను గ్యారంటీగా పెట్టారని ఆయన చెప్పారు. రుణం తీర్చలేక పోవడంతో ఎక్స్ పార్టీ ఆర్డర్ తీసుకుని ఏపీ హైకోర్టు ద్వారా వచ్చారని అన్నారు. హెూటల్ ఆ సీజ్ చేసే అధికారం వారికి లేదని ఆయన స్పష్టం చేశారు.ఈరోజు హెూటల్ లోపల వివాహ వేడుక జరుగుతోందని,ఇలాంటి సమయంలో వచ్చి హెూటల్ ను సీజ్ చేయాలనుకుంటే ఎలా అని మూర్తి ప్రశ్నించారు.హెూటల్ మీద ఆధారపడి 250 ఇస్తా కార్మికులు, ఉద్యోగులు, ఉపాధి పొందుతున్నారని, మరో 400 మంది పరోక్షంగా జీవిస్తున్నారని మూర్తి చెప్పారు.శుక్రవారం కోర్టు తీర్పు వెల్లడించనున్నందున అంతవరకు ఆగాలని ఆయన కోరారు.

## శ్రీకృష్ణదేవరాయ అవార్డు అందుకున్న ముత్యాల పోసి కుమార్.

**- అమ్మ శ్రీనివాస్ నాయుడు చేతులమీదుగా అవార్డ్ అందజేత**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** గురువారం ఉదయం గుంటూరు విజ్ఞాన మందిరంలో శ్రీకృష్ణ దేవరాయ పదవ పట్టాభిషేక మహెూత్సవం కాపు జేఏసీ చైర్మన్ అమ్మ శ్రీనివాసనాయుడు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా కాపు కులంలో పుట్టి సమాజానికి సేవ చేస్తున్న స్ఫూర్తిచారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు తూర్పుగోదావరి జిల్లా కాపు జేఏసీ చైర్మన్ ముత్యాల పోసి కుమార్ ను కాపు జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ముత్యాల పోసి కుమార్ మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయ పదోవ పట్టాభిషేక మహెూత్సవంలో నాకు ఇంతటి అరుదైన గౌరవం దక్కటం ఎంతో సంతోషంగా ఉందని. కాపులంతా ఏకతాటిపై తీసుకువస్తూ ప్రతి సంవత్సరం శ్రీకృష్ణదేవరాయ పట్టాభిషేకం పేరుతో కాపు యువతను ఒకే వేదికపైకి తీసుకు వస్తున్న అమ్మ శ్రీనివాస్ నాయుడు లాంటి వ్యక్తులు సమాజంలో అరుదుగా ఉంటారని, ఇలాంటి పెద్దల చేతుల మీదగా నాకు సత్కారం జరగడం ఎంతో ఆనందకరమని,త్వరలోనే కాపు జేఏసీ కమిటీల ఏర్పాటులో తన వంతు కృషిచేస్తానని పోసికుమార్ తెలిపారు. అమ్మ శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ పేరుతో ఎంతోమందికి ఆకలి తీరుస్తున్న పోసి కుమార్ ను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని, శ్రీకృష్ణదేవరాయల పదవ పట్టాభిషేక మహెూత్సవాన్ని విజయవంతం చేసినందుకు కాపు యువతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాపు పెద్దలు, కాపు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 9నుంచి ఇస్కాన్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**- అద్భుతంగా నిర్వహిస్తామని కమిటీ వెల్లడి**







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఇస్కాన్ రాజమండ్రి మందిరంలో ఈనెల 9వ తేదీ నుంచి 16వ తేదీ వరకు శ్రీ కృష్ణ జన్మాష్టమి మహెూత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఇస్కాన్ మేనేజ్‌మెంట్ కమిటీ ప్రతినిధులు వెల్లడిరచారు. ప్రతీ ఒక్కరు శ్రీకృష్ణుడిని దర్శించుకుని తీర్ధ, ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. స్థానిక గౌతమ ఘాట్‌లో ఉన్న ఇస్కాన్‌లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఇస్కాన్ టెంపుల్ మేనేజ్‌మెంట్ కమిటీ తరపున రవీంద్ర చైతన్య, హేమా నిమాయిదాస్ మాట్లాడారు. ప్రతీ రోజు సాయంత్రం 4 గంటలకు విశ్వ శాంతి యజ్ఞములు, వాహన సేవలు, శ్రీ కృష్ణుని లీలలపై ప్రవచనములు, ఊంజల సేవ, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 16న శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉదయం 9 గంటలకు యజ్ఞ సేవ, మధ్యాహ్నం 1 గంటకు ఇస్కాన్ నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన స్కూల్, కాలేజీ విద్యార్థులకు జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం ఉంటుందన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ఉట్టి ఉత్సవం, సాయంత్రం 6 గంటలకు తెప్పోత్సవం, రాత్రి 10 గంటలకు శ్రీ రాధా కృష్ణులకు మహా కుంభాభిషేకం నిర్వహిస్తామన్నారు. 17న ఇస్కాన్ సంస్థాపకాచార్యులు శ్రీల ప్రభుపాదుల వారి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉదయం 11 గంటలకు అభిషేకం ప్రవచనము జరుగుతుందని, ఆ రోజున ఉదయం 9 గంటల నుండి అందరికీ అన్న ప్రసాద వితరణ చేస్తామన్నారు. సమావేశంలో శ్రీహరి కరుణదాస్, కృష్ణ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మిస్సింగ్ అయిన యువతిని హైదరాబాద్‌లో గుర్తించి బంధువులకు అప్పగించిన గండేపల్లి పోలీసులు




**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం తాళ్లూరి గ్రామానికి చెందిన ఒక అవివాహిత యువతి ఆగస్టు 1 వ తేదీన మిస్సింగ్ అయిన ఘటనపై గండేపల్లి పోలీస్‌స్టేషన్‌లో 249/2025 %ఖ/ం% వుమెన్ మిస్సింగ్‌గా కేసు నమోదు చేయబడింది. ఈ కేసును ప్రాధాన్యతగా తీసుకున్న జగ్గంపేట సి ఐ వై ఆర్ కె శ్రీనివాస్ ఎస్‌ఐ శివ నాగబాబు, వారి సిబ్బందితో కలిసి అనేక కోణాలలో విచారణ చేపట్టి, ఆమెను హైదరాబాద్‌లోని బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తించి ట్రేస్ చేశారు.అదే క్రమంలో గండేపల్లి పోలీసు బృందం ఆ యువతిని అక్కడి నుండి తీసుకొచ్చి, జిల్లా పోలీసుల పర్యవేక్షణలో బంధువులకు అప్పగించారు. ఈ సందర్భంగా జగ్గంపేట సీఐ వై.ఆర్.కె. శ్రీనివాస్ మాట్లాడుతూ కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ (ఐపీఎస్ )ఆదేశాలు మేరకు మహిళలు మరియు బాలికల మిస్సింగ్ కేసులపై అత్యంత ప్రాధాన్యతతో స్పందిస్తూ, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వెంటనే ట్రేస్ చేశాం ఆయన తెలిపారు

## విద్యార్థినీల భద్రతకు జగ్గంపేట పోలీసులు ప్రత్యేక చర్యలు

**ఈవ్ టీజింగ్‌కి చెక్ డ్రోన్‌లతో నిఘా**




**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్(ఐపీఎస్ )వారు జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థల వద్ద విద్యార్థినీల భద్రత కోసం సమగ్ర చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో గురువారం జగ్గంపేటలోని శ్రీ ప్రజ్ఞ జూనియర్ కళాశాల కమ్ హైస్కూల్ వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు.ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి ఘటనలు జరగకుండా మానవ వనరులతో పాటు ఆధునిక సాంకేతికతను కూడా ఉపయోగిస్తున్నారు. కళాశాల పరిసరాల్లోకి అనధికా రికంగా బయట వ్యక్తులు ప్రవేశించకుండా చర్యలు తీసుకోగా, డ్రోన్ కెమెరాల సహాయంతో పరిసర ప్రాంతాలపై నిఘా పెట్టారు.ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన జగ్గంపేట సి ఐ వై.ఆర్.కే. శ్రీనివాస్ మాట్లాడుతూ, “విద్యార్థినీల భద్రతపై ఎటువంటి రాజీ లేదు. జగ్గంపేట సర్కిల్ పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. పరిసరాలలో గస్తీ తో పాటు డ్రోన్లతో 24%ఇ%7 నిఘా కొనసాగుతుందని విద్యార్థినుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భద్రతపై పూర్తి విశ్వాసంతో ఉండవచ్చని వారు తెలిపారు.

## శ్రీకృష్ణదేవరాయలు అవార్డును అందుకున్న డా.ద్వారపూడి శ్రీను

**- సి.సి.యమ్ ట్రస్టు సేవలను గుర్తించి అవార్డు ప్రధానం**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీకృష్ణదేవరాయలు 10వ పట్టాభిషేక మహెూత్సవం సందర్భంగా రాజమండ్రిలో సి.సి.యమ్.ట్రస్టు ద్వారా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు జే.ఏ.సి చైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడు గుంటూరు పట్టణంలో వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నందు సి.సి.యమ్.ట్రస్టు ఫౌండర్ %ఱ% చైర్మన్ డా.ద్వారపూడి శ్రీనును సన్మానించి,అవార్డును ప్రధానం చేశారు.ఈ సందర్భంగా డా.ద్వారపూడి శ్రీను మాట్లాడుతూ సి.సి.యమ్.ట్రస్టు రాజమండ్రి కేంద్రంగా చేసుకుని జాతీయ స్థాయిలో అనేక సేవాకార్యక్రమాలు చేయడం జరిగింది.నాకు ఈ అవార్డు తో మా సేవలు మరింత విస్తృతం చేస్తాం,బాధ్యత కూడా పెంచారు.గురువారం ఉదయం గుంటూరులో అమ్మ శ్రీనివాస్ నాయుడు చేతుల మీదుగా శ్రీకృష్ణదేవరాయలు అవార్డును అందుకోవడం చాలసంతోషంగా ఉంది.ఈ అవార్డు రావడానికి ప్రోత్సాహ పరిచిన తూర్పుగోదావరి జిల్లా జే.ఏ.సి చైర్మన్ డా.ముత్యాల పోసికుమార్ కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర.జే.ఏ.సి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ద్వారంపూడి శ్రీను ను పలువురు ప్రముఖులు ఫోన్ ద్వారా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర.జే.ఏ.సి నాయకులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎడిటర్ వాయిస్

# ప్రపంచ దృష్టిని ఆకర్షించిన ఆగస్టు విప్లవం

భారతదేశ స్వాతంత్ర్య సమరంలో దేశవ్యాప్తంగా శ్వేతజాతీయుల పాలనకు వ్యతిరేకంగా చేపట్టిన “ఆగస్టు విప్లవం”గా పేరు గాంచిన అహింస, అవిధేయత యుత ఉద్యమం ప్రపంచ ప్రజల దృష్టిని ఆకర్షించింది. భారత జాతీయ ఉద్యమం అనేకానేక దేశాల వలస పాలనకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాలకు ఉత్తేజకంగా నిలిచింది. 1867లో దాదాభాయి నౌరోజి ఈస్ట్ ఇండియా కంపెనీ (భారతీయ తూర్పు సంఘం) స్థాపించారు. సురేంద్రనాథ్ బెనర్జీ ఇండియన్ నేషనల్ అసోసియేషన్ (భారత జాతీయ సంఘం)ను స్థాపించడం జరిగింది. పదవీ విరమణ చేసిన బ్రిటన్ ప్రభుత్వ ఉద్యోగి ఆలన్ హ్యూమ్ ప్రోత్సాహంతో ముంబాయిలో సమావేశమైన 73 మంది భారత ప్రతినిధులు, భారత జాతీయ కాంగ్రెస్ కు అంకురార్పణ గావించారు. పాశ్చాత్య విద్యాభ్యాసకులైన వారు, పాత్రికేయ, విద్యారంగ ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీలో సిద్ధాంతాలు లేకుండా బ్రిటిష్ పాలన పట్ల సానుకూలత వ్యక్త పరిచారు. తమ తీర్మానాలను వైస్రాయ్, కొన్ని సార్లు బ్రిటిష్ పార్లమెంటుకు పంపడానికి పరిమితమైనారు. నిజానికీ కాంగ్రెస్ నాడు నగరాలలో నివసించిన శిష్ట జన వర్గానికి మాత్రమే పరిమితమైంది. కాంగ్రెస్ వాదులు తమను తాము స్వామి భక్తులుగా భావిస్తూ, బ్రిటిష్ సామ్రాజ్య భాగంగానే, తమ దేశ పరిపాలనలో భాగస్వామ్యాన్ని ఆశించి మాత్రమే, కార్యకలాపాలు కొనసాగించారు. దాదాభాయి నౌరోజీ బ్రిటీషు వారి హౌస్ ఆఫ్ కామన్స్ కు పోటీ చేసి, గెలిచిన “ప్రప్రథమ భారతీయుని”గా నిలిచారు. తిలక్ మొదటి సారిగా “స్వాతంత్ర్యం నా జన్మ హక్కు” అని ఎలుగెత్తి నినదించిన జాతీయ వాది. తిలక్, భారతీయ సంస్కృతిని, చరిత్రను, విలువలను నిర్లక్ష్యం చేస్తూ, కించపరిచిన బ్రిటిష్ విద్యా వ్యవస్థను తీవ్రంగా నిరసించారు. జాతీయ వాదులకు భావ ప్రకటనా స్వేచ్ఛ లేకుండడాన్ని సహించ లేక పోయాడు. అందుకే స్వరాజ్యమే ఏకైక మార్గమని నమ్మాడు. ప్రజలు , బ్రిటిష్ వారిపై తిరగబడడమే స్వరాజ్య సాధనా మార్గమని విశ్వసించాడు. బిపిన్ చంద్ర పాల్, లాలా లజపతిరాయ్ లు, తిలక్ ను సమర్పించారు. లాల్, బాల్, పాల్ జాతీయ వాదానికి రూపు రేఖల కల్పనలో కృతకృత్యులు కావడం, గాంధీజీ దక్షిణ ఆఫ్రికా నుండి భారత్ రాక, అనంతర సత్యాగ్రహ ఉద్యమ ఆచరణ , అహింసా పూరిత సహాయ నిరాకరణ ఉద్యమ ఫలితంగా లక్షలాది మంది భారతీయులలో పోరాట స్ఫూర్తిని తేగలిగింది. 1919 ఏప్రిల్ 13 నాటి ఆందోళన , జలియన్ వాలా బాగ్ (అమృత్సర్ మారణకాండ) దురంతం డయ్యర్ నేతృత్వంలో 1651 రౌండ్ల కాల్పులకు379 మంది మరణించినట్లు, 1137 మంది గాయాల పాలైనట్లు బ్రిటిష్ అధికారుల, 1499 మంది మృతి చెందిన, భారతీయుల అంచనా సంఘటన, దేశవాసులు క్రోధాగ్నికి రగిలింప చేసింది. మొదటి సహాయ నిరాకరణ 1920 లో స్వరాజ్య సాధనా లక్ష్యంతో కాంగ్రెస్ పునర్ వ్యవస్థీకరణ, 1922 లో గాంధీ 2 ఏళ్ల కారాగార వాసం, 1928లో సైమన్ కమిషన్ సిఫార్స్ తిరస్కరణ, భారత రాజ్యాంగ నిర్మాణానికి, మోతీలాల్ నెహ్రూ ఆధ్వర్యంలో ముసాయిదా సంఘ ఏర్పాటు, 1929 డిసెంబర్ లోగా స్వపరి పాలన హోదా ఇవ్వకుంటే, సత్యాగ్రహ ఉధృత తీర్మానాలు , పెరిగిన రాజకీయ అసంతృప్తి , లాహోర్ లో జరిగిన చారిత్రాత్మక సమావేశంలో సంపూర్ణ స్వతంత్ర సాధన పిలుపుకు క్రమానుగత హేతువులైనాయి. 1930 జనవరి 26న దేశం మొత్తం సంపూర్ణ స్వాతంత్ర్య దినం పాటించాలని నిర్ణయమైంది. దేశ రాజకీయ వాదులు , విప్లవకారులు ఒక్కటి కావడానికి ఈ నిర్ణయం కారణభూతమైంది. 1930 మార్చి 22 నుంచి ఏప్రిల్ 6 వరకు ఉప్పు సత్యాగ్రహంగా విలువబడే 400కి.మీ.ల కాలినడక దండియాత్ర



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# సామాజిక జీవితాన్ని అక్షరబద్ధం చేసిన యశోదారెడ్డి

ఆమె తెలంగాణ గర్వించ దగిన సాహితీ మూర్తి. తెలంగాణ సజీవ భాషను తన రచనల్లో వాడి పలువురి మన్ననలు పొందిన సాహితీవేత్త. ఆకాశవాణిలో తెలంగాణ మాండలికం లో ప్రసంగం చేసిన తొలి రచయితగా పేరు గడించారు. తెలుగు ప్రాచీన సాహిత్యంపై ఆమె చేసిన ప్రసంగాలు బహు పండిత ప్రశంసా పాత్రాలు అయినాయి. ఆమె పలు రచనలు మన్ననలకు నోచుకున్నాయి. ఆమే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షురాలుగా పని చేసి గుర్తింపు పొందిన పాకాల యశోదారెడ్డి. “పాకాల యశోదారెడ్డి సంస్కృతాంధ్ర భాషల్లో విదుషీ మణి, పరిశోధకురాలు, సాహిత్య విమర్శకురాలు. వచన కవిత్వం కూడా వ్రాసారు. ఆమె వేదికలమీద అనర్గళంగా ఉపన్యసించి మంచి వక్తగా పేరు తెచ్చుకున్నారు. ఆమె వాగ్ధాటికి శ్రోతలు తన్మయులయ్యే వారు. అచ్చమైన తెలుగు, సుదీర్ఘమైన సంస్కృత సమాసాలతో కూడిన ప్రసంగాలు విన ఇంపుగా ఉండేది. ఆమె దివాకర్ల వేంకటవధాని శిష్యురాలు. 1950 దశకారంభం నుంచే ఆమె ఆలిండియా రేడియోలో “మహాలక్ష్మి ముచ్చట్లు” అని వినిపించేది. యశోదా రెడ్డి (ఆగష్టు 8, 1929 – అక్టోబర్ 7, 2007) ప్రముఖ రచయిత్రి. ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు శాఖలో ఆచార్యులుగా పనిచేసి, పదవీ విరమణ గావించారు. పలు సాహిత్య విమర్శనా గ్రంథాలు రాశారు. కథా సంపుటాలను వెలువరించారు. పాకాల యశోదారెడ్డి 1929, ఆగష్టు 8 న పాలమూరు జిల్లా ( నాగర్‌కర్నూల్ జిల్లా), బిజినేపల్లిలో సరస్వతమ్మ, కాశిరెడ్డి దంపతులకు ఆమె జన్మించారు. యశోదారెడ్డి మూడవ తరగతి వరకు మహబూబ్ నగర్ లో, ఉన్నత పాఠశాల విద్యను హైదరాబాద్, నారాయణగూడ లోని బాలికల ఉన్నత పాఠశాలలోను పూర్తి చేశారు. రాజబహద్దూర్ వెంకట్రామిరెడ్డి ప్రోత్సాహంతో కళాశాల విద్య కొసాగించి, ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి తెలుగు, సంస్కృత భాషలలో స్నాతకోత్తర విద్య పూర్తి చేశారు. జర్మన్ భాషలో, భాష శాస్త్రంలో డిప్లొమా చేశారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం లోనే తెలుగులో హరివంశాలు” అను అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారు. 1976లో అలీఘర్ విశ్వ విద్యాలయం నుండి డి.లిట్ అందుకున్నారు. యశోదారెడ్డికి హిందీ, ఉర్దూ, కన్నడ భాషల్లో ప్రావీణ్యంతో పాటు, జర్మన్ భాష తో కూడా పరిచయం ఉండేది. ఆమె భర్త ప్రపంచ ప్రఖ్యాత చిత్రకారుడు పి. టి. రెడ్డి గా సుపరిచితులైన పాకాల తిరుమల్ రెడ్డి. జె.జె.ఆర్ట్ కళాశాలలో చదువుకుని, కొన్నాళ్ళు లాహోర్లో పనిచేసి హైదరాబాదు తిరిగి వచ్చిన తిరుమలరెడ్డి, ఆమె వక్తృత్వ ప్రతిభను చూసి, పి.టి.రెడ్డి ఆకర్షితుడై 1947లో ప్రేమ వివాహం చేసుకున్నారు. తిరుమల్ రెడ్డి గీసిన అనేక చిత్రాలకు ఆమే స్ఫూర్తి. యశోదారెడ్డి కూడా స్వతహాగా కళాపిపాసి. ఆమె రకరకాల ఇత్తడి విగ్రహాలను హాబీగా సేకరించే వారు. పి.టి రెడ్డి సాంగత్యంతో వాటిలోని కళానైపుణ్యాన్ని, వైటభవాన్ని ఆమె గుర్తించ గలిగేవారు. భర్త చిత్రకళా ప్రదర్శన ఏర్పాటు చేసినపుడు ఒక కార్యకర్తగా పని



చేసి అది విజయవంతం అయ్యేందుకు దోహదపడేది. 1955లో హైదరాబాద్, కోఠి మహిళా కళాశాలలో అధ్యాపకురాలిగా ఉద్యోగ జీవితం ప్రాంభించారు. తరువాత రీడర్‌గా, ప్రొఫెసర్‌గా ఉస్మానియా విశ్వ విద్యాలయంలో పనిచేసి, ఎందరో పరిశోధకులకు మార్గదర్శియై, 1989లో పదవీ విరమణ పొందారు. ఆమె ధర్మశాల, ఎచ్చమ్మ కథలు తదితర కథా సంపుటాలను వెలువరించారు. యశోదా రెడ్డి వందకు పైగా కథలు వ్రాసినా వాటిలో 63 మాత్రమే పుస్తక రూపంలో రావడం జరిగింది. ఆమె ప్రచురించిన మూడు కథా సంపుటాల్లో, మావూరి ముచ్చట్లు (1973) కథా సంపుటి 1920–40 నాటి తెలంగాణ గ్రామీణ జీవన విధానాన్ని చిత్రీకరిస్తే, ఎచ్చమ్మ కథలు (1999) 1950–70 నాటి తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు, ధర్మశాల (2000) కథా సంపుటి 1980–1990 నాటికి తెలంగాణ సమాజంలో వచ్చిన మార్పులకు దర్పణం పట్టింది. ఈ మూడు కథా సంపుటాల్లో ఈమె తెలంగాణ భాషను, యాసను, సంస్కృతిని, సామాజిక జీవితాన్నిఅక్షర బద్ధం చేశారు. మావూరి ముచ్చట్లు, ఎచ్చమ్మ కథలు, పాలమూరు జిల్లా మాండలికంలో వ్రాస్తే, ధర్మశాల కథా సంపుటిని మాత్రం వ్యవహారిక తెలుగు భాషలో లిఖించారు. యశోదారెడ్డి కథలు తెలంగాణ జనజీవన సంస్కృతిను, తెలంగాణా మాండలిక నుడికారానికి అద్దం పడతాయి. ఎచ్చమ కథలకు ముందుమాటలో “ఒక జాతి సంస్కృతిలో ఆ జాతి జీవన విధానం ప్రతిఫలిస్తుంది. ఈ సంస్కృతీ సర్వస్వం ఆ జాతి భాషలో నిక్షిప్తమై జీవిస్తుంది. ఆ భాష ఆ జాతికి ప్రత్యేకమైన ఆచార వ్యవహార, ఆర్థిక, రాజకీయ, సామాజిక మూలధాతువులను జీర్ణించుకొని రససిద్ధిని పొంది జాతీయాల్లో, పలుకుబళ్లలో, సామెతల్లో పొందుపడి ప్రభుత్వాన్ని నెరుపుతుంది. ఒక భాషలో ఒక నానుడి కానీ, సామెత కానీ, జాతీయం కానీ అలవోకగా పుట్టదు. ఆయా జాతీయులు, తలలు పండినవారి అనుభవాన్ని వీడబోసి నిగ్గుదేల్చిన సారమే ఈ నుడికారపు ఇంపుసొంపులు. అందుకే అవి భాషకు జీవనాడి. ప్రాణ ధాతువుల వంటివి అని అభిప్రాయడిన యశోదారెడ్డి...తన కథల నిండా తెలంగాణ నుడికారపు సొంపులకు పెద్దపీట వేశారు. యశోదారెడ్డి కథారచయిత్రిగానే కాకుండా కవయిత్రిగా కూడా ప్రసిద్ధులే. ఆమె రాసిన కవితలు అనేక పత్రికలలో ముద్రించ బడ్డాయి. స్వయంగా తానే తన కవితలను ‘ ఉగాదికి ఉయ్యాల , భావిక అనే రెండు సంపుటాలగా వెలువ రించారు. మలేషియాలో జరిగిన తెలుగు సమ్మేళనంలో కవయిత్రిగా పాల్గొని, ప్రశంసలందు కున్నారు. పారిజాతా పహరణం, ఉత్తర హరివంశం, తెలుగు సామెతలు, ఆంధ్ర క్రియా స్వరూపమణి దీపిక మొదలగు పుస్తకాలకు సంపాదకత్వం వహించి, విలువైన పీఠికలను రాసి, వెలువరించారు. ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ, లలిత కళా అకాడమీ, సంగీత అకాడమీలలో సభ్యురాలిగా పని చేశారు. ఆంధ్ర సారస్వత పరిషత్, జానపద కళా సాహిత్య సంస్థలతో ఆమెకు అనుబంధం ఉండేది. యశోదారెడ్డి 2007, అక్టోబర్ 7 న హైదరాబాదులో మరణించారు.

# మహిళలకు స్ఫూర్తి ప్రదాత

శతాబ్దాల శ్వేత జాతీయుల పాలనలో అష్టకష్టాలు అనుభవించి, ఆంగ్లేయుల దాస్య శృంఖలాలను తెంచు కునేందుకు ఎందరో పోరాట పటిమను, తెగువను చూపించారు. భారత స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం అర్పించారు. తమ సర్వస్వం స్వాతంత్ర సాధనకోసం త్యాగం చేసిన వారు ఎందరో ఉండగా, మగ వారితో సమానంగా కొంత మంది మహిళలు కూడా తెగించి స్వేచ్ఛా భారతం కోసం పోరాటం సల్పిన ఘన చరిత్ర ఉంది. సాంప్రదాయాలకు, కట్టుబాట్లకు అధిక ప్రాముఖ్యత ఇచ్చే రోజుల్లో మహిళలు స్వతంత్ర పోరాటంలో పాల్గొని భారతదేశ పౌరుషాన్ని చాటిన సందర్భాలు మరచి పోలేనివి. తాము అబలలము కామని, త్యాగాలకు వెరవమని నిరూపించి, తెగించి బ్రిటీషర్లతో పోరాడారు. స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాము లయ్యారు. అలాంటి వారిలో ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాలు, సంఘ సేవకు రాలు సూర్యదేవర రాజ్యలక్ష్మి దేవి ముఖ్యులు. సూర్యదేవర రాజ్యలక్ష్మీదేవి (మే 18, 1914 – ఆగష్టు 8, 2010) కృష్ణాజిల్లా నందిగామ తాలూకా వీరుల పాడులో మే 18, 1914లో వాసిరెడ్డి సీతా రామయ్య, సుబ్బమ్మ దంపతులకు జన్మించారు. ఆమె గురువు అతను కవి, పండితుడు జంగా హనుమ య్య చౌదరి ఉత్తమ విషయ పరిజ్ఞానాన్ని బోధించి, విద్వత్తు కలిగించారు. సూర్య దేవర నాగయ్యతో రాజ్యలక్ష్మి దేవికి పదేళ్ళ వయస్సులో వివాహ మై, ఆమెక 16 ఏళ్ళకు అత్తవారింటికి వచ్చేవరకు విద్యా వ్యాసంగాలు కొన సాగించారు. వీరులపాడులో గ్రంథాలయాన్ని వినియోగించు కుని, తాపీధర్మారావు, కందుకూరి వీరేశలింగం పంతులు, గురజాడ అప్పారావు, త్రిపురనేని రామ స్వామి చౌదరి వంటి సంఘ సేవకులు రచించిన గ్రంథాలను రాజ్యలక్ష్మీదేవి ప్రతి రోజూ తెచ్చుకుని చదివి అవగాహన చేసుకునేవారు. ఇవన్నీ ఆమెలో స్వతంత్ర్య భావాలను, స్వేచ్ఛాభిలాషను పెంచాయి. 1920లో గాంధీజీ ఇచ్చిన పిలుపు విని దేశసేవకు నడుం బిగించారు. 1930లో ఉప్పు సత్యా గ్రహంలో పాల్గొనాలని అనుకున్నా, ఆమె జెట్కలుశిక్ష అనుభవించటానికి, సత్యా గ్రహం చేయటానికి భర్త, ఇంట్లో పెద్దలు అంగీకరించలేదు. రాట్నంపై నూలు వడకటం, హిందీ నేర్చుకోవటం, ఖాదీ ధారణ అక్కడ పరిపాటి. ఉద్యమం ప్రచారం చేస్తూ రాజ్యలక్ష్మీదేవి దగ్గర బంధువెట్కన అన్నపూర్ణమ్మతో శాసనోల్లంఘన చేయతల పెట్టారు. జాతీయ గీతాన్ని ఆలపిస్తూ శాసనధిక్కార నినాదాలు




ఊరేగింపుగా వెళ్లగా పోలీసులు అరెస్టు చేశారు. శిక్ష గురించి న్యామూర్తుల ఇళ్ళలో సైతం స్త్రీలు వీరికి అండగా నిలవడంతో ఆ శిక్ష రద్దు చేసి నామమాత్రపు శిక్షను విధించగా, రాజ్యలక్ష్మీదేవిని రాయవేలూరు జెట్కలుకు తరలించారు. రాజ్యలక్ష్మి ఖాదీ ప్రచారం, మహిళా ఉద్యమం, రాజకీయ కార్యకలాపాలు కొనసాగిస్తూ, కష్టపడి చదివి రాష్ట్రభాష పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు.

అస్పృశ్యతా నివారణ కోసం ఆమె తన వంతు కృషి చేశారు. హరిజన స్త్రీలను అందరితో పాటు గౌరవించేవారు. 1940లో వ్యక్తి సత్యాగ్రహం ఆరంభమైంది. గుంటూరు జిల్లాలో ఆ సత్యా గ్రహం చేయడానికి అనుమతి లభించిన తొలిస్త్రీ రాజ్యలక్ష్మి. 1941 జనవరి 30లో బాపట్ల తాలూకాలోని బ్రాహ్మణ కోడూరులో ఆమె సత్యాగ్రహం చేశారు. పోలీసులు అరెస్ట్ చేసి, రెండు నెలల జెట్కలు శిక్ష, వందరూపాయల జరిమానా విధించారు. ఆమె జెట్కల నుండి విడుదలెట్క మద్రాసులోని ఆంధ్ర మహిళా సభకు చేరుకున్నారు. తరువాత తెనాలి వెళ్ళి ట్యుటోరియల్ కాలేజిలో చేరి బెనారస్ మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. ఆమె చేబ్రోలు కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉండి మహిళా భ్యున్నతికి దేశాభ్యుదయానికి పాటు పడ్డారు. క్విట్ ఇండియా ఉద్యమంలో రాజ్యలక్ష్మీదేవిని శాసనధిక్కార శాఖ సభ్యురాలిగా నియమించారు. ఆమె రహస్యంగా జిల్లాలన్నీ తిరిగి ప్రజలచే శాసన ధిక్కారం చేయించారు. పోలీసుల నుండి ఆమెను దేశభక్తులు కాపాడే వారు. రాజ్యలక్ష్మీదేవి 1941లో చేబ్రోలులో జాతీయ మహిళా విద్యాలయాన్ని స్థాపించారు. ఆ తరువాత అక్టోబరు 1945లో ఆంధ్ర రాష్ట్ర మహిళా రాజకీయ పాఠశాలను ప్రారంభించారు. భారత దేశానికి 1947 ఆగష్టు 15వ తేదీన స్వాతంత్ర్యం సిద్ధించినా, నెట్కజాము ఏలు బడిలో ఉన్న వారికి విముక్తి కలగలేదు. రాజ్యలక్ష్మీదేవి విరాళాలు, చందాలు పోగుచేసి నెట్కజాం వ్యతిరేక పోరాట నాయకు లకు తమ సంఘీభావాన్ని తెలిపారు. రాజ్యలకీదేవి వ్యక్తి గతంగా నెట్కజాం వెళ్ళి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. హైదరాబాదు సంస్థానం స్వతంత్ర భారత దేశంలో విలీనమయ్యే వరకు ఆమె అక్కడి వారితో కలసి పోరాటం సాగించారు. 1950లలో తెలుగు దేశం అనే పత్రిక నడిపారు. మహిళాభ్యుదయ సంస్థలో మల్లాది సుబ్బమ్మ తదితరు లతో కలిసి మద్యపానానికి వ్యతిరేకముగా పోరాటం చేశారు. రాజ్యలక్ష్మి ఆగష్టు 8, 2010 న మరణించారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
శుక్రవారం 8 ఆగస్టు 2025
www.viswamvoice.com





# ఖాదీ వస్త్రాన్ని కొనుగోలు చెయ్యాలి

## - చేనేత కార్మికులకు అండగా ఉంటాం

**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమం జిల్లా ఇన్చార్జి యానాపు ఏసు ఆధ్వర్యంలో రాజమండ్రి రూరల్ మండలం కాతేరు గ్రామంలో చేనేత వర్తక సంఘం సొసైటీ వారికి పూలమాలలతో చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర విచ్చేసి కార్మికులను ఉద్దేశించి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ ఖాదీ వస్త్రాన్ని కొనుగోలు చేయాలని చేనేత కార్మికులకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఓబీసీ నేత రొంగల గోపి శ్రీనివాస్ మాట్లాడుతూ చేనేత కేవలం రంగుల గుళికలు మాత్రమే కాదు భారత కళల సౌధానికి ముఖద్వారం అని బిజెపి భావిస్తుంది. భారత స్వాతంత్ర్యం స్వదేశీ ఉద్యమంలో మహాత్మా గాంధీ ఖాదీ ఉద్యమం చేనేత దారాలు బ్రిటిష్ పాలనకు తాళాలు గా మారాయి అని భారత స్వావలంబన కు చేనేత కళలు ఉత్పత్తులు ప్రధాన భూమికగా స్వాతంత్ర్య ఆవశ్యకతకు మార్గంగా చేనేతలు నిలుస్తాయని భారత ప్రధాని నరేంద్ర మోడీ



ప్రపంచానికి తెలిసే విధంగా జాతీయ హ్యాండ్లూమ్ అభివృద్ధి పథకం ద్వారా చేనేత ఉత్పత్తి మేళాలు అత్త కళల మేళాలు ఎక్స్పోలు మరియు జీ ఈ ఏం పోర్టర్ ద్వారా ప్రపంచ అమ్మకాలు జాతీయ హ్యాండ్లూమ్ విభాగం ద్వారా నాణ్యత అంతర్జాతీయ అవసరాలు తెలుసుకొని ప్రపంచ దేశాలకు పంపించే మార్గాలను సుగమం చేశారు. జాతీయ జాతీయ చేనేత దినోత్సవం ద్వారా అమ్మకాలు ప్రోత్సాహం చేనేత కార్మికులకు గౌరవం పెంచుతూ చేనేత వినియోగం కు సమాజం ప్రాధాన్యత ఇచ్చే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అని అన్నారు. భారతీయ జనతా ఓబిసి మోర్చా రాష్ట్ర వ్యాప్తంగా చేనేత దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తూ సమాజాన్ని భాగస్వామ్యం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేలంగి శ్రీదేవి, మద్దిపాటి రజిని, బొమ్ముల దత్తు,తనుబుద్ధి సూర్య భాస్కరరావు, స్వామి సూర్యకిరణ్, బండి సత్యప్రసాద్, ఏ ఏం సి డైరెక్టర్లు పన్నాల వెంకటలక్ష్మి సంతోషి,గంగిన జాహ్నవి, నాగంపల్లి శివ కుమార్, కండెల్లి సురేష్, పిచ్చుక రాంబాబు,బూర రామచంద్రరావు, కాలేపు సత్య సాయిరాం, సురేంద్ర, చింతపల్లి సతీష్,బివి రామారావు, ఆకుల నర్సవేణి,భవాని రాయుడు సత్యనారాయణ, సిద్ధాని వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో పనిచేసే సత్తా సిపిఐ పార్టీకే ఉంది..

- దేశ వ్యాప్తంగా మహిళల మీద విపరీతంగా దాడులు పెరిగాయి.. - దేశంలో రక్షణ వ్యవస్థ దారుణంగా ఉంది
- ఊసరవెల్లి మోడీ.. స్వప్రయోజనాలే బీజేపీ పార్టీ ఎజెండా.. - జిల్లా మహాసభలను ప్రారంభించిన జేవీ సత్యనారాయణమూర్తి
ప్రజా పోరాటాలు ద్వారానే పార్టీ బలోపేతం - అక్కినేని వనజ.. కార్మికవర్గ పార్టీని నిర్మించండి : - రావులపల్లి రవీంద్రనాథ్

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ తూర్పుగోదావరి జిల్లా 26వ మహా సభలలో భాగంగా గురువారం స్థానిక ముళ్లపూడి ప్రాంగణం ఆనం రోటరీ హాలులో ప్రతినిధుల సభ జరిగింది. జిల్లాలోని వివిధ మండలాలు,నియోజక వర్గ కార్యకర్తలు పాల్గొన్న ఈ సమావేశానికి తొలుత సిపిఐ సీనియర్ నాయకురాలు యడ్ల లక్ష్మి పార్టీ జెండాను ఎగురువేయగా, సిపిఐ అమరవీరుల స్థూపానికి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి. సత్యనారాయణ మూర్తి గౌరవ వందనం చేశారు. ఈ మహాసభకు అధ్యక్ష వర్గంగా కుండ్రపు రాంబాబు, పి లావణ్య, పంతం నాగేశ్వరావు ఉన్నారు ముందుగా అమరవీరులకు మహాసభ నివాళులు అర్పించారు. విశిష్ట అతిధిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి. సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ, నేడు దేశాన్ని పాలిస్తున్న మోడీ ప్రభుత్వం ధర్మాన్ని పాటించకుండా వారి సొంత ఎజెండాను యధాతథంగా అమలు చేస్తోందన్నారు. మతాల ప్రాతిపదికగా దేశాన్ని విభజించి పాలిస్తున్నారన్నారు. నాగాలాండ్ లో ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్నాయని, అక్కడ ముస్లింలు ఎక్కువగా ఉండడం వల్ల ముస్తింలకు ఎక్కువ రాయితీలు ఇస్తామంటున్నారని, అలాగే మిజోరాం ఎన్నికలకు సంబందించి వారి ఆహారపు అలవాట్ల మీద ఎలాంటి ఆంక్షలు విధించమని అంటున్నారన్నారు. గోవధ జరుగుతుండడం వల్ల ముస్లిం, క్రిస్టియన్లు, దళితుల మీద దాడులు చేస్తున్న మోడీ ప్రభుత్వం, నేడు ఏ ఎజెండాతో మిజోరాంలో బీఫ్‌ను ఆహారంగా చేస్తామంటున్నారని ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వం బయటికి ఒక విధంగా లోపల మరో విధంగా ఊసరవెల్లిలా ప్రవర్తిస్తుందని, తమ స్వప్రయోజనాల కోసం ఎలాంటి దిగజారుడు పనికైనా మోడీ ప్రభుత్వం సిద్ధ పడుతుందని ఎద్దేవా చేశారు. అలాగే, ఛత్తీస్ గడ్ లో మత మార్పిడికి సహకరిస్తున్నారన్న కారణంగా కేరళకు చెందిన ఇద్దరు సన్యాసిలను అరెస్టు చేసి జైలుకి పంపించారని, తిరిగి వారు కోర్టుకు అప్పీల్ చేస్తే బెయిల్ వచ్చి రావడంతోనే సాక్షాత్తు బిజెపి కేరళ రాష్ట్ర అధ్యక్షుడు వాళ్ళిద్దర్నీ నేరుగా కారులో ఎక్కించుకుని వెళ్ళడం ఎంత వరకు సబబని అన్నారు. బిజెపి ప్రభుత్వం మతం కన్నా వారి స్వప్రయోజనాలకే అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. నేడు దేశ వ్యాప్తంగా మహిళల మీద విపరీతంగా దాడులు పెరిగిపోతున్నాయని, ఉత్తరప్రదేశ్ లో ఓ యువతి మీద సామూహిక అత్యాచారం చేసి దహనం చేశారని, అలా చేసిన వారిలో ఎక్కువ మంది బిజెపికి చెందిన వారు ఉండడం గమనార్హమన్నారు. అలాగే అనేక అకృత్యాలు , హత్యలు చేసిన డేరా బాబాకు బెయిల్ మంజూరు చేయడం కూడా శోచనీయమన్నారు. మతం పేరుతో , ఓట్ల పేరుతో బిజెపి అనేక అరాచక విధానాలకు పాల్పడుతున్న బిజెపి తీరును అందరూ ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. మన దేశంలో చిన్నచిన్ననేరాలు చేసిన వేలాది మంది జైళ్ళల్లో మగ్గిపోతున్నారన్నారని ఇది చాలా విచారకరమన్నారు. మోడీ ప్రభుత్వం ఘోరంగా ఉందని, పెహల్గాంను అడ్డుపెట్టుకుని హిందూ , ముస్తింల మధ్య విభేదాలు సృష్టించిందని, మరో వైపు మావోయిస్టులను లేకుండా చేస్తామని మొదలు పెట్టిన ఆపరేషన్ కగార్ దండకారణ్యంలోని ఆదివాసీ జీవితాలను ప్రమాదంలోకి నెట్టిందన్నారు. విలువైన ఖనిజాలకు నిలయమైన దండకారణ్యాన్ని , ఆదివాసుల నివాస ప్రాంతాలను






కార్పోరేట్ శక్తులకు అప్పగించాలంటే అక్కడున్న ఆదివాసీలను తరిమి వేయడం తప్ప మరో మార్గం లేదని భావిస్తున్న కేంద్రం అందుకోసం మావోయిస్టు సమస్యను బూచీగా చూపుతోందన్నారు. మావోయిస్టుల పేరుతో తమ హక్కుల కోసం గళమెత్తుతున్న ఆదివాసీలను ఎన్ కౌంటర్ చేస్తుందన్నారు. ఆపరేషన్ కగార్ మొదలైన నాటి నుంచి ప్రాణాలు పోగొట్టుకున్న వారిలో 90 శాతం మంది అమాయక గిరిజనులేనన్నారు. గిరిజనులు ఒక చెట్టు కొడితేనే వారి మీద కేసులు పెట్టే మోడీ ప్రభుత్వం నేడు ఛత్తీస్ ఘడ్ లో వేలాది ఎకరాలు అదానికి కట్టబెడుతుందని విమర్శించారు. నేడు మోడీ ప్రభుత్వం భయపడుతోందని, ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ఇక రాష్ట్రం విషయానికొస్తే, తాము అధికారంలోకి వస్తే పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్ల భూమి ఇస్తామని ప్రకటించి ఓట్లు దండుకుని గెలిచిన బాబు ప్రభుత్వం ప్రజల ఇళ్ళ స్థలాల విషయాన్ని పట్టించుకోవడం లేదన్నారు. ప్రజలు సమస్యలు తెలుసుకున్న సిపిఐ పార్టీ ప్రజల తరుపున ఇళ్ల స్థలాల దరఖాస్తులు పెట్టిస్తే దానిని అడ్డుకుంటున్నా రన్నారు. ప్రజా హక్కుల్ని కాలరాయడంలో బాబు సిద్ధహస్తుడని, రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తే తాము చూస్తూ ఊరుకోమన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం మండల ,నియోజకవర్గ స్థాయి కార్యకర్తలుచిత్తశుద్ధితో కృషి చేయాలని, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమస్యలను పరిష్కరించే దిశలో పని చేయాలన్నారు. ప్రజల హక్కుల్ని కాలరాయడానికి బిజెపి ప్రభుత్వం కంకణం కట్టుకుందని, ఈ దుర్మార్గపు విధానాలకు వ్యతిరేకంగా పని చేయడానికి జిల్లా నాయకత్వాన్ని బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు కామ్రేడ్ అక్కినేని వనజ మాట్లాడుతూ నేడు సిపిఐ పార్టీ అనేక సమస్యల మీద పోరాటం చేస్తుందని, రాజారామ్ మోహన్ రాయ్, వీరేశలింగం లాంటి మహనీయులకు పార్టీ స్ఫూర్తినిచ్చి వారిని ఉద్యమం వైపు నడిపించిందన్నారు. అలాగే, కవుల్ని, కళాకారులను సృష్టించిన పార్టీ సిపిఐ పార్టీ అని ,సమస్యలకు వ్యతిరేకంగా పోరాడే పార్టీ సిపిఐ అని ఆమె అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాలు లేకుండా చట్టాలు కాని, సంక్షేమాలు కానీ సాధించబడలేద ని, ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం తీసుకురావడానికి పార్టీయే కారణమన్నారు. నేడు పార్టీ బలహీన పడిందని, బలహీన పడిన ఈ పార్టీని తిరిగి బలంగా మార్చుకోవలసిన అవసరం ప్రతీ కార్యకర్త మీద ఉందన్నారు. నేడు దేశంలో ఎల్ ఐసి, బిఎస్ ఎన్ ఎల్ లాంటి సంస్థలు ప్రయివేటు పరం అవుతున్నాయని, దేశంలో రక్షణ వ్యవస్థ దారుణంగా ఉందని చెప్పడానికి పెహల్గాం సంఘటనే ఉదాహరణ అని ఆమె అన్నారు. నేడు ప్రతీ పౌరుడి మీద అప్పు ఉందని చెబుతున్న ప్రభుత్వం, నేడు అప్పులను తిరిగి సామాన్యుడి మీదే వేస్తుందని విమర్శించారు. పేద వాడి దగ్గర దోచుకుని కొంత మంది ధనవంతుల జేబులు నింపుతుందన్నారు. బడా బాబులు తీసుకున్న 11 లక్షల కోట్ల రూపాయల రుణాలను కేంద్రం మాఫీ చేసిందని, ఎవరిని ఉద్ధరించడానికి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ మాఫీ చేశారన్నారు. ఇలాంటి ఆర్థిక వ్యత్యాసాలు మారాలని, అందరికీ సమాన హక్కులుండాలన్నారు. దీని కోసం సిపిఐ పోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వాలు ప్రజల పక్షాన లేవని, నాలుగున్నర లక్షల చెట్లు నరికేస్తున్నారని, ఇక పర్యావరణ సమతుల్యత ఎక్కడ ఉంటుందని ఆమె ప్రశ్నించారు. అలాగే ఈ దేశంలో 90 శాతం పత్రికలు అంబాని, అదాని చేత్తుల్లో ఉన్నాయని, ప్రభుత్వం ఎప్పుడూ మత విద్వేషాలు
రెచ్చకూడదన్నారు. మహిళలపై అరాచకాలు జరుగుతున్నాయని, ధర్మస్థలిలో 1980ననుంచి అనేక అత్యాచారాలు, హత్యలు జరిగినా ఆ విషయాలు బయటకు వెళ్ళడించకూడదని ట్రస్టు కోర్టుకు వెళ్ళడం విచారకరమన్నారు. అయితే దీనిని హైకోర్టు కొట్టి వేయడంతో తిరిగి ధర్మస్థలి విషయాలు అందరికి తెలిసాయన్నారు. సంఘ పరివార శక్తుల్ని, బిజెపిని ఎదుర్కొనే శక్తి ప్రస్తుతం సిపిఐ కి సరిపోదని, అందువల్ల సిపిఐ శక్తిని పెంచుకోవడానికి ప్రజా స్వామ్యవాదులు, సెక్యులర్ శక్తులు ముందుకు వచ్చి ఆయా శక్తులను నిలువరించాలన్నారు.
అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి కార్యకలాపాల నివేదికను చదివి వినిపించారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రేఖా భాస్కరరావు, సిపిఐ నగర కార్యదర్శి వి. కొండల రావు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. జ్యోతిరాజు, జట్ల సంఘం కార్యదర్శి సప్ప రమణ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె. శ్రీనివాస్, ఏఐఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్ . సునీల్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. త్రిమూర్తులు, ప్రజా నాట్యమండలి నగర కార్యదర్శి సిడగం నౌరోజి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రెడ్డి రమణ ప్రధాన కార్యదర్శి అల్లం వెంకటేశ్వరరావు,ఏఐటియుసి నాయకులు కె.రామకృష్ణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గమ్మ, ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయకులు శ్యామ్, మడకల రమణ ఎం.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### క్షయవ్యాధి నిర్మూలన మనందరి బాధ్యత.

### బిడాక్టర్ కృష్ణవేణి.

కోరుకొండవిశ్వం వాయిస్ న్యూస్: క్షయవ్యాధి నిర్మూలన మనందరి బాధ్యతని కోటికేశవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి కిల్లి కృష్ణవేణి అన్నారు. గురువారం జాతీయ క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా కోరుకొండ మండలం గరగలంపాలెం గ్రామములో ఇంటెన్సిఫైడ్ టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటికేశవరం పిహెచ్సి వైద్యాధికారిణి కృష్ణవేణి మాట్లాడుతూ సమాజంలో ప్రజలందరూ టీబీ వ్యాధి పట్ల అవగాహన కలిగి, దాన్ని పూర్తిగా రూపుమాపవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. టీబీ అంతానికి అందరూ భాగస్వామ్యం అవుదామని, టీబీని పూర్తి నిర్మూలించడానికి మందులు అందుబాటులోకి వచ్చాయని, ఎవరు ఆందోళన చెందవలసిన పని లేదన్నారు.ఎస్ టీ ఎస్ శ్రీనివాస్, సీహెచ్ ఓ పద్మశ్రీ టీబీ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. దగ్గు,ఇతర టిబి లక్షణాలతో బాధపడుతున్న వారు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో 108 మందికి పరీక్షలు నిర్వహించి, 33 మంది నుంచి కళ్ళే పరీక్షకు శాంపిల్ సేకరించమన్నారు. స్థానిక ఎమ్ పి పి యు పి పాఠశాలలో విద్యార్థులకు టీబీ లక్షణాల పై అవగాహన కల్పించి, ముందస్తుగా తీసుకోవసిన జాగ్రత్తలు, పౌష్టికాహారం ఆవశ్యకత




వివరించారు. అనంతరం టీవీ విముక్తికి అందరూ ప్రతిజ్ఞ చేసారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, ఎంపీ హెచ్ ఎస్ వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్ శ్రీను, ఏఎన్ఎం సుజాత,ఆశాలు సుజాత, భాగ్యవతి,వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరం

### - ఆదిరెడ్డి అప్పారావు




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం అని మాజీ శాసనమండలి సభ్యులు ఆదిరెడ్డి అప్పారావు అన్నారు. తల్లి పాల వారోత్సవాలలో భాగంగా చివర రోజు గురువారం కంబాలపేట పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో తల్లి పాల ఆవశ్యకత పై అవగాహన కల్పించారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరమని, తల్లి పాలుకు ప్రత్యామ్నాయం లేదని, బిడ్డ పుట్టిన అరగంటలో తల్లి పాలు పడితే బిడ్డ జీవితాంతం సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. తల్లి పాలు పటడం వలన బిడ్డతో పాటు తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఐఓ డాక్టర్ పి కోమల,డిప్యూటీ డీఎమ్ అండ్ హెచ్ఓ డాక్టర్ పి సరిత, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బిందు, హాస్పిటల్ ఎడ్వైజరీ కమిటీ చైర్మన్ ఎ శ్రీనివాసరావు, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యవేణి,హెచ్వీ డీడీ భవానీ, జీఎస్ఎల్ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు,ఏఎన్ఎమ్ లు,అంగన్వాడీ టీచర్స్,ఆశా కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.

### బివిపి గోదావరి శాఖ ఆధ్వర్యంలో రక్షాబంధన్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఆర్.సి.యస్ మిల్స్ నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాల (బర్మా కాలనీ)లో భారత వికాస్ పరిషత్ గోదావరి శాఖ రాజమండ్రి అధ్యక్షురాలు రత్నాంబ ఆధ్వర్యంలో 'బందన్' (రక్షా బంధన్) కార్యక్రమం గురువారం ఉదయం నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, వందేమాతరం గీతాలాపనతో వేడుక ప్రారంభించారు. సౌత్ రీజియన్ టీమ్ జనరల్ సెక్రటరీ డి పురుషోత్తమ శాస్త్రి,రాష్ట్ర మాజీ అధ్యక్షులు పి.వి.యస్ కృష్ణా రావు,సౌత్ రీజియన్ టీమ్ మహిళా బాల వికాస్ డా.బి. అనురాధ,రాష్ట్ర జనరల్ సెక్రటరీ పి.వి.యస్. నారాయణ,రాష్ట్ర ఫైనాన్స్,సెక్రటరీ' టి. సాయికృష్ణ,జిల్లా సమన్వయ కర్త కె.వీర్రాజు, పి. అవనిజా రత్న కుమారి సందేశాన్ని అందించారు. బంధన్ కి సంబంధించి కె వీర్రాజు ఒక సందేశాత్మక గీతాన్ని ఆలపించారు. పాఠశాల విద్యార్థులచే రక్షాతాడులను కట్టించి ఆ బంధం మన దేశానికి మనం రక్షణగా ఉండాలని సూచించారు. పాఠశాల హెచ్.యం జి కెనడీ బాబు తన స్పందన తెలియ జేసారు. వందన సమర్పణ అనంతరం జనగణమనతో కార్యక్రమం ముగిసింది. బి.విపి రాజమండ్రి మూడు శాఖల సభ్యులు కె.ధనలక్ష్మి పాల్గొన్నారు.

### ఆభరణాలపై నిర్దిష్టమైన గుర్తులు చూసి కొనుగోలు చేయాలి.

బిసిడిపిఓ సంధ్యారాణి.




**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** హాల్మార్క్ బంగారాన్ని ధృవీకరించడానికి ఆభరణాలపై నిర్దిష్టమైన గుర్తులు చూసి కొనుగోలు చేయాలని కోరుకొండ సిడిపిఓ సంధ్యారాణి అన్నారు. భారత జాతీయ ప్రమాణాల సంస్థ విజయవాడ కార్యాలయం బ్యూరో ఆఫ్ ఇండియా స్టాండర్డ్ సహకారంతో బ్రైట్ స్వచ్ఛంద సేవాసంస్థ సెక్రటరీ తాతపూడి జయశ్రీ సారధ్యంలో అంగన్వాడి కార్యకర్తలు మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సంధ్యారాణి మాట్లాడుతూ ఐఎస్ఐ గుర్తు అనేది బిఐఎస్ నిర్దేశిస్తుందని ఐఎస్ఐ గుర్తు ధ్రువీకరణ ఉన్నత ఉత్పత్తులు, వాటి నాణ్యత భద్రత విశ్వాసనీయతను చూస్తుందన్నారు. దోసకాయలపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానో పాధ్యాయురాలు అమ్మజీ మాట్లాడుతూ కొన్ని ఉత్పత్తులకు తప్పనిసరిగా ఐఎస్ఐ ధ్రువీకరణ తప్పనిసరి అన్నారు. ఎలక్ట్రికల్ ఉపకరణాలు, సిమెంటు,ఎల్పిజీ సిలిండర్లు మొదలు వాటిపై ఐఎస్ఐ ధ్రువీకరణ ముద్ర తప్పనిసరిగా చూసి కొనుగోలు చేసుకోవాలన్నారు. బ్రైట్ స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షులు కాళ్ళ శివ శంకర్ మాట్లాడుతూ బిఐఎస్ సూచించిన మార్గదర్శకాలను వస్తువులపై పాటించ డంలో విఫలమైతే చట్ట ప్రకారము ఉల్లంఘనకు, జరిమానా విధించబడుతుందన్నారు. సమాజంలో జరుగుతున్న కల్తీ, నాణ్యత లేని వస్తువులు విక్రయించటం నేరమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రెసిడెంట్ కాళ్ళ శివశంకర్, జెడ్పిటిసి కర్రి నాగేశ్వరరావు, సచివాలయం సెక్రటరీ వరలక్ష్మి, సంస్థ ప్రతినిధులు సిహెచ్ ప్రదీప్, ఏ ఉదయ్ కిరణ్, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సామాజిక ఆరోగ్య కేంద్రంలో పూర్తిస్థాయిలో

# వైద్య సేవలు ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం జెడ్ రాగం పేటలో జగ్గంపేట సామాజిక ఆరోగ్య కేంద్రం నూతనంగా నిర్మాణం చేసి ప్రారంభించుకోవడం జరిగింది. గురువారం ఈ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముందుగా ఆస్పత్రికి చేరుకున్న ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే కు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు పాండ్రంగి రాంబాబు, బొడ్డేటి సుమన్, నకిరేడ్డి సూర్యవతి టిడిపి నాయకులకు ఆరోగ్య కేంద్రం సూపర్డెంట్ డాక్టర్ ప్రణీత్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆసుపత్రిలో ఎమ్మెల్యే ఆన్ లైన్ ఓపి తీసుకుని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఆసుపత్రిలోని వైద్యులు, నర్సులు





సిబ్బంది తో సమావేశం నిర్వహించి ఆసుపత్రికి ఏమైనా సమస్యలు ఉంటే తెలుసుకుని ఇంకా ఎక్కడైనా ఇబ్బంది ఉంటే వాటిపైన దృష్టి పెట్టి వచ్చే రోగులకు పూర్తిస్థాయిలో వైద్యశాల అందించాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ నూతన సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఈరోజు నుండి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. అన్ని రకాల ఆధునిక పరికరాలతో ఇక్కడ వైద్యం అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. జగ్గంపేటకు దూరంగా హాస్పటల్ ఉంది అని ఒక విలేఖరి ప్రశ్నించగా హాస్పటల్ ఇటువంటి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉంటే రోగులు తొందరగా కోలుకుంటారని అన్నారు. జగ్గంపేట నుండి తొందర్లోనే ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు పాండ్రంగి రాంబాబు వాహనాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా ఆసుపత్రికి రోగులను తీసుకొచ్చేందుకు ఏర్పాటు చేస్తున్నారన్నారు. అంతేకాకుండా ఆటోలను కూడా తక్కువ చార్జీతో రోగులను ఇక్కడకు చేర్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, గండేపల్లి, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, కందుల చిట్టిబాబు, కందుల కొండయ్య చౌదరి (బాబ్జి), అడబాల వెంకటేశ్వరరావు, దేవరపల్లి మూర్తి, అనుకుల శ్రీకాంత్ పాలచర్ల నాగేంద్ర చౌదరి, వేములకొండ జోగారావు, బద్ది సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ,కులం ,మతం, చూడకుండా సహాయం అందించాలి

**నాయకులకు కార్యకర్తలకు సూచించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్**

**29,70,958 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి 41 చెక్కులను పంపిణీ చేసిన జ్యోతుల నవీన్**

**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, నియోజక వర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ముఖ్య అతిథిగా హాజరై, జగ్గంపేట మండలం నుంచి 24 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు గాను 15,75,894 రూపాయలు, కిర్లంపూడి మండలానికి సంబంధించి తొమ్మిది చెక్కులు గాను 8,65,575





రూపాయలను, గండేపల్లి మండలం సంబంధించి 8 చెక్కులకు గాను 5,29,489 రూపాయలను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు అందరూ గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న వైద్యం చేయించుకుని సహాయం కోసం ఎదురుచూస్తున్నవారికి ఏ పార్టీ వారైనా, ఏ కులం వారైనా, ఏ మతం వారైనా మీరు తీసుకొచ్చి మా కార్యాలయం లో దరఖాస్తు చేసుకున్నట్లయితే ఎంతమందికైనా మన నాయకుడు జ్యోతుల నెహ్రూ ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సాయం అందజేసేందుకు కృషి చేస్తారని ఇప్పటికే 200 మందికి ఆర్థిక సాయం అందించడం జరిగిందని ఇంకా 70 మంది దరఖాస్తు చేసుకుని ఉన్నారని వారందరికీ కూడా తొందర్లోనే చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, పోతుల మోహన్ రావు, వీరం రెడ్డి కాశి బాబు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, అభివృద్ధి కమిటీ సభ్యులు మారిశెట్టి భద్రం, పరిమి బాబు, కందుల చిట్టిబాబు, దేవరపల్లి మూర్తి, అడబాల వెంకటేశ్వరరావు, అనుకూల శ్రీకాంత్, పాండ్రంగి రాంబాబు, నీలం శ్రీను, సొసైటీ చైర్మన్ లు కంటిపూడి సత్యనారాయణ, కందుల కొండయ్య చౌదరి, ఉప్పలపాటి వెంకటేశ్వరరావు, రేఖ బుల్లి రాజు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, బస్వా చిన్న బాబు, ముసిరెడ్డి నాగేశ్వరరావు, కురుకూరి వీర వెంకట చౌదరి, యల్లమిల్లి సీఎం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా బీజేపీ కార్యాలయం ప్రారంభోత్సవం


**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**



అమలాపురం పట్టణం స్థానిక ఎర్రవంతెన వద్ద గురువారం భారతీయ జనతా పార్టీ జిల్లా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్ పాల్గొని కొబ్బరికాయ కొట్టి పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా అడబాల సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లా లో అందరికీ అందుబాటు లో ఉండే విధంగా పార్టీ కార్యాలయం అమలాపురం పట్టణం లో ప్రారంభించడం జరిగింది అన్నారు. నల్లా పవన్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాలతో అందరూ ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి హర్ ఘర్ తిరంగా కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అమలాపురం పట్టణ అధ్యక్షులు అయ్యల భాషా, అనకాపల్లి జిల్లా ఇంచార్జీ కర్రి చిట్టిబాబు, ఆకుల వీరబాబు, ఇళ్ల సత్యనారాయణ, అరిగెల నాని, చిలకమర్రి కస్తూరి, సాదిక్, యనమదల రాజ్యలక్ష్మి, మోకా ఆదిలక్ష్మి, కొండేటి జయలక్ష్మి, బొంతు శివాజీ, యనమదల వెంకటరమణ, బండి శ్రీనివాస్, పావులూరి వెంకట్, ముంగండ గోపి, బచ్చు ప్రభాకర్, దాట్ల సుబ్బరాజు, డాక్టర్ శ్యాంప్రసాద్, నాగార్జున ప్రసాద్, సంసాని రత్నకుమార్, ఈతకోట బాలస్వామి, చిలకమర్రి సాగర్, కాట్రేనికోన సూరిబాబు ఇంకా అధిక సంఖ్యలో అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బిక్కిన కృష్ణార్జునచౌదరి 75వ వజ్రోత్సవ పుట్టినరోజు వేడుకలు...

**సాయి తేజస్వి ఆర్థోపెడిక్,న్యూరో అండ్ ఫిజియోథెరపీ క్లినిక్ మూడవ వార్షికోత్సవం...**



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** మండపేట సాయి తేజస్వి ఆర్థోపెడిక్,న్యూరో అండ్ ఫిజియోథెరపీ క్లినిక్ మూడవ వార్షికోత్సవం,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బిక్కిన కృష్ణార్జునచౌదరి 75వ పుట్టినరోజు పురస్కరించుకుని వజ్రోత్సవ పుట్టినరోజు వేడుకలు స్థానిక శ్రీ వత్స కన్వెన్షన్ హాల్ లో గురువారం నిర్వహించారు. పీఎం పి అసోసియేషన్ జిల్లా నాయకులు బీవీ రమణ,వీకే రాజు దంపతులు ఆద్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిక్కిన తనయుడు డాక్టర్ బిక్కిన శ్రీధర్ (యుకె), డాక్టర్ బిటిచౌదరి, డాక్టర్ బిక్కినగోపాలకృష్ణ,డాక్టర్ చోడేసత్యకృష్ణ డాక్టర్ నిహారికా కుటుంబసభ్యుల మద్య కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ బిక్కిన మాట్లాడుతూ పేదలకు చేసే సేవలే మానసిక ఆనందన్ని పేర్కొన్నారు. వైద్యునిగా, రాజకీయ సేవకునిగా ఈ డబ్బై అయిదు సంవత్సరాల వయస్సులో అందించిన సేవలే ఇలా నిలబడి మాట్లాడేటట్లు చేసాయాని పేర్కొన్నారు. ఇదంతా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాని పేర్కొన్నారు. తన వద్ద తర్ఫీదు పొంది ఎంతో ఉన్నత స్థితికి వచ్చిన శిష్యులను చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. తన సంతోషానికి అవధులు లేకుండా చేసిన శిష్యులు రమణ,రాజు తమ కళ్ళు లాంటి వారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ వల్లూరి వీరన్నచౌదరి, డాక్టర్ సూర్య ప్రకాష్ రెడ్డి, డాక్టర్ క్రాంతికుమార్, డాక్టర్ జ్యోతిర్మయి , డాక్టర్ తేజస్వని లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పి ఎంపి అధ్యక్షులు కోన సత్యనారాయణ, రాష్ట్రపీఎంపీ ఉపాధ్యక్షులు గంగుమళ్ల రాంబాబు, తూర్పు గోదావరి జిల్లా పీఎంపీ అద్యక్షులు బళ్లా శ్రీనువాస్, కోనసీమజిల్లా పీఎంపీ ప్రధానకార్యదర్శి ఎస్ సూరంపూడి వీరబద్దర్రావు ,200 మంది పియంపిలు పాల్గొన్నారు.

## జాతీయ చేనేత దినోత్సవం...

## బీసీ సంఘం ఆధ్వర్యంలో చేనేత దంపతులకు సత్కారం...

**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్**




భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి చిహ్నంగా నిలిచే చేనేతకు గుర్తుగా దేశవ్యాప్తంగా ఏటా ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం నిర్వహిస్తారు. ఈ నేపధ్యంలో మండపేటలో గురువారం జాతీయ బీసీ సంఘం ఆద్వర్యంలో పట్టణ అద్యక్షులు మల్లవలస గణపతిరావు ఆద్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.చేనేత దంపతులు దోర సత్యనారాయణ,సోమసుందరి దంపతులను సత్కరించారు.బీసీ సంఘం జిల్లా అద్యక్షులు పిల్లి శ్రీనివాస్, జాతీయ క్రమశిక్షణ చైర్మన్ కోనసత్యనారాయణ లు దుస్సాలువ పూలమాలలు వేసి స్వీట్సు,పళ్లు ఇచ్చి సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 7న దేశవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారన్నారు.భారత స్వాతంత్ర్యోద్యమం లో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సమపార్జనకు ఒక సాధనంగా నిలిచిందన్నారు.గాంధీజీ రాట్నంపై నూలు వడకడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారన్నారు. అంతటి ప్రాధాన్యత కలిగిన చేనేతరంగానికి దినోత్సవం ఉండాలన్న ఉద్దేశంతో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా నేతన్న దంపతులను బీసీసంఘం ఆద్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం గౌరవ అద్యక్షులు వీరమల్లు శ్రీనువాస్,పెంకే గంగాధర్ ,గోరు అన్నవరం,పిల్లే నివాస్,ప్రదానకార్యదర్శి ఒంపోలు పోలరాజు,వెంకట్రావు,బీసీ నాయకులు పాల్గొన్నారు.

## సబ్ కమిటీని కలిసిన ఎమ్మెల్యే వేగుళ్ళ...

## మండపేటను తూర్పుగోదావరిలో కలపాలి...


**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...**



నియోజకవర్గాల పునర్విభజన కోసం ఏర్పాటు చేసిన శాసనసభ సబ్ కమిటీ సభ్యులను రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు గురువారం అమరావతిలో కలిసారు. ఈ సందర్భంగా మండపేట నియోజకవర్గ ప్రజల కోరిక మేరకు మండపేట నియోజకవర్గాన్ని రాజమహేంద్రవరం కేంద్రంగా గల తూర్పు గోదావరి జిల్లాలో విలీనం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు వినతిపత్రాలు అందజేశారు.సబ్ కమిటీ సభ్యులు నాదెండ్ల మనోహర్, నిమ్మల రామానాయుడు, పి.నారాయణ లను కలిసి వినతిపత్రాలు అందజేశారు.దీనిపై వారంతా సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే వేగుళ్ళ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ళ లీలాకృష్ణ పాల్గొన్నారు.

## ఆదిత్య స్కూల్లో ముందస్తు రాఖి పౌర్ణమి వేడుకలు

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** స్థానిక ఆదిత్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం ముందస్తు రాఖి పౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవం గా గురువారం జరిగాయి. అన్నా చెల్లెళ్ల అనురాగానికి గుర్తుగా ప్రతి సంవత్సరం శ్రావణ పౌర్ణమి రోజున ఈ పండుగను జరుపుకొంటారు. ఈ పండుగను పురస్కరించుకొని ఆదిత్య పాఠశాలలో చదివే బాలికలు బాలురకు రాఖీలు కట్టి సోదరభావాన్ని చాటారు. ఈ పండుగ సందర్భంగా బాలబాలికలకు రాఖీలు తయారుచేసే పోటీ నిర్వహించి బహుమతులు ప్రధానం చేసారు. విద్యార్థినీ విద్యార్థులు రాఖీ ప్రతిమ లో నిలబడి చూపరులను ఆకర్షించారు. పోటీలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా. నల్లమిల్లి శేషారెడ్డి, డైరెక్టర్ ఎన్. శృతి రెడ్డి, కాలేజీ ప్రిన్సిపాల్ చలపతిరావు, స్కూల్ ప్రిన్సిపాల్ రామ ప్రసాద్, మరియు వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి సుధా అభినందించారు.





## సాగునీటి కోసం

## రైతులు నిరాహార దీక్ష.

**కలవచర్ల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు అందించాలి.**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం మండలం కలవచర్ల లిఫ్ట్ ఇరిగేషన్ లో 2 మోటార్లు తిప్పకుండా సాగునీరు అందించకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్న ప్రభుత్వ అధికారులు స్థానిక శాసనసభ్యులు నిరంకుశత్వ వైఖరికి నిరసినగా సీతారామపురం గ్రామంలో రైతుల ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. గురువారం అఖిలపక్షం ఆధ్వర్యంలో రైతులు నిరాహార దీక్ష చేపట్టారు. కలవచర్ల లో ఉన్న మూడు మోటర్లలో కేవలం ఒక మోటార్ మాత్రమే తిప్పుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుబిడ్డ అని చెప్పుకొనే స్థానిక శాసన సభ్యులకు రైతుల గోడు పట్టడం లేదన్నారు.జక్కంపూడి రామ్మోహనరావు గతంలో ఏర్పాటు చేసిన లిఫ్ట్ వల్ల ఇప్పటి వరకు నిరంతరాయంగా పంటలు పండించుకున్నామనీ, మొట్టమొదటి సారి ఆకుమడులు ఎండిపోయిన పరిస్థితి వచ్చిందని విమర్శించారు . ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారం రోజులు లోపు సాగునీరు విడుదల చెయ్యకపోతే,ఉద్యమాన్ని మరింత ఉద్రిక్తం చేస్తామన్నారు. రైతుల చేస్తున్న దీక్షకు జక్కంపూడి విజయలక్ష్మి, మేడా గురుదత్ ప్రసాద్ సంగీభావం తెలిపి,రైతులు ఉద్యమానికి తమవంతు సహకారంఅందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల చినబాబు, అడబాల సత్యనారాయణ, బొబ్బర వరహాలు(సర్పంచ్ )నాగమళ్ళ పండు (ఎంపీటీసీ )సురపురెడ్డి గోళ్లబ్బాయి (ఉప సర్పంచ్ )తోరాటి శ్రీను,తుమ్మల గంగరాజు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## “రావణలంకలో జానకిరాముల ప్రేమ కథ “ప్రీమియర్ షో ప్రారంభించిన జక్కంపూడి విజయలక్ష్మి

**ప్రేమ విలువ చాటి చెప్పిన రావణలంకలో జానకిరాముల ప్రేమ కథ**

**నరవ నిర్మాత,నటుడుగా,విజయ్ పేరుపు దర్శకుడు.**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** శివాని సమర్పించు,విజయ్ క్రియేటివ్ వర్క్స్ వైస్సార్సీపీ నాయకులు నరవ గోపాలకృష్ణ నిర్మాతగాను, ప్రధాన పాత్రలో నటించిన “రావణ లంకలో జానకి రాముల ప్రేమ కథ” సినిమా రాజమండ్రి సంహిత కల్యాణ మండపం లో ప్రీమియర్ షో వేశారు. వైస్సార్సీపీ జాతీయ నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి షో ప్రారంభించారు. విజయ్ పేరాపు కథ, స్క్రీన్ ప్లే, దర్శకుడు గా వ్యవహారించారు. గోదావరి తీరానికి చెందిన వారే చిత్రంలో నటించారు. జానకి, రాముని గా నటించిన యువజంట సినిమా పూర్తి అయ్యే సరికి ప్రేమలో పడ్డారు. నిజజీవితంలో ఈనెలలో నే వారు భార్య భర్తలు కాబోతున్నారనీ అన్నారు.సంహిత కళ్యాణ మండపం లో జరిగిన ఈ కార్యక్రమానికి నరవ మిత్రులు, నగర ప్రముఖులు డాక్టర్ లంక సత్యనారాయణ, బెజవాడ రంగారావు, రెడ్డిరాజు, గేడి. అప్పలరాజు, కె.ఎల్.ఎన్.రెడ్డి, రుకమాందారరావు, డి.శ్రీనివాస్, ఆర్.బాల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ సంబంధమే ముగ్గురి హత్యకు కారణం: ఎస్పీ జి బిందు మాధవ్

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్:**



అక్రమ సంబంధం వలనే సామర్లకోటలోని సీతారామ కాలనీలో మాధురి, ఆమె కుమార్తెలు నిస్సి, ట్రైనీ ఆదివారం హత్యకు గురైనట్లు దర్యాప్తులో వెల్లడయిందని నిందితుడిని అరెస్ట్ చేశామని జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ వెల్లడించారు. ఈనెల 3వ తేదీన తల్లి, ఇద్దరు కుమార్తెలు హత్యకు గురైన విషయం తెలిసిందే.మృతురాలు ములపార్తి మాధురి, నిందితుడు తలే సురేష్ మధ్య అక్రమ సంబంధం గత రెండు సంవత్సరాలుగా కొనసాగుతోందని, ఈ కారణంగానే ఈ దారుణం జరిగిందని ఆయన పేర్కొన్నారు.నిందితుడు మృతురాలి ఆర్ధిక అవసరాలు నిమిత్తం దాదాపు రూ 7లక్షలు వరకూ ఖర్చు చేసినట్లు,నిందితుడి భార్య, మాధురి నుండి వేధింపులు భరించలేక హత్యకు పధకం వేసి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని అన్నారు.3వ తేదీ రాత్రి భర్త ఇంట్లో లేని సమయంలో మాధురి పిలుపు మేరకు వెళ్ళిన నిందితుడు సురేష్ భోజనం చేసి ఆమెతో శారీరకంగా కలిసి ఆమె నుండి ఎదురైన వేధింపులకు కోపోద్రేకుడై వెంట తెచ్చుకున్న దుడ్డుకఱ్ఱతో తలపై గట్టిగా మోది హత్య చేశాడని, ఆమె అరుపులకు నిద్ర లేచిన పిల్లల్ని కూడా అదే కఱ్ఱతో హత్య చేసి ఇంటిలో ఉన్న రూ.2,50,000లు విలువైన బంగారు ఆభరణాలు తీసుకుని పరారయ్యాడని అన్నారు. కేసు త్వరగా దర్యాప్తు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్న పెద్దాపురం డిఎస్పీ శ్రీహరి రాజు, సామర్లకోట సిఐ ఎ. కృష్ణ భగవాన్, క్రైమ్ సీఐ ఆర్.అంకబాబు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# చేనేత వస్త్రాల గౌరవం ఎప్పటికీ తగ్గదు

**నేత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తాం**

**చేనేత కార్మికులకు హెల్త్ క్యాంపులు**

**కార్మికులందరికీ హెల్త్ కార్డులు బీమా**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ :** చేనేత వస్త్రాల గౌరవం ఎప్పటికీ తగ్గేది కాదని, నేత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ నుండి కలెక్టరేట్ వరకు నేత కార్మికులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఈ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని చేనేత కార్మికులకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఉచిత పరీక్షలు చేయిస్తామని అన్నారు. ప్రతి కార్మికునికి ఆరోగ్య కార్డు అందించి సంవత్సరంలో నాలుగు సార్లు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. కంటి పరీక్షలు చేయించి అవసరమైన వారికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్యశ్రీ ద్వారా పది లక్షల రూపాయల ఉచిత వైద్య సహాయాన్ని కూడా పొందవచ్చని తెలిపారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో చేనేత మహిళా కార్మికులు ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా లభించే బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి మాత్రలు తీసుకోవాలని అన్నారు. నేత కార్మికులు కోరిన రుణాలు, గురుకులాల్లో వారి పిల్లలకు సీట్లు కేటాయింపు వంటి అంశాలను ప్రభుత్వానికి విన్నవిస్తామని అన్నారు. నేత కార్మికుల్లో అర్హులు ఉంటే కచ్చితంగా ఇందిరమ్మ మంజూరు చేస్తామని అన్నారు. అనంతరం జిల్లా నుండి చేనేత పురస్కారాలు అందుకున్న పలువురు నేత కార్మికులను కలెక్టర్ సన్మానించారు. చేనేత కార్మిక సంఘాలకు రుణాల మంజూరు చెక్కులు అందజేశారు. కలెక్టరేట్ ఆడిటోరియం వద్ద ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల ప్రదర్శనను కలెక్టర్ సందర్శించి నేత వస్త్రాలను పరిశీలించారు. ఇక్కడ ఏర్పాటుచేసిన సాంప్రదాయ చేనేత మగ్గాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు విద్యాసాగర్, పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు వాసాల రమేష్, వివిధ చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, పద్మశాలి సంఘం నాయకులు, నేత కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా చేనేత దినోత్సవ వేడుకలు

**జయశంకర్ భూపాలపల్లి :** చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేనేత కార్మిక సంఘాల నాయకులు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత పరిశ్రమకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఇది గ్రామీణ ప్రాంతాలలో ఉపాధికి మూలస్తంభంగా నిలుస్తోందన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చేనేత కార్మికులకు రుణమాఫీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. స్వాతంత్ర్య సముపార్జనలో చేనేత రంగం ఒక సాధనంగా నిలిచిందని అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించాలన్న లక్ష్యంతో స్వదేశీ ఉద్యమం వచ్చినట్లు పేర్కొన్నారు. 1905వ




సంవత్సరం ఆగస్టు 7న స్వదేశీ వస్తువుల బహిష్కరణపై జరిగిన సమావేశంలో విదేశీ వస్త్రాలు బహిష్కరించడంతో పాటు దేశీయ ఉత్పత్తుల వినియోగానికి పిలుపునిచ్చారని, అలా విదేశీ వస్తు బహిష్కరణల కీలకరోజైన ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. జిల్లాలో మగ్గాలపై బట్టలు నేసే కార్మికులు చాలామంది ఉన్నారని, మహదేవ్ పూర్ మండలంలో దసలి పట్టుతో నేసే బట్టలు విదేశాలకు ఎగుమతి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు వర్కు షెడ్ ఏర్పాటు చేయాలని చేసిన విజ్ఞాపనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. చేనేత రంగంలో విశిష్ట కృషి చేసిన చేనేత కార్మికులను జిల్లా కలెక్టర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. చేనేత దినోత్సవంపై నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పద్మశాలి సంగం అధ్యక్షులుభీమనాధుని సత్యనారాయణ, చేనేత సహకార సంఘం సొసైటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే బిసి రిజర్వేషన్లు అమలు చేయాలి

**బీఎస్పీ బలోపేతానికి నాయకులు,కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలి**

**బీఎస్పీ పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి పేగ నరేష్**



**మంథని :** బీసీ ప్రజలను మోసం చేసేందుకే అన్ని పార్టీలు రాజకీయ డ్రామాలు చేసున్నాయని, బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు నిజమైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే బిసి జనాభా లెక్కల ప్రకారం బిసి రిజర్వేషన్ అమలు చేసి రాజ్యాంగం 9వ షెడ్యుల్ లో పొందుపరచాలని బీఎస్పీ పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి పేగ నరేష్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య లుడిమాండ్ చేశారు. బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం గురువారం మంథనిలో బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జ్ జనగామ రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగా పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి పేగ నరేష్, జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం నాయకులు కృషి చేయాలని మండల, సెక్టార్, బూత్ కమిటీలు నిర్మాణం చేసి రానున్న స్థానిక ఎన్నికల్లో బీఎస్పీ గెలిపించుటకు నాయకులు ,కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని సూచించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఎన్నికలకు ముందు బిజెపి,కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలుచేయడంలో విపలమైతున్న విషయాన్ని బహుజన సమాజానికి తెలియజేయాలని అన్నారు. ఓట్ల కోసం బహుజన సమాజాన్ని మోసం చేయుటకు అగ్రకుల పార్టీలు పోటీ పడుతున్న కుట్రలను ప్రజలకు తెలుపలన్నారు. ఈసమావేశంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పూరెల్ల రాజేష్, నియోజకవర్గ కార్యదర్శి మంతెన చందు, రామగుండం నియోజకవర్గం ఇంచార్జ్ జింక ఉదయ్, బీఎస్పీ కమాన్ పూర్ సెక్టర్ అధ్యక్షులు రామ్ షాన్, సీనియర్ నాయకులు ఇరుగురాల సదానందం లు పాల్గొన్నారు.

# ఘనంగా అష్టోత్తర శతఘటభిషేక మహోత్సవం

## ముగియనున్న శ్రీ ఆది వరహ జయంతి ఉత్సవాలు.

**కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహాస్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు గురువారం స్వామివారి అష్టోత్తర శత ఘటాభిషేక మహోత్సవము 108 కలశములతో స్వామివారికి అభిషేకం వేద పండితుల మంచోత్సవాల మధ్య నిర్వహించారు. ఉదయం స్వామి వారి వద్ద సుప్రభాతం నిత్య తిరువారాధన సేవా కాలం నిర్వహించారు అనంతరం నిత్యాభిషేకం గోపూజ కార్యక్రమం కొనసాగించారు. అలాగే చివరి రోజు పూర్ణాహుతి తీర్థ ప్రసాద గోష్టిని నిర్వహించడం జరిగింది. కాగా చివరి రోజు భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామి వారి వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు. కొందరు భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తుల సౌకర్యం కమాన్ పూర్ మరియు గోదావరిఖని టూ టౌన్ గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు సింగరేణి సంస్థ సెక్యూరిటీ వారు బందోబస్తు నిర్వహించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ముందస్తుగా ఆలయ ఈవో కాంతరెడ్డి జాగ్రత్తలు తీసుకున్నారు. వేద పండితులు కలకుంట్ల వరప్రసాద్ రామానుజాచార్యులు ఆధ్వర్యంలో కలశ పూజలను నిర్వహించారు. కాగా ఈ వేడుకలకు గాను గోదావరిఖని ఏ సిపి మడత రమేష్, సింగరేణి సంస్థ ఆర్.జి.3 జిఎం నరేంద్ర సుధాకర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, తోపాటు తెలంగాణ ప్రాంతం నుండి భక్తులు



భారీ సంఖ్యలో హాజరయ్యారు. గురువారంతో గత మూడు రోజులుగా కొనసాగుతున్న స్వామి వారి జయంతి ఉత్సవాలు ముగిస్తాయి.

## హెయిర్ ట్రాన్స్ ప్లాంట్ క్లినిక్‌తో మోసపోయిన వ్యక్తి




**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్:** విఆర్ఎస్ హెయిర్ క్రియేషన్స్ ట్రీట్మెంట్ తో మోసపోయానంటూ టూ టౌన్ పోలీసులను ఆశ్రయించిన బాధితుడు కే.సురేష్ తలపై జట్టు లేని చోట ట్రాన్స్ ప్లాంటేషన్ చేసి హెయిర్ రప్పిస్తామని వచ్చిన ప్రకటనతో కాకినాడ శ్రీనగర్, సీతాపతి స్వప్న సౌధ అపార్ట్మెంట్ లో ఉన్న హెయిర్ క్రియేషన్స్ కి వెళ్ళి కలిసిన బాధితుడు.బాధితుడు సురేష్ తెలిపిన వివరాల ప్రకారం రూ.98000 ప్యాకేజీతో తల రప్పిస్తామని చెప్పి తనవద్ద ఉన్న రూ.10000తో పాటు సదరు కంపెనీ వారే బజాజ్ ఫైనాన్స్ రూ.80000 చేయించి కంపెనీకి జమచేశారని,సుమారు 9నెలల నుంచి ట్రీట్మెంట్ చేస్తామని టెస్టులు చేసుకుని రమ్మని చెబితే ,వెళ్ళిన ప్రతి సారి టెస్టులకు 3నుంచి4వేలు ఖర్చు అయ్యేదని సుమారు 15వేలు ఖర్చు అయ్యిందని బాధితుడు సురేష్ తెలిపారు. ట్రీట్మెంట్ చేస్తామని తలపై ఉన్న జట్టును బార్బర్లతో తీసేసి ట్రీట్మెంట్ చేయకుండా షుగర్, బీపీ ఉందని చెబుతూ తాత్సారం చేయడంతో పోసపోయిన తనకు న్యాయం చేయాలంటూ పోలీసులను ఆశ్రయించానని తనకు న్యాయం చేయాలని బాధితుడు సురేష్ మీడియాకు తెలిపారు.

## గంధం రవి ఆధ్వర్యంలో తోటకు సత్కారం...



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సబార్డినేట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులను మండపేట నియోజకవర్గం వైసిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన రజక సామాజికవర్గం నాయకులు. ఈ సందర్భంగా రాష్ట్ర సేవాదళ్ మాజి వైస్ చైర్మన్ గంధం రవి మాట్లాడుతూ తోట ప్రజా నాయకుడని ప్రజలు మెచ్చే నాయకుడని అందుకే సబార్డినేట్ కమిటీ చైర్మన్ వరించిందని కొనియాడారు. రామచంద్రపురం, మండపేటల్లో మా రజకుల అభివృద్ధి కోసం ఎంతగానో తోడ్పడిన తోట త్రిమూర్తులు కి ఎల్లప్పుడూ మేమంతా అండగా ఉంటామని ముక్తకంఠంతో తెలియపరిచారు. రవితో పాటు పాల్గొన్న రజక సామాజిక వర్గం నాయకులు తోటను దుస్సాలుగా పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## తల్లిపాలు పిల్లలకు దేవుడిచ్చిన వరం

## మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కే. మనమ్మ

**కోరుట్ల :** తల్లిపాలు పిల్లలకు దేవుడిచ్చిన వరం లాంటివి అని మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కే. మనమ్మ అన్నారు. గురువారం కోరుట్ల పట్టణంలోని మాదాపూర్ కాలనీ అంగన్ వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ముందస్తు రాఖీ పౌర్ణమి పండుగ పర్వదిన వేడుకలు నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ కే. మనమ్మ మాట్లాడుతూ తల్లిపాల యొక్క ప్రాముఖ్యత చాటిచెబుతూ తల్లిపాలు ఇవ్వడం వల్ల పిల్లలు చురుగ్గా, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారని, సమాజంలో ప్రేమానురాగాలతో ఎదుగుతారని, జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వల్ల తల్లికి, బిడ్డకు కలిగే లాభాలు, తల్లిపాలు ఇవ్వకపోవడం వల్ల కలిగే నష్టాలు కూడా వివరించారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు అదనపు ఆహారము ఇవ్వడం వల్ల పిల్లలకు జరిగి లాభాలను మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కే. మనమ్మ వివరించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వల్ల తల్లికి, బిడ్డకు ఒక బాండింగ్ పెరుగుతుంది అని తెలిపారు. పిల్లలకు ఇమ్యూనిటీ పవర్ ఐక్యూ ఎక్కువగా తల్లిపాల ముందే లభిస్తాయి పుట్టిన వెంటనే ముర్రిపాలు తప్పకుండా ఇవ్వాలని క్లుప్తంగా వివరించారు. ఆరు నెలల నిండిన పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల గణేశ నవదుర్గ మండలి

## కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**కోరుట్ల :** జిల్లాలోని కోరుట్ల గణేశ నవదుర్గ మండలి ఎన్నికల కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి దగ్గుల నర్సయ్య, సహాయ అధికారులు సంకు అశోక్, కటుకం గంగారాం, భోగ రాజగోపాల్ లు తెలిపారు. అధ్యక్షులుగా కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శిగా వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా మామిడిపల్లి రమేష్, కోశాధికారిగా అడువాల ప్రభాకర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కటుకం గణేష్ మాట్లాడుతూ తనను రెండవసారి అధ్యక్షులుగా ఎన్నుకున్న శాశ్వత సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో ఆలయ అభివృద్ధికి నిర్మాణాత్మక పనులను చేపట్టి సభ్యుల అభిమానాన్ని పొందుతానని ఆయన అన్నారు. సంఘ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి పై ఫేక్ వార్తను

## సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**జగిత్యాల :** మాజీ మంత్రి జీవన్ రెడ్డి పై ఫేక్ వార్తను సృష్టించి వైరల్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని జగిత్యాల పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ప్రెస్ నోట్ ని జగిత్యాల మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గురువారం జగిత్యాల టౌన్ సిఐ కరుణాకర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ నుండి పట్టణ పోలీస్ స్టేషన్ వరకు నాయకులు ర్యాలీ నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎ. జీవన్ రెడ్డి ఆగస్టు 5న విడుదల చేసిన ఒక ప్రెస్ నోట్ సంబంధించిన వార్త ప్రముఖ ఆంగ్ల దినపత్రిక హన్స్ ఇండియా న్యూస్ వెబ్ పేజీలో ప్రచురితం కాగా, కొంతమంది దురుద్దేశ పూర్వకంగా వార్తకు సంబంధం లేని వ్యక్తి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఫోటోను జత చేసి,దురుద్దేశపూర్వకంగా ఫేక్ వార్తను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సీఐ కి వివరించారు. మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పరువుకు భంగం కలిగేలా ఫేక్ వార్తను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న వారిని గుర్తించి, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, మాజీ కౌన్సిలర్స్, సీనియర్ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# మా వద్ద అణు బాంబు లాంటి ఆధారాలున్నాయ్

న్యూఢిల్లీ

కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలకు దిగారు. మహారాష్ట్ర,కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఈసీ అక్రమాలకు పాల్పడిందని, బీజేపీ కోసం ఈసీ ఓట్లను చోరీ చేస్తోందంటూ ఆరోపించారు. ఈ మేరకు బెంగళూరు సెంట్రల్ మహదేవ్‌పూర్ అసెంబ్లీ స్థానంలో సుమారు లక్షకు పైగా నకిలీ ఓట్లు ఉన్నాయని ఆరోపణలు చేశారు. దాన్ని రుజువు చేసేందుకు తమ వద్ద అణు బాంబు లాంటి ఆధారాలున్నాయని ప్రకటించారు. ఓట్ చోరీ పేరిట గురువారం ఢిల్లీ ఇందిరా భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడారు. బీజేపీ కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపిస్తూ సుదీర్ఘంగా ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆ ప్రజెంటేషన్‌లో రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు.


ఒకే ఇంట్లో 80 ఓట్లు ఉన్నట్లు చూపించారు
కొన్ని ఓటర్ ఐడీ కార్డులలో ఇంటి నెంబర్ జీరో ఉంది
నాలుగు పోలింగ్ బూత్‌లలో ఒకరి పేరు ఎలా వస్తుంది ఎన్నికల ఎలక్షన్ డేటాను ఈసీ మాకు ఎందుకు ఇవ్వడం లేదు మహారాష్ట్ర ఎన్నికల పరిణామాలతో బీజేపీతో ఈసీ కుమ్మక్కైందని మాకు అర్థమైంది కర్ణాటక లోక్ సభ ఎన్నికల్లో 16 సీట్లు గెలుస్తామని అంచనా వేశాం. మా అంచనాలు తప్పాయి. కాంగ్రెస్ 9 సీట్లలో గెలిచింది. అసలేం జరిగిందో తెలుసుకునేందుకు స్పెషల్ టీం ఏర్పాటు చేశాం సింగిల్ బెడ్రూం ఇంట్లో 48 ఓట్లు ఎలా వచ్చాయి ఇంటి నెంబర్ '0' తో వంద ఓట్లున్నాయి బెంగళూరు సెంట్రల్ సహా ఏడు ఎంపీ స్థానాల్ని అనూహ్యంగా ఓడిపోయాం

**మహదేవ్‌పూర్‌లో లక్ష ఓట్ల చోరీ జరిగింది**

ఎన్నికల్లో చోరీ జరిగిందని మహారాష్ట్ర ఎన్నికలతో మాకు క్లారిటీ వచ్చింది
బెంగళూరు సెంట్రల్ మహదేవ్‌పూర్ అసెంబ్లీ స్థానంపై పరిశోధన చేశాం
మహదేవ్‌పూర్‌లో లక్ష ఓట్ల చోరీ జరిగింది
మహదేవ్ పూర్‌లో ఒకే అడ్రస్‌తో 10వేలకు పైగా ఓటరు కార్డులున్నాయి.
ఓటరు కార్డు మీద పదివేల ఓట్లు పడ్డాయి
మహదేవ్‌పూర్‌లో బీజేపీ 1,14,046 మెజారిటీ వచ్చింది
మహదేవ్‌పూర్‌లో 40వేలకు పైగా ఓటర్లకు ఫేక్ ఐడీ కార్డులున్నాయి

**అలాంటి ఓట్లు వేలల్లోనే..**

బీహార్ ఓట్ల తొలగింపుపై ఈసీ సమాధానం చెప్పాలి
కర్ణాటకలోనూ అక్రమాలు జరిగాయి
ఒకే పేరు, ఒకే ఫొటో, ఒకే అడ్రస్ ఉన్న వ్యక్తికి వేర్వేరు రాష్ట్రాల్లో ఓటు హక్కు ఉంది



ఇలాంటి ఓట్లు వేలల్లో ఉన్నాయి
ఇంటి నెంబర్ 0తోనూ వందల ఓట్లు ఉన్నాయి
సింగిల్ బెడ్రూల్ ఇంటికి 48 ఓట్లు ఉన్నాయి
ఈసీకి వ్యతిరేకంగా మా దగ్గర ఆటంబాంబ్ లాంటి ఆధారాలున్నాయి
మహారాష్ట్ర ఫలితాలపైనా అనుమానాలు
మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై అనుమానాలు ఉన్నాయి
మహారాష్ట్ర ఎన్నికల్లో ఈసీ అక్రమాలకు పాల్పడింది
జనాభా కంటే ఓట్లు ఎక్కువగా ఉన్నాయి
పోలింగ్‌నాడు సాయంత్రం 5 గంటల తర్వాత మహారాష్ట్రలో భారీగా ఓటింగ్ జరిగింది
పోలింగ్ కేంద్రాల్లో జనం లేరు.. అయినా ఎలా సాధ్యమైంది?
మహారాష్ట్ర ఓటర్ జాబితాలో ఫేక్ ఓటర్లను చేర్చారా?
కాంగ్రెస్ ప్రశ్నలకు ఈసీ సరైన సమాధానాలు ఇవ్వడం లేదు
ఈసీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ వద్ద ఆటం బాంబ్ లాంటి ఆధారాలు ఉన్నాయి
పోలింగ్ కేంద్రాల్లో జనం లేరు.. కానీ ఓటింగ్ శాతం భారీగా పెరిగింది
అంచనాలకు అందని ఫలితాలు.. ఎలా?
బీహార్‌లో లక్షల మంది ఓటర్లను తొలగించారు.
ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణపై అనుమానాలు ఉన్నాయి
ఇటీవల జరిగిన రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలపై అధ్యయనం చేశాం హర్యానా, మధ్యప్రదేశ్‌లో అంచనాలకు భిన్నంగా ఫలితాలు వచ్చాయి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపైనా అనుమానాలు ఉన్నాయి ప్రభుత్వ వ్యతిరేకత ఉన్న చోట కూడా బీజేపీకి మాత్రమే ఇమ్యూనిటీ వస్తోంది ఎగ్జిట్ పోల్స్ అంచనాలు కూడా తప్పుతున్నాయి
అంచనాలకు అందని ఫలితాలు వస్తున్నాయి

**కాంగ్రెస్ ప్రశ్నలకు ఈసీ సరైన సమాధానాలు ఇవ్వడం లేదు**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే. అనంతరం ముసాయిదా ఓటరు జాబితాను ఈసీ విడుదల చేసింది. అయితే, ఈ ప్రక్రియను ముందు నుంచీ వ్యతిరేకిస్తోన్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలే చేశారు. రాష్ట్ర స్థాయి నుంచి ఓట్ల చౌర్యం జరుగుతోందని మేం ఎప్పటినుంచో అనుమానిస్తున్నాం. మధ్యప్రదేశ్, మహారాష్ట్రతో పాటు లోక్‌సభలో ఎన్నికల్లోనూ అక్రమాలు జరిగాయి. ఓటరు సవరణ చేపట్టి కోట్లాది మంది కొత్త ఓటర్లను అదనంగా చేరుస్తున్నారు. దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేస్తే.. ఈసీ గురించి బయటపడింది. ఆరు నెలల పాటు మేం సొంతంగా దర్యాప్తు జరిపి ఆటమ్ బాంబు లాంటి ఆధారాలను గుర్తించాం. ఆ బాంబు పేలిన రోజు ఎన్నికల సంఘం దాక్కోవడానికి అవకాశమే ఉండదు ఇది దేశ ద్రోహం కంటే తక్కువేం కాదు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఏ ఒక్కరినీ మేం వదిలిపెట్టేది లేదు. అధికారులు రిటైర్ అయినా.. ఎక్కడ దాక్కొన్నా మేం కనిపెడతాం అని హెచ్చరించారాయన. అయితే ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండిస్తోంది.

## మాకు మా దేశాల ప్రయోజనాలే ముఖ్యం

# అమెరికాకు తేల్చి చెప్పిన భారత్

న్యూఢిల్లీ : భారత్ –అమెరికా సంబంధాలు మరింత దిగజారే సూచనలు కనిపిస్తున్నాయి. యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలతో భారత్ రగిలిపోతోంది. బయటకు అంత ఘాటుగా స్పందించకపోయినప్పటికీ లోలోపల చాలానే కోపం చాలానే ఉందని అర్థమవుతోంది. భారత్‌పై టారిఫ్‌ను మొదట పాతిక శాతంతో మొదలు పెట్టిన ట్రంప్ దాన్ని ఇప్పుడు 50 శాతానికి తీసుకెళ్లారు. దీనిపై సోషల్ మీడియా వేదికలపై మాత్రమే స్పందిస్తున్న భారత్ ప్రభుత్వం నేరుగా ఎక్కడా బహిరంగ వేదికలపై స్పందించడం లేదు. అయితే ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తొలిసారి ఈ అంశంపై పరోక్షంగా స్పందించారు. ట్రంప్ పేరును ప్రస్తావించకుండా రియాక్ట్ అయ్యారు. రైతులే తమకు మొదటి ప్రాధాన్యత అని ప్రధాన మంత్రి మోదీ గురువారం అన్నారు. రైతుల సమస్యలపై రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.వాస్తవానికి, భారతదేశ హరిత విప్లవం పితామహుడు ప్రొఫెసర్ ఎంఎస్ స్వామినాథన్ 100వ జయంతి సందర్భం గా జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. న్యూఢిల్లీలో ఎంఎస్ స్వామినాథన్ శతాబ్ది అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ, "మా రైతులకు సంబంధించిన ప్రయోజనాలకు మేము అత్యధిక ప్రాధాన్యతనిస్తాము. భారతదేశం తన రైతులు, పశుపోషకులు, మత్స్యకారుల ప్రయోజనాల విషయంలో ఎప్పటికీ రాజీపడదు." అని అన్నారు.ప్రధాని మోదీ మాట్లాడుతూ, "రైతుల ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. దీని కోసం నేను మూల్యం చెల్లించాల్సి వస్తుందని నాకు తెలుసు. రైతులు, పశుపోషకుల సంక్షేమం కోసం మేము



అన్ని ప్రయ త్నాలు చేస్తాము. వారి ప్రయోజనాల విషయంలో రాజీపడ బోము. రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయంపై ఖర్చు తగ్గించడం, ఆదాయానికి కొత్త మార్గాలు అన్వేషించడం వంటి లక్ష్యాలపై మేము నిరంతరం పని చేస్తున్నాం. మా ప్రభుత్వం రైతుల శక్తిని దేశ పురోగతికి ప్రధాన వనరుగా భావించింది."భారత్, అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందంపై చాలా కాలంగా చర్చలు జరుగుతున్నా యి, కానీ ఇది ఇంకా ఖరారు కాలేదు. అమెరికా వ్యవసా యం, పాడి పరిశ్రమపై ఒప్పందం చేసుకోవాలని కోరుకుం టోంది. ఒత్తిడి కూడా చేస్తోంది, కాని భారత్ దీనికి సిద్ధంగా లేదు. ఇప్పుడు అమెరికా రష్యా పేరుతో సుంకాన్ని పెంచింది. రష్యా నుంచి భారత్ చమురు కొనడం ట్రంప్‌కు నచ్చలేదు. ట్రంప్ దీనిపై అభ్యంతరం కూడా వ్యక్తం చేశారు. ట్రంప్ మొదట సుంకాన్ని పెంచుతామని బెదిరించారు.ఇప్పుడు బుధవారం (ఆగస్టు 6)న ఈ మేరకు సంతకం చేశారు.

# కాల్పుల మోతతో నిద్రపట్టట్లేదు.. ఆహారం నిండుకుంది

శ్రీనగర్

జమ్ముకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ గురువారం నాటికి ఏడవ రోజుకు చేరుకున్నది. ఈ నేపథ్యంలో ఎన్‌కౌంటర్ ప్రాంతానికి సమీపంలో ఉన్న అఖల్ గ్రామస్తులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిరంతర కాల్పులు, బాంబుల మోత కారణంగా మహిళలు, వృద్ధులు, పిల్లలు భయభ్రాంతులకు గురవుతు న్నారని, రాత్రివేళ తాము నిద్రపోలేకపోతున్నామని, రేషన్ కూడా నిండుకున్నదని, తాగు నీరు లేదని వాపోయారు. కాగా, నంబర్‌దార్, చౌకీదార్ వంటి గ్రామ అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. నంబర్‌దార్ తన ఇంట్లోని రేషన్ కూడా ప్రజలకు ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. అయితే ప్రస్తుతం ఆయన కూడా ఆహారం కొరత ఎదుర్కొంటున్నాడని చెప్పారు. ఈ నేపథ్యంలో రేషన్ కొరతను పరిష్కరించాలని, గ్రామస్తులకు తాగునీరు, మందులు అందించాలని గ్రామ అధికారి షేక్ మెహబూబ్ ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఎన్‌కౌంటర్ ప్రాంతం నుంచి సురక్షిత ప్రాంతానికి తమను తరలించాలని అఖల్ గ్రామస్తులు కోరుతున్నారు.



## ప్రధాని మోదీ, జేపీ నడ్డాలదే బాధ్యత

ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఖరారు చేసే అధికారాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాకు అప్పగిస్తూ నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ నిర్ణయం తీసుకుంది. కూటమి పక్షాలన్నీ ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. బీజేపీతో పాటు మిత్రపక్షాల నాయకులు పార్లమెంటు కాంప్లెక్సులో సమావేశం నిర్వహించారు. కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా, జేపీ నడ్డా, టీడీపీ నుంచి లావు శ్రీకృష్ణదేవరాయలు, జేడీయూతో పాటు శివసేన, ఎల్?జేపీ పార్టీల నేతలు ఆ సమావేశానికి హాజరయ్యారు. రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. అందులో అధికార పార్టీ తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఎంపిక చేసే అధికారం మోదీ, నడ్డాకు ఇస్తూ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు రంగం సిద్ధమైంది. గురువారం నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఈ ఎన్నిక సెప్టెంబర్ 9న జరగనుంది. అదే రోజు ఓట్ల లెక్కింపు ఉంటుంది. నామినేషన్లు దాఖలు చేయడానికి ఆగస్టు 21ని చివరి తేదీగా ఉంది. అలాగే ఆగస్టు 22న నామినేషన్ పత్రాలను పరిశీలిస్తారు. ఇక ఉపరాష్ట్రపతి ఎన్నిక నిర్వహణకుగాను రిటర్నింగ్ అధికారిగా రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీ ఇటీవల నియమితులయ్యారు. న్యాయ మంత్రిత్వశాఖను సంప్రదించడంతో పాటు రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ సమ్మతి మేరకు ఈసీ నిర్ణయం తీసుకుంది. రాజ్యసభ సెక్రటేరియట్ జాయింట్ సెక్రటరీ గరిమా జైన్, సెక్రటేరియట్ డైరెక్టర్ విజయ్ కుమార్ సహాయ రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరిస్తారు. మరోవైపు ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ఎలక్టోరల్ కాలేజీ జాబితా ఖరారైనట్టు ఈసీ ఇటీవల ప్రకటించింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన మొదటి రోజే మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్?ఖడ్ అనూహ్యంగా పదవికి రాజీనామా చేశారు. రెండేళ్ల పదవీ కాలం ఉన్నప్పటికీ ధన్?ఖడ్ ముందుగానే వైదొలిగారు. అనారోగ్య కారణాలతో తప్పుకుంటున్నట్లు రాష్ట్రపతికి లేఖ రాసిన ఆయన తక్షణమే రాజీనామా అమల్లోకి వచ్చేలా చూడాలని కోరారు. ధన్‌ఖడ్ రాజీనామాను రాష్ట్రపతి ఆమోదం లభించగా ఈసీ ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల చేసింది.

## భారత్‌కు అమూల్యమైన రత్నం ఎంఎస్ స్వామినాథన్

భారతదేశ వ్యవసాయ రంగానికి దివంగత వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ చేసిన కృషిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. స్వామినాథన్ మన దేశానికి ఓ రత్నం లాంటి వారని కొనియాడారు. స్వామినాథన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ మేరకు మాట్లాడారు.

'కొంతమంది వ్యక్తుల సహకారాలు ఒక యుగానికి లేదా ప్రాంతానికి మాత్రమే పరిమితం కావు. ప్రొఫెసర్ ఎంఎస్ స్వామినాథన్ కూడా అలాంటి గొప్ప శాస్త్రవేత్త. ఆయన భారతమాతకు నిజమైన పుత్రుడు. ఆయన విజ్ఞానాన్ని ప్రజాసేవకు మాధ్యమంగా మార్చారు. దేశ ఆహార భద్రతను తన జీవిత లక్ష్యంగా చేసుకున్నారు. ప్రొఫెసర్ స్వామినాథన్‌ను కలవడం నాకు ఒక విలువైన అనుభవంగా నిలిచింది. ఆయన ఎప్పుడూ సైన్స్ అనేది కేవలం ఆవిష్కరణ కోసమే కాదని, అందరికీ అందించడానికి కావాలని చెబుతుంటారు. ఆయన తన పనితో దీన్ని నిరూపించారు. ఆయన ఆలోచనలు నేటి వ్యవసాయ రంగంలో కూడా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆయన నిజంగా భారత్?కు ఓ రత్నం లాంటి వారు. ప్రొఫెసర్ స్వామినాథన్‌కు భారత్ రత్న పురస్కారంతో సత్కరించే అవకాశం మా ప్రభుత్వానికి లభించడం గౌరవంగా భావిస్తున్నాం' అని మోదీ పేర్కొన్నారు.

గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రొఫెసర్ స్వామినాథన్‌తో ఉన్న అనుబంధం గురించి ప్రధాని మోదీ తెలిపారు. 'స్వామినాథన్‌తో నా అనుబంధం చాలా ఏళ్ల కిందటే మొదలైంది. అప్పట్లో గుజరాత్‌లో కరువు, తుపాను కారణంగా వ్యవసాయం గణనీయమైన సంక్షోభాన్ని ఎదుర్కొంది. కచ్ ప్రాంతంలో ఎడారి విస్తరిస్తోంది. అప్పట్లో మేం సాయిల్ హెల్త్ కార్డ్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం. ఈ విషయంలో స్వామినాథన్ గారు చాలా ఆసక్తి చూపించి మాకు బహిరంగంగా సూచనలు ఇచ్చారు. అలాగే మార్గనిర్దేశం చేశారు. ఆయన సహకారంతోనే అద్భుతమైన విజయాన్ని సాధించగలిగాం' అని తెలిపారు.

బయో హ్యాపీనెస్‌కు పునాది మోదీ

బయో–హ్యాపీనెస్ అనే పదాన్ని రూపొందించడంలో డాక్టర్ స్వామినాథన్ సహకారాన్ని ప్రధాని మోదీ. నేడు ప్రపంచవ్యాప్తంగా జీవవైవిధ్యం గురించి చర్చలు జరుగుతున్నాయని, రక్షించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని మోదీ అన్నారు. కానీ స్వామినాథన్ ఒక అడుగు ముందుకు వేసి బయో–హ్యాపీనెస్ అనే భావనను సమాజానికి అందించారని చెప్పారు. జీవవైవిధ్యం శక్తితో స్థానిక ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకురాగలమని డాక్టర్ స్వామినాథన్ నమ్మేవారని తెలిపారు.

## ఓట్ల చోరీపై పోరాడేందుకు పిలుపు



కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నివాసంలో గురువారం రాత్రి జరిగిన విందు సమావేశానికి ఇండియా కూటమికి చెందిన 25 పార్టీలకు చెందిన నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా బిహార్? ఓటర్ల జాబితా సవణతో పాటు బీజేపీ–ఈసీ ఓటు చోరీ మోడల్?పై తీవ్ర స్థాయిలో వ్యతిరేకతను వ్యక్తం చేశఆరు. ఐక్యంగా పోరాడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో ఎన్నికల కమిషన్ ద్వారా బీజేపీ చేస్తున్న ఓటు చోరి మోడల్ గురించి రాహుల్ గాంధీ ఒక ప్రజెంటేషన్ ఇచ్చారు. ఎన్నికల కమిషన్, బీజేపీ కలిసి ఎలా రిగ్గింగ్ చేస్తున్నాయో వివరించినట్లు కాంగ్రెస్ ఎక్స్?లో పోస్ట్? చేసింది. ఎన్నికల మోసాలను వ్యతిరేకిస్తూ ఐక్యతగా పోరాటానికి సిద్ధమయ్యామని తెలిపింది. అలాగే ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత మనపై ఉందని చెప్పింది. అలాగే రాహుల్ గాంధీ కూడా బీజేపీ–ఈసీ ఓట చోరి గురించి ఇండియా కూటమి నేతలకు వివరించినట్లు చెప్పారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున సోనియా, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, హిమాచల్ సీఎం సుఖవీందర్ సింగ్ సుఖూ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ప్రియాంకా గాంధీ, జైరాం రమేశ్ తదితరులు పాల్గొన్నారు. వారితో పాటు ఎన్?సీపీ–ఎస్ చీఫ్ శరద్ పవార్, నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూఖ్ అబ్దుల్లా, పీడీపీకి చెందిన మెహబూబా ముఫ్తీ, ఎస్?పికి చెందిన అఖిలేశ్ యాదవ్, ఆర్?జేడీ నేత తేజస్వి యాదవ్, టీఎంసీ నేత చెందిన అభిషేక్ బెనర్జీ, శివసేన (%ఖదీ%) చీఫ్ ఉద్ధవ్ థాకరే, డీఎంకే నేత తిరుచ్చి శివ, టీఆర్ బాలు, సీపీఐఎం నేత ఎంఏ బేబీ, సీపీఐ %ణ% రాజా, ఎంఎన్?ఎమ్ చీఫ్ కమల్ హాసన్ ఉన్నారు. ఇప్పటి వరకూ జరిగిన వాటిల్లో అత్యంత విజయవంతమైన సమావేశమని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు. రాహుల్ గాంధీ ప్రజెంటేషన్ చూసిన ప్రతి నాయకుడూ ప్రజాస్వామ్యాన్ని ఎలా దారుణంగా హింసిస్తున్నారో చూసి షాక్ అయ్యారని అన్నారు. దేశానికి తక్షణమే డిజిటల్ ఓటర్ లిస్ట్ అవసరం ఉందని స్పష్టం చేశారు. పార్లమెంటులో ఇండియా కూటమి ఏకతాటిపై ఎలా నిలబడిందో, అదే ఐక్యత ఈ సమావేశంలోనూ కనిపించిందని మరో నేత అన్నారు. ప్రజాస్వామ్య రక్షణకు ప్రతి నాయకుడూ సిద్ధంగా ఉన్నారని

# రోజు 30 నిమిషాలు వాకింగ్ చేస్తున్నారా?



వ్యాయామం చేయలేకపోయినా, పరుగెత్తకపోయినా కొన్ని నిమిషాలు నడవడం వల్ల మేలు జరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. నడకకు ఎక్కువ శ్రమ లేదా సమయం అవసరం లేదు. నడక మన శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా మన మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది.. ఆధునిక జీవనశైలి, చెడు ఆహారపు అలవాట్ల కారణంగా మన ఆరోగ్యం అనేక విధాలుగా ప్రభావితమవుతుంది. దీని కారణంగా పిల్లలు చిన్నతనం నుండి తరచుగా అనారోగ్యానికి గురవుతున్నారు. వీటిలో గుండె సంబంధిత సమస్యలు ఉన్నాయి. తదనంతరం కడుపునొప్పి, ఫ్యాటీ లివర్, శరీరంలో యూరిక్ యాసిడ్ పెరగడం, ఊబకాయం వంటి సమస్యలు కూడా వస్తాయి. ఈరోజుల్లో పని భారం వల్ల చాలా మంది ఇంటి బయట ఎక్కడికీ వెళ్లడం లేదు. అందువల్ల శరీరాన్ని చురుకుగా ఉంచాలనే కోరిక ఉండదు. వ్యాయామం చేయలేకపోయినా, పరుగెత్తకపోయినా కొన్ని నిమిషాలు నడవడం వల్ల మేలు జరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. నడకకు ఎక్కువ శ్రమ లేదా సమయం అవసరం లేదు. నడక మన శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా మన మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది.

బరువు తగ్గడం: జిమ్‌కి వెళ్లి బరువులు ఎత్తలేకపోయినా.. ప్రతిరోజూ కొన్ని నిమిషాలు నడవడం వల్ల బరువు అదుపులో ఉంటుంది. అందువలన మన శరీరంలోని అదనపు కొవ్వు తగ్గుతుంది. శరీర బరువు కూడా తగ్గుతుంది. నడక మన జీవక్రియను పెంచడం ద్వారా మన జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యం: రోజూ 30 నిమిషాల పాటు నడవడం వల్ల పక్షవాతం, అధిక రక్తపోటు, టైప్ 2 మధుమేహం, గుండె జబ్బులు మొదలైన అనేక వ్యాధుల నుండి మనల్ని రక్షించుకోవచ్చు. అలాగే నడక గుండెకు రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. అలాగే దయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఎముకలను బలపరుస్తుంది: ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు నడవడం వల్ల మన ఎముకలు దృఢంగా మారడంతో పాటు కండరాలు బలపడతాయి. కండరాల తిమ్మిరి, ఎముకల నొప్పులు, కీళ్లనొప్పులు వంటి సమస్యలకు నివారణలు లేవు. కానీ రోజూ వాకింగ్ చేయడం వల్ల దీన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చు. కీళ్ల నొప్పులతో బాధపడేవారు వైద్యుల సలహా మేరకు రోజూ నడవాలి.

శక్తి స్థాయి: నడక వల్ల శరీరంలో శక్తి పెరుగుతుంది. రోజువారీ జీవితంలో అల్పాహారం తర్వాత పనికి వెళ్లడం, రొటీన్ పని చేసి నిద్రపోవడం చాలా అనర్థాలను తెస్తుంది. అందువలన శరీరం నిష్క్రియాత్మకత మిమ్మల్ని శక్తిని కోల్పోయేలా చేస్తుంది. దీనికి విరుద్ధంగా ఇది నడకకు శక్తినివ్వడమే కాకుండా ఉల్లాసాన్ని కూడా ఇస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: వైరల్ ఫ్లూతో సహా తరచుగా వ్యాధులతో బాధపడేవారిలో రోగనిరోధక శక్తి బలహీనంగా ఉందని దీని అర్థం. ఒక వ్యక్తి నిరంతరం బలహీనమైన రోగనిరోధక వ్యవస్థతో బాధపడుతుంటే, అది వారికి క్యాన్సర్ వచ్చే అవకాశాలను పెంచుతుంది. అలా ప్రతిరోజూ కొన్ని నిమిషాలు నడవడం వల్ల మన రోగనిరోధక శక్తిని బలోపేతం చేసుకోవచ్చు.మధుమేహం: రోజూ ఉదయం కనీసం 30 నిమిషాల పాటు నడవడం మధుమేహ వ్యాధిగ్రస్తులకు మేలు చేస్తుంది. మీకు డయాబెటిక్ ఉన్నప్పటికీ మంచి ఆహారాన్ని తీసుకోవడం వల్ల మీ రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవచ్చు.రక్తపోటు: అధిక రక్తపోటుతో బాధపడే వారు ప్రతిరోజూ ఉదయం 30 నిమిషాల పాటు నడవడం ఎంతో మేలంటున్నారు నిపుణులు. ఇది రక్తపోటును అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది: ఇతర రకాల వ్యాయామాల మాదిరిగా కాకుండా, నడక మానసిక ఆరోగ్యానికి మంచిది. రోజూ వాకింగ్ చేయడం వల్ల మీ మనసుకు విశ్రాంతినిచ్చి ఒత్తిడిని తగ్గించుకోవచ్చు.

# విటమిన్ బి12 లోపిస్తే ఇంత డేంజరా?




మన శరీరానికి కావల్సిన ముఖ్యమైన పోషకాల్లో విటమిన్ బి12 కూడా ఒకటి. ఇది మన శరీరంలో అనేక విధులను నిర్వహిస్తుంది. ఎర్ర రక్త కణాల తయారీకి, నాడీ మండల వ్యవస్థకు, శరీరంలో శక్తి స్థాయిలకు మనకు విటమిన్ బి12 అవసరం అవుతుంది. ఈ విటమిన్ లోపిస్తే శరీరంలో కొన్ని హెచ్చరిక సంకేతాలు కనిపిస్తాయి. వాటిని నిర్లక్ష్యం చేయవద్దని నిపుణులు సూచిస్తున్నారు. విటమిన్ బి12 లోపం ఉన్నట్లయితే తిమ్మిర్ల సమస్య ఎక్కువగా ఉంటుంది. తిమ్మిరి ఎక్కడం, సూదులతో పొడిచినట్లుగా అనిపించడం లాంటివి జరుగుతాయి. విటమిన్ బి12 లెవెల్స్ తక్కువగా ఉన్నట్లయితే జ్ఞాపకశక్తి తగ్గిపోతుంది. ఏకాగ్రత కోల్పోతారు. డిమెన్షియాకు కూడా దారి తీస్తుంది. విటమిన్ బి12 లోపం ఉన్నట్లయితే హార్ట్ బీట్ విషయంలో ఇబ్బందులు కలుగుతాయి. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉంటుంది ఆక్సిజన్ రవాణా తగ్గిపోవడం వల్ల ఇలా జరుగుతుంది. విటమిన్ బి12 లోపం ఉంటే ముఖం పాలిపోతుంది. పచ్చకామెర్లు వచ్చినట్లుగా చర్మం మారిపోతుంది. అలాంటప్పుడు కూడా ఒకసారి డాక్టర్‌ను కలిసి చికిత్స తీసుకోవడం ఉత్తమం..విటమిన్ బి12 ఒంట్లో తక్కువగా ఉన్నట్లయితే నీరసం, బలహీనత వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఎనర్జీ కూడా తగ్గిపోతుంది.విటమిన్ బి12 లోపం ఉంటే మూడ్ స్వింగ్స్, చికాకుతో పాటుగా డిప్రెషన్ సమస్యను కూడా ఎదుర్కోవాల్సి ఉంటుంది. నోటిలో అల్సర్లు రావడం కూడా విటమిన్ బి12 లోపానికి కారణం. అలాంటప్పుడు కూడా డాక్టర్‌ను కలిసి మెడికేషన్ తీసుకోవడం మంచిది. విటమిన్ బి12 లోపం ఉన్నట్లయితే నడవడానికి ఇబ్బందిగా ఉండడం, పదేపదే పడిపోవడం, సరిగ్గా బాడీ బ్యాలెన్స్ చేసుకోలేకపోవడం వంటి ఇబ్బందులు వస్తాయి. శాకాహారులకి, వృద్ధులకి విటమిన్ బి12 లోపం ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. బి12 ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలని, అవసరమైన మెడిటేషన్ చేస్తే సమస్య రాకుండా కాపాడుకోవచ్చు. అరికాళ్లు, చేతుల్లో మండుతున్నట్లు అనిపిస్తే అది విటమిన్ దీ12 లోపానికి సూచిక కావచ్చునని నిపుణులు చెబుతున్నారు. బి12 లోపంతో నరాల పనితీరు కూడా బలహీనపడుతుంది. తగినంత విశ్రాంతి తీసుకున్నా అలసటగా ఉండటం, బలహీనత, శ్వాస ఆడకపోవడం, తల తిరగడం, కళ్లు తిరగడం, చర్మం పాలిపోవడం, గుండెదడ, జీర్ణ సమస్యలు, ఏకాగ్రత లేకపోవటం లాంటి ఇతర లక్షణాలు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

# ఇప్పుడే జాగ్రత్త పడకపోతే మూడిందే..



దేశానికి వెన్నుముకగా ఉండాల్సిన యువత అనారోగ్య సమస్యలతో బాధపడే ప్రమాదం ఉంది. బయట షాపుల్లో కొనుక్కుని తినే చిప్స్ లాంటి జంక్ ఫుడ్స్ ప్యాకెట్ ఫుడ్స్ మీద సాల్ట్ షుగర్ ఫ్యాట్ ఇండికేషన్స్ ముద్రించాలనేది ప్రభుత్వం అబ్జర్వేషన్ లో ఉంది. ఏకంగా ప్రధాని మోదీనే భారత దేశంలో ఫ్యాట్ అధికంగా వినియోగంలో ఉంది మీరు తీసుకునే ఫ్యాట్‌లో 10% తగ్గించండి అని సూచన చేశారు. టీవీ9 తో నేషనల్ ఇన్సిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ సీనియర్ సైంటిస్ట్ సుబ్బారావు మాట్లాడారు. దేశవ్యాప్తంగా జరిగిన రీసెర్చ్ లో ఒబేసిటీ ఉబకాయం చాలా ఫాస్ట్ గా పెరుగుతున్నట్టుగా అధ్యయనాలు తేల్చాయి. లైఫ్ స్టైల్ లో మార్పు, శారీరక శ్రమ తగ్గిపోవడం, స్ట్రెస్ పెరగటం, నిద్రలేమి, అధికంగా మొబైల్ వినియోగం లాంటి కారణాలు అధికమయ్యాయి. షుగరు సాల్ట్ ఫ్యాట్ అధిక మోతాదులో తీసుకోవటం ఒబెసిటీకి కారణం. అందుకనే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో షుగర్ సాల్ట్ ఫ్యాట్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచన చేయటం జరిగింది. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ గైడ్‌లైన్స్ ప్రకారం ప్రతిరోజు 5 టీ స్పూన్స్ అంటే 25 గ్రాముల షుగర్ తీసుకోవచ్చు. అసలు షుగర్‌ను పూర్తిగా అవైడ్ చేస్తే చాలా మంచిది. షుగర్ కు బదులుగా తాటి బెల్లం, బెల్లం, తేనె బెటర్ అనుకుంటాం కానీ షుగర్ ఎంత ప్రమాదమో అవి కూడా అంతే స్థాయిలో ప్రమాదం. 100 గ్రాముల చాక్లెట్స్ లో 11 టీ స్పూన్స్, అదే 100 గ్రాముల గులాబ్ జామ్ లో 11 టీ స్పూన్స్ షుగర్ ఉంటుంది. 100 గ్రాముల జిలేబిలో 8 టీ స్పూన్లు 100 ఎంఎల్ కూల్డ్రింక్ లో ఆరు టీ స్పూన్ల షుగర్ బాడీ లోకి వెళ్తుంది. ఇది పరిమిత స్థాయి కంటే కచ్చితంగా అధిక మోతాదు. పిజ్జా, పేస్ట్రీ, కుకీస్, బ్రెడ్, చీజ్, సమోసా , మయోనీస్ వీటన్నింటిలో ఫ్యాట్ అధిక మోతాదులో ఉంటుంది ఒక మనిషి సగటున 30 గ్రాములకు మించిన ఆయిల్ ఇంటెక్ తీసుకోకూడదు. హై షుగర్ ఫ్యాక్ సాల్ట్ ఇవన్నీ ఒక ఫుడ్ ను రుచికరంగా తయారు చేస్తాయి కానీ ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి ఇండస్ట్రియల్ లెవెల్లో ప్యాక్డ్ ఫుడ్ తయారు చేస్తున్నప్పుడు రుచి కోసం వీటన్నిటిని ఎక్కువ మోతాదులో వాడుతారు ఇది ప్రమాదకరం. ఇప్పుడు జాగ్రత్త పడకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవు. భవిష్యత్తులో రక్త పోటు మధుమేహం ఒబేసిటీ క్యాన్సర్ గుండెజబ్బు సమస్యలతో దేశం బాధపడే పరిస్థితులు ఉంటాయి. గత 30 ఏళ్లలో లలో అండర్ న్యూట్రిషన్ సమస్య నుంచి ఓవర్ న్యూట్రిషన్ సమస్యకు పరిస్థితులు మారుతున్నాయి ఒబెసిటీ సమస్యలతో వ్యక్తిగత అభివృద్ధితోపాటు దేశ అభివృద్ధి కూడా కుంటుపడే ప్రమాదముంది..

# టీ తాగడం ఆ రోగ్యానికి మంచిదేనా?



టీ ఎవరు తాగరు చెప్పండి. చాలా మంది ఎంతో ఇష్టంగా ప్రతి రోజూ టీ తాగుతుంటారు. ఇక టీ తాగడం వలన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ కొన్ని సార్లు దీని వలన దుష్ప్రభావాలు ఎక్కువగా ఉంటాయని చెబుతారు. ముఖ్యంగా కొన్నిరకాల అనారోగ్య సమస్యలతో బాధపడే వారు అస్సలే టీ తాగకూడదు అంటారు. టీ ఎవరు తాగరు చెప్పండి. చాలా మంది ఎంతో ఇష్టంగా ప్రతి రోజూ టీ తాగుతుంటారు. ఇక టీ తాగడం వలన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ కొన్ని సార్లు దీని వలన దుష్ప్రభావాలు ఎక్కువగా ఉంటాయని చెబుతారు. ముఖ్యంగా కొన్నిరకాల అనారోగ్య సమస్యలతో బాధపడే వారు అస్సలే టీ తాగకూడదు అంటారు. బీపీ ఉన్న వారు టీ తాగడం ఆరోగ్యానికి అస్సలే మంచిది కాదు అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే? టీలో కెఫీన్ ఎక్కువగా ఉంటుంది. అందువలన దీనిని ప్రతి రోజూ తినడం వలన ఇది రక్తపోటును పెంచడమే కాకుండా, ఇది శరీరంపై కూడా తీవ్ర ప్రభావం చూపిస్తుందంట. బీపీ ఉన్న వారు టీని అతిగా అస్సలే తీసుకోకూడదంట. దీని వలన రక్తపోటు పెరిగే ప్రమాదం ఉంటుందంట. అయితే కొంత మందికి టీ మానెయ్యడం కూడా ఓ సవాలు లాంటిదే. అందుకే ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారంటే? బీపీ సమస్యతో బాధపడేవారు రోజుకు ఒక కప్పుకు మించి టీని తీసుకోకూడదు. రోజుకు ఒక కప్పు టీ తాగడం వలన ఆరోగ్యానికి ఎలాంటి ప్రమాదం ఉండదని సూచిస్తున్నారు. ఇక కొందరు ఉదయం లేచిన వెంటన పరగడుపున టీ తీసుకుంటారు. అయితే ఇది అస్సలే ఆరోగ్యానికి మంచిది కాదంట. దీని వలన గుండెల్లో మంట, ఎసిడిటీ సమస్యలు వస్తుంటాయి. అందుకే ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారంటే? బీపీ సమస్యతో బాధపడేవారు రోజుకు ఒక కప్పుకు మించి టీని తీసుకోకూడదు. రోజుకు ఒక కప్పు టీ తాగడం వలన ఆరోగ్యానికి ఎలాంటి ప్రమాదం ఉండదని సూచిస్తున్నారు. ఇక కొందరు ఉదయం లేచిన వెంటన పరగడుపున టీ తీసుకుంటారు. అయితే ఇది అస్సలే ఆరోగ్యానికి మంచిది కాదంట. దీని వలన గుండెల్లో మంట, ఎసిడిటీ సమస్యలు వస్తుంటాయి.

# గోవాలో జరిగిన ఓబీసీ మహాసభలకు హాజరైన శేఖర్ సగర






**గోవా, ఆగస్టు 7 :** గోవాలో గురువారం జరిగిన జాతీయ ఓబీసీ 10వ మహాసభకు తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర హాజరయ్యారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర బిసి కుల సంఘాల జేఏసీ ఛైర్మన్ కుందారపు గణేశాచారి, కో–ఛైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బిసి మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బర్ల మణిమంజరి సగర, బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మ తదితరులు పాల్గొన్నారు.






# ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

## టియుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రఘునందన్ రెడ్డి....

**శంకర్ పల్లి ఆగస్టు 07 :** తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టియుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టియుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రమోషన్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలల బలోపేతం కొరకు 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేసి ఇదే కౌన్సిలింగ్ లో భర్తీ చేయాలన్నారు. మ్యూచువల్ బదిలీ పొందిన ఉపాధ్యాయు ల సీనియార్టీని పరిగణలోకి తీసుకొని సీనియార్టీ జాబితాలలో చేర్చాలని కోరారు. పదోన్నతుల ప్రక్రియ ముగిసేంతవరకు ఉపాధ్యా యుల సర్దుబాటును తాత్కాలికంగా నిలిపివేయాలన్నారు. ఐఏఎస్ లను, ఇతర శాఖల అధికారులను జిల్లా విద్యాశాఖ అధికారులుగా నియమించడం సరికాదని, సర్వీస్ రూల్స్ సమస్య కోర్టు పరిధిలో ఉన్నందున, కోర్టు తీర్పుకు లోబడి సీనియర్ ప్రధానోపాధ్యాయులకు డిప్యూటీ ఈవోలుగా పదోన్నతి కల్పించి, ఎఫ్ఏసి డీఈవోలుగా నియమించాలని డిమాండ్ చేశారు. కోర్టు తీర్పుననుసరించి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన 57 మెమో ద్వారా పాత పెన్షన్ అమలు చేయాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయ ఆరోగ్య కార్డు పథకంను ప్రారంభిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికి ఇప్పటివరకు అమలు చేయడం లేదని వెంటనే ఈహెచ్ఎస్ పథకాన్ని అమలు చేయాలని కోరారు. పెండింగ్ బిల్లు లను వెంటనే విడుదల చేయాలని, పిఆర్సి కమిటీ నుండి నివేదికను తెప్పించుకొని అమలు చేయాలని, బకాయి పడ్డ 5 డీఏలు వెంటనే విడుదల చేయాలని కోరారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసి




పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. స్థానికత ప్రాతిపదికగా జీవో 317 బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. గురుకుల పాఠశాలల టైం టేబుల్ సవరించాలని, కేజిబివి, యూఆర్ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, ఎయిడెడ్, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి మునీర్ పాషా మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ వర్క్ అడ్జస్ట్మెంట్ పేరిట ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులను వ్యక్తిగతంగా పంపించడం ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు. నిజంగా పారదర్శకంగా వర్క్ అడ్జస్ట్మెంట్ జరిగితే జాబితాను బహిర్గతపరచాలని డిమాండ్ చేశారు. కొందరు రాజకీయ నాయకులు అండదండలతో పైరవీలు చేస్తూ విద్యాశాఖను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. వర్క్ అడ్జస్ట్మెంట్ పేరిట విద్యార్థులకు లాభం కూర్చేదిగా పోయి నష్టపోయేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రెండుసార్లు ప్రమోషన్ తిరస్కరించిన వారి పేరును ప్రమోషన్ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఆవిర్భావ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కె. నారాయణ జిల్లా కన్వీనర్ ఏ. సుదర్శన్ శంకర్‌పల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంజయ్య శ్రీనివాస్ చారి, చేవెళ్ల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దయానందం, శివానందం షాబాద్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మొగులయ్య, రాము శర్మ కొందుర్గు మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, ఫరూక్ నగర్ మండల బాధ్యులు మనీల, జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి శంకరయ్య మండలాల కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరాజు, వెంకటేశ్వరరావు, జగదీశ్వర్, భారతి, వీరమని, బాబు నాయక్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల్లో రెచ్చిపోతున్న కబ్జాదారుడు,

## కబ్జాదారునికి కొమ్ము కాస్తున్న రెవెన్యూ అధికారులు,





**కుత్బుల్లాపూర్ ఆగస్టు :** దుందిగల్ మున్సిపల్ పరిధిలోని చర్చిగాగిల్లాపూర్ లో 214సర్వేనంబర్ ప్రభుత్వ స్థలంలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్న రెవిన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదంటే అధికారులకి ఏ విధంగా ముడుపులు ముడుతున్నాయో ఇట్టే అర్థమవుతుంది. కబ్జాలను అక్రమాలను నియంత్రించే ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికారులు అందుకు భిన్నంగా కబ్జాదారుల వద్ద రెవిన్యూ అధికారులు రూముకో ముప్పై వేల చొప్పున లక్షల్లో దండుకుంటూ కాసులకు కక్కుర్తి పడుతూ కబ్జాదారులకు కొమ్ము కాస్తున్నారు.తాజాగా 214 చర్చి గాగిల్లాపూర్ లోని కబ్జాలు అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. కానీ ఇక్కడ ఒక పేదవాడు మోసపోయి దాళారుల వద్ద 60 గజాలు తీసుకొని ఒక రూము నిర్మాణం చేపడితే ఈ అధికారులు వెనువెంటనే వెళ్లి అతనిపై జూలూమ్ జూలిపించి నిర్మాణాన్ని కూల్చివేసి కేసులు పెడతారు. కానీ ప్రభుత్వ స్థలంలో వందల సంఖ్యలో నిర్మాణాలు చేపట్టే వ్యక్తి పై ఇప్పటికీ ఏలాంటి చర్యలు తీసుకోలేదు కేసులు పెట్టలేదు. ఎందుకంటే రెవెన్యూ అధికారులకు అందాల్సిన మామూళ్లు అందితే అటువైపు కన్నెత్తి చూడరు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను కూల్చివేసి ఈ కబ్జాదారునుపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి ప్రాంతంలో చాయ్ పే చర్చ నిర్వహించిన బీజేపీ నాయకులు.



**కొంపల్లి: ఆగస్టు 06:** భారతీయ జనతా పార్టీని బూత్ స్థాయిలో పటిష్టం చేసే దిశగా కొంపల్లి భారతీయ జనతా పార్టీ వడివడిగా అడుగులు వేస్తుంది. బూత్ స్థాయిలో ప్రతి రోజు చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహిస్తూ అక్కడి స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే వాటిని పరిష్కరించే విధంగా ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావడానికి కృషిచేస్తున్నారు. ఈ రోజు దూలపల్లి లోని ఎన్.టి.ఆర్ విగ్రహం మరియు అయ్యప్ప కాలనీలలో కొంపల్లి మున్సిపల్ అధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన చాయ్ పే చర్చ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యకులు రాజిరెడ్డి మరియు ప్రధానకార్యదర్శి విగ్నేష్ గారు హాజరయ్యారు. ఈ సమావేశంలో పార్టీ బూత్ స్థాయిలో పటిష్టం చేసేందుకు కార్యాచరణ, స్థానిక సమస్యలు మరియు కేంద్ర ప్రభుత్వ పథకాల వంటి పలు విషయాలపై చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ఉపాధ్యకులు అశోక్, అసెంబ్లీ కోకన్వీనర్ శివాజీ రాజు, సీనియర్ నాయకులు నర్సింహ, సత్యనారాయణ, మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు దుర్గా, ప్రకాష్ రావు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ పల్లి మండలంలో ఆగస్టు 11 నుండి 15వ తేదీ వరకు వన మహొూత్సవం......

ఎంపీడీవో వెంకయ్య గౌడ్....




**శంకర్ పల్లిబీ ఆగస్టు 07** శంకర్ పల్లి మండలంలోని గ్రామాలలో ఈనెల 11వ తేదీ నుండి 15 వరకు వన మహొూత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో వెంకయ్య గౌడ్ తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలలో పప్పాయి, మునగ తదితర పండ్ల తోటలు వేసుకునే రైతులకు ఉచితంగా మొక్కలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్, ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ రేవతి రెడ్డి, ఎంపిఓ గిరిరాజు, ఆయా గ్రామాల గ్రామ కార్యదర్శులు ఇతర శాఖల, అధికారులు పాల్గొన్నారు.

## షాబాద్ లో మహిళ మిస్సింగ్.. రెండు నెలలు గడుస్తున్నా తెలియని ఆచూకీ......



**చేవెళ్ల నియోజకవర్గం. శంకర్ పల్లిబీ ఆగస్టు** మహిళ మిస్సింగ్ అయిన ఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు షాబాద్ గ్రామానికి చెందిన స్వాతి మే 22న ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్ళిపోయింది. మహిళ భర్త నరేందర్ చుట్టుపక్కల బంధువుల ఇళ్లలో ఎంత వెతికినా తన భార్య ఆచూకీ తెలియలేదు. షాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు%వ% ప్రారంభించారు. రెండు నెలలు గడుస్తున్నా భార్య ఆచూకీ తెలియక భర్త సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నాడు. మహిళకు ముగ్గురు పిల్లలు. మహిళా ఆచూకీ తెలిసినచో షాబాద్ పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలన్నారు.

## తంగడిపల్లిలో ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి విరాళాల వెల్లువ



**చేవెళ్ల నియోజకవర్గం. శంకర్ పల్లి: ఆగస్టు 07:** మండల పరిధిలోని తంగడిపల్లి గ్రామంలో నిర్మాణాధీనంలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయానికి గ్రామస్థులు,దాతలు పెద్ద ఎత్తున విరాళాలు అందజేస్తున్నారు. గురువారం తంగడిపల్లి గ్రామానికి చెందిన ఎలిగేటి జంగారెడ్డి ఫ్యామిలీ రూ 70.116. విరాళాలను ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనూష సత్తయ్యగౌడ్,రాములు గౌడ్,చంద్రయ్యగౌడ్ ఎలిగేటి శ్రీకాంత్ రెడ్డి , ఎలిగేటి సురేందర్ రెడ్డి ఎలిగేటి రాజేందర్ రెడ్డి సుధాకర్ గౌడ్ ఎలిగేటి శ్రీనివాస్ రెడ్డి ఎలిగేటి జనార్దన్ రెడ్డి గోపాల్ రెడ్డి మల్లవాడ రవీందర్ గౌడ్ షాబాద్ వెంకటయ్య షాబాద్ కృష్ణయ్య కుమ్మరి నర్సింలు మూలమల్కా సత్తయ్య కుమ్మరి కిష్టయ్య ప్రశాంత్ రెడ్డి బాగిరెడ్డి ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

# అమెరికా సుంకం వల్ల ప్రపంచ ఎగుమతులపై ప్రభావం తక్కువే

అమెరికా భారత్‌పై విధించిన 25 శాతం సుంకాలు, జరిమానా ఈ నెల 7 నుంచి అమల్లోకి వస్తున్న నేపథ్యంలో వాటి ప్రభావం పెద్దగా ఉండదని పీహెచ్‌డీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(పీహెచ్‌డీసీఐ) వెల్లడించింది. బుధవారం పీహెచ్‌డీసీఐ విడుదల చేసిన కొత్త శ్వేతపత్రం ప్రకారం, అమెరికా 25 శాతం మేర టారిఫ్ విధించినప్పటికీ మొత్తం భారత్ ప్రపంచ ఎగుమతుల్లో 1.87 శాతం మాత్రమే దెబ్బతినే అవకాశం ఉంది. విలువ పరంగా 8.1 బిలియన్ డాలర్ల(రూ. 71 వేల కోట్ల) మేర ప్రభావితం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇది భారత్ మొత్తం సరుకుల ఎగుమతుల్లో చాలా తక్కువ భాగం. 2024-25లో భారత్ మొత్తం రూ. 86.5 బిలియన్ డాలర్లు(రూ. 7.6 లక్షల కోట్ల)



విలువైన సరుకులను ఎగుమతి చేసింది. ఈ నేపథ్యంలో అమెరికా సుంకాల వల్ల భారత జీడీపీపై పడే ప్రభావం కూడా అత్యల్పంగా 0.19 శాతంగా పీహెచ్‌డీసీఐ అంచనా వేసింది. ప్రపంచవ్యాప్తంగా ప్రధాన దేశాల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థగా కొనసాగుతోంది. సుంకాల ఎఫెక్ట్ ఉన్నప్పటికీ భారత వృద్ధి తట్టుకోగలదని పీహెచ్‌డీసీఐ అధ్యక్షుడు హేమంత్ జైన్ అన్నారు. ఎక్కువగా ప్రభావితం అయ్యే రంగాల్లో ఇంజనీరింగ్ వస్తువులు, ఎలక్ట్రానిక్స్, ఫార్మా, రత్నాభరణాలు, రెడీమేడ్ దుస్తులు ఉన్నాయి. దీన్ని అధిగమించేందుకు, ఎగుమతులను పెంచి గ్లోబల్ మార్కెట్లో మరింత దూకుడుగా వ్యవహరించేలా, ఉత్పత్తిని పెంచడం, ప్రత్యామ్నాయ మార్కెట్లను అన్వేషించడం వంటి చర్యలను ప్రభుత్వం చేపడుతోందని పీహెచ్‌డీసీఐ పేర్కొంది.

## ఐపీఓ యోచనలో ఇండోసోల్




షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్‌కు చెందిన అనుబంధ సంస్థ ఇండోసోల్ సోలార్ ప్రయివేటు లిమిటెడ్ వచ్చే ఆర్థిక సంవత్సరం 2026-27లో ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు వచ్చే యోచనలో ఉన్నట్టు వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగుతున్న 1 గిగావాట్ ఉత్పత్తి లైన్ ప్రారంభమైన తర్వాత పబ్లిక్ ఇష్యూకు వెళ్లనున్నట్లు ప్రకటించింది. షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ సీఎండీ ఎన్ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) స్కీమ్ కింద ఇండోసోల్ సోలార్ గుర్తింపు పొందిందని తెలిపారు. రెండు విడతలలో మొత్తం రూ.5,175 కోట్ల ప్రోత్సాహకాలను అందుకున్నట్టు వెల్లడించారు. ఇండోసోల్, క్వార్ట్జ్ నుండి సోలార్ పివి మాడ్యూల్స్ వరకు పూర్తి సమగ్ర గిగా స్కేల్ సోలార్ పివి తయారీ సౌకర్యాన్ని అభివృద్ధి చేయడం ద్వారా భారతదేశ సోలార్ రంగంలో ప్రముఖ కంపెనీగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ సమగ్ర తయారీ విధానం సోలార్ ప్యానెల్ ఉత్పత్తి ప్రక్రియలోని అన్ని దశలను కవర్ చేస్తుందని ఆ సంస్థ పేర్కొంది. ఇది తమ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు దేశీయ సోలార్ ఉత్పత్తి సామర్థ్యాన్ని బలోపేతం చేయనుందని తెలిపింది.

## మీరు సుంకాలు పెంచుకోండి, మేము ప్రత్యామ్నాయం చూసుకుంటాం



భారత దిగుమతులపై డొనాల్డ్ ట్రంప్ బుధవారం విధించిన అదనపు 25 శాతం సుంకంపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ జాబితాలో ప్రముఖ పారిశ్రామికవేత్త హర్ష్ గోయెంకా కూడా చేరారు. అమెరికా ఆర్థిక బెదిరింపులకు దిగుతోందని, భారత ఇంధన నిర్ణయాలపై ఇలాంటి ధోరణికి లొంగేది లేదని ప్రకటించారు. రాయితీతో కూడిన రష్యా చమురును కొనుగోలు చేయడంపై భారత వైఖరికి మద్దతిస్తూ, వాషింగ్టన్ నిబంధనలుగా పరిగణిస్తున్న ప్రకటనను తిరస్కరించారు. 'మీరు మా ఎగుమతులపై సుంకాలు విధించవచ్చు, కానీ మా సార్వభౌమత్వంపై కాదు. ఒత్తిళ్ల కంటే మా దేశ ఇంధన భద్రతను, ఆదేశాల కంటే రాయితీలను ఎంచుకుంటాం. మీరు సుంకాలు పెంచుకోండి, మేము సంకల్పంతో ముందుకెళ్తాం. మెరుగైన ప్రత్యామ్నాయాలను అన్వేషించి, స్వావలంబనను కనుగొంటామే కానీ ఎవరికీ తల వంచేది లేదని ' సోషల్ మీడియా ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు. గోయెంకా పోస్ట్ భారత పరిశ్రమ, రాజకీయ వర్గాలలో పెరుగుతున్న సెంటిమెంట్‌ను ప్రతిబింబిస్తుంది. ఉక్రెయిన్ యుద్ధంతో ముడిపడి ఉన్న జాతీయ భద్రతా చర్యగా ట్రంప్ టారిఫ్ పెంపు నిర్ణయాన్ని తీసుకున్నప్పటికీ, వాణిజ్య చర్చలు విఫలమైన తర్వాత భారత్‌పై ఒత్తిడి చేసే ప్రయత్నంగా విమర్శకులు దీనిని భావిస్తున్నారు.

## భారత్‌పై అదనంగా మరో 25 శాతం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ప్రభుత్వానికి మరో షాకిచ్చారు. ఇప్పటికే భారత దిగుమతులన్నింటిపై 25 శాతం సుంకాన్ని ప్రకటించిన ట్రంప్, బుధవారం అదనంగా మరో 25 శాతం టారిఫ్ విధిస్తూ కొత్త ఉత్తర్వుపై సంతకం చేశారు. రష్యాతో భారత చమురు వ్యాపారం కొనసాగడం అమెరికా జాతీయ భద్రతకు ముప్పుగా పేర్కొంటూ, ఈ ఉత్తర్వు ఉక్రెయిన్ వివాదంతో ముడిపడి ఉన్న చర్యల ఆధారంగా రూపొందించినట్టు వైట్‌హౌస్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో భారత్‌పై అమెరికా సుంకాలు మొత్తంగా 50 శాతానికి పెరిగింది. అంతకుముందు రోజే డొనాల్డ్ ట్రంప్ రష్యా చమురు కొనుగోలుకు సంబంధించి అక్కసు వెళ్లగక్కుతూ మరో 24 గంటల్లో భారీ టారిఫ్ విధిస్తానని వెల్లడించారు. అన్నట్టుగా బుధవారం సుంకాలను డబుల్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అయితే, అదనంగా విధించిన 25 శాతం సుంకాలు ఉత్తర్వుపై సంతం చేసిన 21 రోజుల తర్వాత అమల్లోకి వస్తుందని వైట్‌హౌస్ తెలిపింది. అంటే ఆగష్టు 27 నుంచి 50 శాతం సుంకాలు అమలు కానున్నాయి. అంతేకాకుండా ఒకవేళ ట్రంప్ టారిఫ్‌కు ప్రతీకారంగా భారత్ కూడా సుంకాలను విధిస్తే, అధ్యక్షుడు వాటిని సవరించవచ్చని వైట్‌హౌస్ స్పష్టం చేసింది. సుంకాన్ని 50 శాతానికి పెంచాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయానికి బుధవారం భారత్ ప్రతిస్పందించింది. ఈ మేరకు విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) అధికారిక ప్రకటన విడుదల చేసింది. దేశ జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ప్రకటించింది. ట్రంప్ తీసుకున్న నిర్ణయం 'అనుచితం, అన్యాయం, అసమంజసమని ఎంఈఏ విమర్శించింది. భారత దిగుమతులు మార్కెట్ ఆధారంగా జరుగుతాయని, దేశంలోని 140 కోట్ల ప్రజల ఇంధన భద్రత లక్ష్యంతో చేశామని, దీనిపై ఇప్పటికే మా వైఖరిని స్పష్టం చేసామని పేర్కొంది. అలాగే, ఇతర దేశాలు తమ స్వంత జాతీయ ప్రయోజనాల కోసం తీసుకుంటున్న చర్యల తరహాలోనే భారత నిర్ణయాలపై అదనపు సుంకాలను విధించాలని అమెరికా ఎంచుకోవడం చాలా దురదృష్టకరమని ఎంఈఏ పేర్కొంది.

## నష్టాలలో భారత స్టాక్ మార్కెట్లు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతీయ వస్తువులపై 25 శాతం అదనపు సుంకం విధించడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ నష్టాలతో ప్రారంభమయ్యాయి. రష్యా నుంచి భారతదేశం చమురు దిగుమతులు కొనసాగిస్తుండటంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో మొత్తం టారిఫ్ 50 శాతానికి చేరింది. ఈ ప్రభావంతో ముఖ్యంగా వస్త్రాలు, సముద్ర ఉత్పత్తులు, తోలు వంటి ఎగుమతి రంగాలు తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉంది. భారతదేశం ఈ చర్యను 'అన్యాయం, అసంబద్ధం' అని ఖండించింది. రష్యా చమురు దిగుమతుల కారణంగా అమెరికా నుంచి 50 శాతం టారిఫ్ ఎదుర్కొంటున్న దేశాల్లో బ్రెజిల్ తర్వాత భారతదేశం రెండోది. ఉదయం ట్రేడింగ్‌లో 30 షేర్ల బీఎస్‌ఈ సెన్సెక్స్ 335.71 పాయింట్లు పడిపోయి 80,208.28 వద్ద, 50 షేర్ల ఎన్ఎస్ఈ నిఫ్టీ 114.15 పాయింట్లు తగ్గి 24,460.05 వద్ద ట్రేడ్ అయ్యాయి. సెన్సెక్స్‌లోని అదానీ పోర్ట్స్, టాటా మోటార్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎటర్నల్, టాటా స్టీల్, ఎన్‌టీపీసీ వంటి సంస్థలు నష్టాల్లో ఉన్నాయి. అయితే, ట్రెంట్, టైటాన్, సన్ ఫార్మా, ఐటీసీ వంటి షేర్లు లాభాలను నమోదు చేశాయి. ఆసియా మార్కెట్లలో మాత్రం దక్షిణ కొరియా కొస్పి, జపాన్ నిక్కీ 225, షాంఘై ఎస్ఎస్ఈ కాంపోజిట్, హాంకాంగ్ హ్యాంగ్ సెంగ్ సూచీలు సానుకూలంగా కొనసాగాయి. బుధవారం అమెరికా మార్కెట్లు లాభాలతో ముగిశాయి. అయితే, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఎఫ్ఐఐఎస్) బుధవారం రూ. 4,999.10 కోట్ల విలువైన ఈక్విటీలను విక్రయించారు. గ్లోబల్ ఆయిల్ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌కు ఒక శాతం పెరిగి 67.56 డాలర్లకు చేరుకుంది. బుధవారం సెన్సెక్స్ 166.26 పాయింట్లు పడిపోయి 80,543.99 వద్ద, నిఫ్టీ 75.35 పాయింట్లు తగ్గి 24,574.20 వద్ద ముగిశాయి.

# స్పోర్ట్స్

# టీమిండియా కెప్టెన్ శుబ్‌మన్ గిల్ కీలక నిర్ణయం




టీమిండియా టెస్టు కెప్టెన్ శుబ్‌మన్ గిల్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. దేశవాళీ టోర్నీ దులీప్ ట్రోఫీలో ఆడేందుకు గిల్ సిద్ధమయ్యాడు. స్వదేశంలో వెస్టిండీస్, సౌతాఫ్రికాలతో టెస్టు సిరీస్‌లను దృష్టిలో పెట్టుకుని గిల్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నార్త్‌జోన్ కెప్టెన్‌గా గిల్‌ను సెలక్టర్లు ఎంపిక చేశారు. తాజాగా ప్రకటించిన జట్టులో గిల్‌తో పాటు యువ పేసర్లు అర్ష్‌దీప్, హర్షిత్ రాణా, అన్షుల్ కాంబోజ్ కూడా చోటు దక్కించుకున్నారు. గిల్‌కు డిప్యూటీగా అంకిత్ కుమార్ ఎంపికయ్యాడు.

**ఇంగ్లండ్‌పై గడ్డపై అదుర్స్..**

ఇంగ్లండ్‌పై శుబ్‌మన్ గిల్ కెప్టెన్‌గా, ఆటగాడిగా అదరగొట్టాడు. ఈ పంజాబ్ ఆటగాడు కెప్టెన్‌గా తన తొలి సిరీస్‌లో మంచి మార్క్‌లు కొట్టేశాడు. ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను గిల్ సారథ్యంలోని భారత జట్టు 2-2తో సమం చేసింది. సిరీస్ సమంగా ముగియడంలో గిల్‌ది కీలక పాత్ర. ఈ సిరీస్‌లో గిల్ పరుగులు వరద పారించాడు. ఐదు మ్యాచ్‌లలో 75.40 సగటుతో 754 పరుగులు చేసి గిల్ ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా నిలిచాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన రెండో టెస్టులో గిల్(261) ఏకంగా డబుల్ సెంచరీతో చెలరేగాడు. అదే మ్యాచ్ సెకెండ్ ఇన్నింగ్స్‌లో 161 పరుగులు చేశాడు. ఒక టెస్టు మ్యాచ్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో ప్లేయర్‌గా గిల్(430) నిలిచాడు. గిల్ ఇంకా ఇంగ్లండ్‌లోనే ఉన్నాడు. త్వరలోనే భారత్‌కు రానున్న గిల్.. ఈ నెల ఆఖరిలో జరగనున్న దులీప్ ట్రోఫీలో ఆడనున్నాడు. ఆగష్టు 28- 31వరకు జరగనున్న తొలి క్వార్టర్ ఫైనల్లో ఈస్ట్‌జోన్‌తో నార్త్ జోన్ తలపడనుంది. ఒకవేళ నార్త్ జోన్ సెమీఫైనల్‌కు చేరిన గిల్ ఆడే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. ఎందుకంటే సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం కానున్న ఆసియాకప్‌లో కూడా గిల్ ఆడనున్నట్లు తెలుస్తోంది. సెప్టెంబర్ నుంచి అంతర్జాతీయ సిరీస్‌లలో గిల్ బీజీబీజీగా గడపనున్నాడు. తొలుత ఆసియాకప్, ఆతర్వాత వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్, ఆస్ట్రేలియాతో వైట్‌బాల్ సిరీస్‌లలో ఆడనున్నాడు. ఆసీస్ టూర్ ముగిసిన వెంటనే రెం?డు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో సౌతాఫ్రికాతో భారత్ తలపడనుంది.

**దులిప్ ట్రోఫీ-2025కి నార్త్‌జోన్ జట్టు ఇదే**

శుభమన్ గిల్ (కెప్టెన్), శుభమ్ ఖజురియా, అంకిత్ కుమార్ (వైస్ కెప్టెన్), ఆయుష్ బదోని, యశ్ ధుల్, అంకిత్ కల్సి, నిశాంత్ సింధు, సాహిల్ లోత్రా, మయాంక్ దాగర్, యుధ్వీర్ సింగ్ చరక్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, అన్షుల్ కాంబోజ్, ఆకిబ్ నబీ, కన్హయ్య వాధావాన్.

## స్టార్ ఓపెనర్ విఫలం.. భారత జట్టుకు తప్పని ఓటమి




ఆస్ట్రేలియా పర్యటనలో భారత్-'ఎ' మహిళా జట్టుకు తొలి ప్రయత్నంలోనే చేదు అనుభవం ఎదురైంది. మొదటి టీ20 మ్యాచ్‌లో రాధా యాదవ్ సేన ఆసీస్-'ఎ' మహిళా జట్టు చేతిలో ఓటమిపాలైంది. ఆఖరి వరకు పోరాడినా ఆతిథ్య జట్టుపై పైచేయి సాధించలేకపోయింది. కాగా ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్ ప్రారంభానికి ముందు భారత యువ క్రికెట్ జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లింది. ఇందులో భాగంగా ఆసీస్‌తో మూడు టీ20లతో పాటు మూడు వన్డేలు, ఓ అనధికారిక టెస్టు మ్యాచ్ ఆడనుంది. ఇందులో భాగంగా గురువారం టీ20 సిరీస్ ఆరంభమైంది.

**అనికా హాఫ్ సెంచరీ**

మకాయ్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ తొలుత ఫీల్డింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 137 పరుగులు సాధించింది. ఓపెనర్లలో ఆస్ట్రేలియా రెగ్యులర్ జట్టు కెప్టెన్ అలిసా హేలీ (18 బంతుల్లో 27) ఫరవాలేదనిపించగా.. తహీలా విల్సన్ (23 బంతుల్లో 17) మాత్రం విఫలమైంది. ఈ క్రమంలో వన్‌డౌన్ బ్యాటర్ అనికా లియరాడ్ అద్భుత ఇన్నింగ్స్‌తో అలరించింది. 44 బంతులు ఎదుర్కొని ఏడు ఫోర్ల సాయంతో 50 పరుగులు చేసి ఆఖరి వరకు అజేయంగా నిలిచింది. మిగతా వాళ్లలో కోర్ట్నీ (11), కెప్టెన్ నికోల్ ఫాల్టమ్ (11) మాత్రం డబుల్ డిజిట్ స్కోరు చేయగలిగారు.

**స్టార్ ఓపెనర్ షఫాలీ వర్మ విఫలం**

భారత బౌలర్లలో సైమా ఠాకూర్, సీజవన్ సజన చెరో వికెట్ తీయగా.. ప్రేమా రావత్ మూడు వికెట్లతో సత్తా చాటింది. ఇక 138 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టుకు ఆరంభంలోనే షాక్ తగిలింది. స్టార్ ఓపెనర్ షఫాలీ వర్మ (3) దారుణంగా విఫలమైంది. వన్‌డౌన్లో వచ్చిన ధారా గుజ్జర్ (7), ఆ తర్వాతి స్థానంలో బ్యాటింగ్ చేసిన దినేశ్ బ్రింద (5) కూడా నిరాశపరిచారు.

**రాఘవి బిస్త్ మెరుపులు వృథా**

ఇలాంటి క్లిష్ట దశలో మరో ఓపెనర్ ఉమా ఛెత్రి (31 బంతుల్లో 31) మెరుగ్గా ఆడగా.. రాఘవి బిస్త్ (20 బంతుల్లో 33) ఆఖర్లో మెరుపులు మెరిపించింది. ఈమెకు తోడుగా కెప్టెన్ రాధా యాదవ్ (22 బంతుల్లో 26) రాణించింది. కానీ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 124 పరుగులే చేసిన భారత జట్టు.. విజయానికి 13 పరుగుల దూరంలో నిలిచిపోయింది. దీంతో ఆసీస్ మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఇరుజట్ల మధ్య శనివారం (ఆగష్టు 9) రెండో టీ20కి షెడ్యూల్ ఖరారైంది.

## ఎప్పటికీ ఎల్లో జెర్సీలోనే ఆడుతా : ఎంఎస్ ధోనీ

హైదరాబాద్: చెన్నై సూపర్ కింగ్స్ ప్లేయర్ ఎంస్ ధోనీ ఆ జట్టుతోనే భవిష్యత్తులో కొనసాగనున్నాడు. ఇటీవల జరిగిన ఓ ఈవెంట్‌లో అతను ఆ క్లారిటీ ఇచ్చాడు. 2008 నుంచి ఐపీఎల్‌లో చెన్నై టీమ్‌తోనే ధోనీ ఆడుతున్నాడు. అతని సారథ్యంలో ఆ జట్టు అయిదుసార్లు టైటిల్ కూడా నెగ్గింది. అయితే గత కొన్ని సీజన్ల నుంచి సీఎస్కే జట్టు సరిగా పర్ఫార్మ్ చేయడం లేదు. దీంతో ధోనీ కెప్టెన్సీ సామర్థ్యంపై అనుమానాలు వ్యక్తం అయ్యాయి. చివరి సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్ .. సీఎస్కే కెప్టెన్‌గా బాధ్యలు చేపట్టాడు. ధోనీ కెరీర్ ముగిసిందా అన్న అనుమానాలకు అతనే తెరదింపాడు. మళ్లీ పసుపు రంగు జెర్సీలోనే ఐపీఎల్ ఆడుతారా అని అడిగిన ప్రశ్నకు ఎంస్ ధోనీ సమాధానం ఇచ్చారు. తన నిర్ణయం తాను తీసుకునేందుకు చాలా సమయం ఉందని, ఎప్పుడూ ఎల్లో జెర్సీలోనే ఆడుతానన్నాడు. క్రికెట్ ఆడినా, ఆడకపోయినా.. తన జర్నీ ఎల్లో జెర్సీలోనే కొనసాగుతుందన్నాడు. నేను, సీఎస్కే ఒకే దగ్గర ఉన్నామన్నారు. చెన్నై జట్టుతో రిలేషన్ పెరిగిందని, ఓ వ్యక్తిగా ఎదగడానికి ఆ అనుభం ఎంతో సహకరించిందని, క్రికెటర్‌గా చాలా ఇంప్రూవ్ అయ్యానని, చెన్నైకి ఇది మంచిదే అని, తనకు కూడా వ్యక్తిగతంగా మంచిదే అని ధోనీ పేర్కొన్నాడు. 2025 సీజన్‌లో పాయింట్ల పట్టికలో చెన్నై జట్టు చివరి స్థానంలో నిలిచింది.



# చిల్ మూడ్‌లో రష్మిక..

## విరుపులతో కుర్రాళ్లను ఆగం చేస్తున్న బ్యూటీ!


వరస బ్లాక్ బస్టర్ హిట్స్‌తో మంచి ఫేమ్ సంపాదించుకుంటున్న చిన్నది రష్మిక. ఈ అమ్మడు గురించి ఎంత చెప్పినా తక్కువే. వరసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉండే ఈ ముద్దుగుమ్మ ఏ కాస్త సమయం దొరికినా చాలు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉంటూ, తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ సింపుల్ లుక్ లో ఒళ్లు విరస్తూ దిగిన ఫొటోస్ షేర్ చేసింది. అందులో ఈ అమ్మడు అందాలు చూస్తే ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అందాల ముద్దుగుమ్మ రష్మిక మందన గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఛలో సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ చిన్నది, ఈ మూవీలో తన నటనతో మంచి ఫేమ్ సంపాదించుకుని, తర్వాత వరస సినిమాలతో ఫుల్ బిజీ అయిపోయింది. ముఖ్యంగా ఛలో సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకొని, గీతా గోవిందం సినిమాతో మంచి యూత్‌లో క్రేజ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత ఈ అమ్మడును అవకాశాలు వరించాయి. వరసగా స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ కొట్టేసింది. ముఖ్యంగా పుష్ప సినిమాతో పాన్ ఇండియా లెవల్?లో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా ఇలా ఈ అమ్మడు చేసిన సినిమాలన్నీ బ్లాక్ బస్టర్ హిట్స్ అవ్వడంతో లక్కీ హీరోయిన్‌గా మారిపోయింది. ఇక ఈ మధ్య రిలీజైన సికిందర్ ఫ్లాప్ అయినప్పటికీ ఈ అమ్మడు క్రేజ్ మాత్రం ఏ మాత్రం దగ్గలేదు. ప్రస్తుతం ఈ చిన్నది రష్మిక ది గర్ల్‌ఫ్రెండ్, రెయిన్బోది సినిమాల్లో నటిస్తుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తన క్యూట్ క్యూట్ ఫొటోస్ షేర్ చేస్తూ..కుర్రకారు మనసు దోచేస్తుంది. ఈ క్రమంలోనే ఈ బ్యూటీ తాజాగా తన సోషల్ మీడియా అకౌంట్‌లో బ్లాక్ అండ వైట్ డ్రెస్‌లో ఉన్న పలు ఫొటోలు షేర్ చేసింది. అందులో రష్మిక చాలా క్యూట్ గా కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ పిక్స్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.





# మేఘం వర్షించదా.. 'అర్జున్ చక్రవర్తి' నుంచి లవ్ సాంగ్ రిలీజ్

విజయ రామరాజు ప్రధాన పాత్ర పోషించిన చిత్రం 'అర్జున్ చక్రవర్తి'  విక్రాంత్ రుద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాను శ్రీని గుబ్బల నిర్మించారు. ఇప్పటికే ఈ సినిమాకు 46 ఇంటర్నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ వచ్చాయి. ఇటీవలే రిలీజైన్ టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. టీజర్ ఇన్‌స్టాగ్రామ్‌లో 16 మిలియన్ల వ్యూస్ తెచ్చుకుంది. యూట్యూబ్ లో 1.5 మిలియన్ల వ్యూస్ దాటింది.  తాజాగా మేకర్స్ ఫస్ట్ సింగిల్ 'మేఘం వర్షించదా' రిలీజ్ చేశారు. విఘ్నేష్ బాస్కరన్ కంపోజ్ చేసిన ఈ పాటకు విక్రాంత్ రుద్ర రాసిన లిరిక్స్ మనసుని హత్తుకునేలా వుంది. కపిల్ కపిలన్, మీరా ప్రకాష్ , సుజిత్ శ్రీధర్ పాడారు. ఇక ఈ సినిమాలో హర్ష్ రోషన్, అజయ్, అజయ్ ఘోష్, దయానంద్ రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. అర్జున్ చక్రవర్తి ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది.



# బ్లాక్ డ్రెస్సులో దివ్యభారతి అందాలు అదరహో..



# 2028కి కూడా పుష్ప3 రావడం కష్టమే?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, లెక్కల మాస్టారు సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రం పుష్ప. తొలి పార్ట్ 2021లో రిలీజైంది. ఏ మాత్రం అంచనాలు లేకుండా రిలీజైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లు రాబట్టింది. ఇందులోని పాటలు, డైలాగులు, యాక్షన్ సీక్వెన్స్ లు పాన్ వరల్డ్ రేంజ్ లో ఫేమస్ కావడంతో పుష్ప2 చిత్రానికి క్రేజ్ పెరిగింది. ఇక ఈ మూవీ గత ఏడాది విడుదలై ఇండియన్ సినిమా బాక్సాఫీస్ రికార్డులు కొల్లగొట్టింది. ఏకంగా రూ. 1800 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఇక పుష్ప 2 సినిమా ఎండింగ్ లో పుష్ప 3 కూడా ఉంటుందని చిన్న హింట్ ఇచ్చారు మేకర్స్. 2028లో పుష్ప 3 సినిమాను విడుదల చేస్తామని రాబిన్ హుడ్ ప్రమోషన్లలో భాగంగా మైత్రి మూవీస్ నిర్మాత రవిశంకర్ చెప్పుకొచ్చారు. అయితే బన్నీ, సుకుమార్ బిజీ షెడ్యూల్ చూస్తే పుష్ప 3 చిత్రం 2028కి రావడం డౌటే అనిపిస్తుంది. అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీతో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా పూర్తి కావాలంటే ఎలా లేదన్నా రెండేళ్లు పైన పడుతుంది. అట్లీ సినిమా పూర్తయ్యాక బన్నీ.. త్రివిక్రమ్‌తో ఓ ప్రాజెక్ట్ చేయనున్నాడు. ఈ చిత్రం చేస్తే పుష్ప 3 అనుకున్న టైమ్‌కి రావడం కష్టం. అట్లీ సినిమానే దాదాపు 2027 దాకా చేసేలా కనిపిస్తుంది. ఇక త్రివిక్రమ్ చిత్రం ఎంత లేదన్న ఏడాదిన్నర సమయం తీసుకుంటుంది. మరి పుష్ప 3 ఎప్పుడు సెట్స్ మీదకు వెళుతుంది, ఎప్పుడు పూర్తై థియేటర్స్‌లోకి వస్తుంది. చూస్తుంటే 2028 లో పుష్ప 3 సాధ్యం కాదు సరికదా అసలు అప్పటికి సెట్స్ మీదకు వెళ్లడం గొప్పే అంటున్నారు. అయితే పుష్ప2 భారీ విజయం సాధించిన నేపథ్యంలో పుష్ప 3 కోసం అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పుష్ప రాజ్ మేనియాని మరోసారి తెర మీద చూసేందుకు ఫ్యాన్స్ ఉవ్విళ్లూరుతున్నారు. కాని బన్నీ కమిటైన సినిమాలని బట్టి చూస్తుంటే 2028లో పుష్ప3 రావడం కష్టమే అని తెలుస్తుంది. ఇక సుకుమార్ పుష్ప2 తర్వాత ఏ ప్రాజెక్ట్ స్టార్ట్ చేయలేదు. రామ్ చరణ్‌తో తన తదుపరి మూవీ చేయనున్నట్టు తెలుస్తుంది. ప్రస్తుతం చరణ్.. సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు దర్శకత్వంలో పెద్ది చేస్తున్నాడు. ఇది పూర్తయ్యాక సుకుమార్- రామ్ చరణ్ కాంబో ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com